ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవ్వైమూడవ రోజు)

సోమవారము, 21 మార్చి, 1994

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

### యు·కె· సహాయం క్రింద ప్రాథమిక పాఠశాలలకు మందుల సరఫరా

189—

*9149—సర్వశ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం), సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), డి· చినమల్లయ్య (ఇందుర్తి), ఎన్· రామచంద్రారెడ్డి (నక్రేకల్), కి· యాదగిరిరెడ్డి (రామన్న పేట) కె· భిక్షం (బూర్గంపహాడ్), వి· నారాయణరావు (మునుగోడు), మహమ్మద్ రజబ్ ఆలీ (సుజాతనగర్), ఎ· మాధవరెడ్డి (భువనగిరి):— ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎంపిక చేయబడిన కొన్ని ప్రాథమిక పాఠశాలలలో, యు·కె· సహాయంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మందులు సరఫరా చేయుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పథకపు వివరాలేవి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):— (అ) అవునండి·

(ఆ) 1991 లోని యు·కె· ప్రభుత్వానికి చెందిన ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ వారు విదేశీ సహాయంతో మన ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల ఆరోగ్య వ్యాజెక్టును

*An asterisk before the name indicates confirmation by the Member.

ఒకదానిని ప్రారంభించింది. రాష్ట్రమంతా 1-5 తరగతులలోని (6-11 సంవత్సరాల వయస్సు) ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనేది ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం.

ఈ ప్రాజెక్టును ఈ క్రింది విధంగా మూడు దశలలో అన్ని జిల్లాలకు వర్తింపచేయడమవుతున్నది:

1వ దశ:- విశాఖపట్టణం, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, కడప, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, కర్నూలు (9 జిల్లాలు).

2వ దశ:- శ్రీకాకుళం, తూర్పుగోదావరి, ప్రకాశం, అనంతపురం, అదిలాబాదు, కరీంనగరు, మెదక్ (7 జిల్లాలు).

3వ దశ:- విజయనగరం, పశ్చిమగోదావరి, గుంటూరు, వరంగల్లు, నిజామాబాదు, ఖమ్మం, హైదరాబాదు (7 జిల్లాలు).

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా ప్రాజెక్టు విషయంలో మాదిరిగానే, ఈ ప్రాజెక్టును ప్రారంభించిన తరువాత, ఒక్కొక్క జిల్లాలోని మండలాలన్నిటిలోను ఒక్కొక్క సంవత్సరంలో 20 శాతం మండలాల చొప్పున 5 సంవత్సరాలలో, క్రమంగా వర్తింపచేయడమవుతుంది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య ప్రాజెక్టును వర్తింపచేయని మండలాలలో, 1985లో పారంభించిన 'తెలుగు చిరంజీవుల శుభీభవం" అనే పాఠశాల విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమాన్ని కొనసాగించడమవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థుల ఉద్యోగ ప్రాజెక్టు ఎంతో మెరుగైన కార్యక్రమం. రాష్ట్ర మంతటాగల ప్రాథమిక పాఠశాలలలోని 'తెలుగు చిరంజీవుల శభీభవం" కార్యక్రమంస్థానే తుదిగా ఈ ప్రాజెక్టును అమలుపరచడమవుతుంది.

మొదటి ఐదు సంవత్సరాలకోసం ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ వారి సహాయం తొమ్మిది మిలియను పౌండ్లు. మధ్యకాలిక సమీక్ష ఆధారంగా, తరువాతి మూడు సంవత్సరాల కోసం సహాయం అందచేసే విషయాన్ని పరిశీలించడమవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ బృహత్తర కార్యక్రమం అన్ని జిల్లాలలో యిప్పటికే నిర్వహింపబడుతున్నదా, లేదా? నాకు తెలిసినంతవరకూ అమలుజరుగుతున్నట్లు లేదు. యు.కె. ప్రోగ్రాం క్రింద ఆ విద్యార్థులకు యిచ్చే మందులు ఎక్కడికి పోతున్నాయి? ప్రతి సంవత్సరం ఎన్ని మందులు వస్తున్నాయి? వాటిని సక్రమంగా ఉపయోగించుకునేటందుకు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కె. రోశయ్య:– ఈ పథకం ప్రారంభించి 2 సంవత్సరాలు అయింది. 1992–93, 1993–94 నుంచి ఇప్పటివరకూ 16 జిల్లాలలో 267 మండలాలలో 11,678 స్కూళ్లలో 14 లక్షల 42 వేల 938 మంది విద్యార్థులను కవర్ చేశాము. దీని క్రింద వారు యిస్తున్న సహాయం మొత్తం సుమారు 23 కోట్ల రూపాయలు ఆనాటి విలువ ప్రకారం వుంది. ఈవేళ అది 40 కోట్ల రూపాయలవరకూ పెరుగవచ్చు. నా ఉద్దేశ్యం ప్రకారం యిప్పుడు జరుగుతున్న అమలును చూసిన తరువాత, 3 లేక 4 సంవత్సరాలు అయిన తరువాత ఇంటీరియల్‌గా రెవ్యూచేసి, అమలు పరిస్థితిని గమనించి సంతృప్తికరంగా వుంటే ఈ 5 సంవత్సరాలేకాకుండా యింకో 3 ఏళ్లు పొడిగించడానికి కూడా అవకాశం వుంది. దీని క్రింద స్కూల్స్‌లో వున్నటువంటి చిన్నపిల్లల ఆరోగ్యానికి అవసరమైన – ప్రాథమిక ఆరోగ్యరీత్యా ఉపయోగించే మందులు ఒక కిట్ ద్వారా యివ్వడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఇది సక్రమంగా జరగడం లేదన్నది మీకు తప్పుడు సమాచారం అందింది. మీకు తెలిసిన సమాచారం మాకు తెలిపినట్లయితే, ఎక్కడ సక్రమంగా జరగడం లేదో ఆ వివరాలను బట్టి విచారణ జరుపుతాము. ఆ పరిస్థితులను గమనించి ఆ కార్యక్రమం సక్రమంగా అమలుజరిపేటందుకు తగు చర్యలు తీసుకుంటాం. వాటిని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ డి. చినమల్లయ్య:– మంత్రివర్యులు చెప్పిన తీరు, ఈ మందుల వాడకం తీరులో అసలు రోగ నివారణకొరకు వాడే మందులా అవి, లేక రోగ నిర్మూలనకొరకు....

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– ఈ ప్రోగ్రాం క్రింద ఏరకంగా పిల్లలకు మందులను అందచేస్తున్నారన్న విషయాన్ని క్లియర్‌గా చెపుతారా? Sir, regarding this School Health Programme - is it being implemented, who is implementing it at the school stage?

శ్రీ కె. రోశయ్య:– దీనిని ఆంధ్రప్రదేశ్ స్కూల్స్ హెల్త్ ప్రాజెక్టు అని అంటారు. దీనికి సెపరేట్‌గా ఒక వింగ్ వుంది. అంతేకాకుండా కొంతమంది టీచర్స్‌కు కూడా ట్రైనింగ్ యిచ్చి వారి ద్వారా చేయిస్తున్నాము. 1991–92లో 147 లక్షల రూపాయలు కేటాయించారు. అప్పుడే అసలు ప్రారంభం కావడం, యాక్చ్యువల్‌గా బిగిన్ కావడం 1992–93 లోనే. అలాగే 1992–93కు రూ. 400 లక్షలు, 1993–94 సంవత్సరానికి 400 లక్షల రూపాయలు కేటాయించారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయింది. మిగిలిన 3 సంవత్సరాలలో యింకా ప్రోగ్రాం యింప్రూవ్ చేయడానికి అవకాశం వుంది. దానిలో ప్రధానమైనది మందులు యివ్వడం. పారాసెటమాల్ 500 యం.జి. యాన్‌టినల్ ట్యాబ్స్ 5 ఎం.జి. మొదలగు మందులు. ఈ మందుల విషయం విద్యాధరరావుగారికీ, నాకూ యిద్దరికీ కూడా తెలియదు. చాలా పెద్ద లిస్టు వుంది. వీటిని కిట్‌లో పెట్టి సరఫరా చేస్తున్నాము. పి.హెచ్.సి.ల ద్వారా కూడా క్లోరిన్ 25 ఎం.జి.ఓ.ఆర్.ఎస్., ప్యాకెట్స్ ఓరల్ డీహైడ్రేషన్ సొల్యూషన్, ఈ రెండూ స్కూల్స్‌లో పిల్లలకు యివ్వడం జరుగుతుంది. అందుకోసం పి.హెచ్.సి.లో ఈ రెండు రకాల మందులు సరఫరా చేస్తున్నాము.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- మరికొంత సమాచారం వచ్చింది. కనుక పిల్లలకు రోగనివారణకొరకు మందులా? లేక రోగ నిర్మూలనకు యిచ్చే మందులా? వాటిని ప్రత్యేకంగా హాస్పటల్స్‌కు తరలిస్తున్నారన్న వదంతులు వస్తున్నాయి. అవి వాస్తవమా? మొత్తం స్కూల్ పిల్లలకు ఒకటి, రెండూ, మూడో దశలలో ఎప్పటిలోగా ఉచితంగా మందులు యిచ్చే ఏర్పాటుచేస్తారు?

శ్రీ కె. రోశయ్య:- 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు పూర్తి అయింది. యింకా 3 సంవత్సరాలు వుంది. అయితే మధ్యలో ఒకసారి రివ్యూచేసి ప్రోగ్రాం ఎలా పనిచేస్తున్నదీ పరిశీలన చేసి, అది తృప్తికరంగా వుంటే మరో మూడేళ్ళు అంటే టోటల్ 8 సంవత్సరాలు దాకా ప్రోగ్రాం పెంచే అవకాశం వుంది. మొదటే చెప్పాను, యిందులో కూడా 3 దశలు వున్నాయి. అవి ఏ ఏ జిల్లాలు అన్నది కూడా నేను చెప్పాను. మామూలుగా మైనర్ ఎలిమెంట్స్ ఏమైనా వుంటే మందులు యిస్తున్నారు. లేకపోతే రెఫర్ చేయవలసి వస్తే పి.హెచ్.సి.లకు లేదా డిస్ట్రిక్ట్ లెవల్‌లో, లేదా ఫర్దర్ హాస్పటల్స్‌కు ట్రీట్‌మెంటుకు పంపడం జరుగుతోంది. మీకూ తెలుసు స్కూల్ విద్యార్థులు అంటే ఏ వయస్సు వారుంటారో. వారికి సంబంధించినంతవరకూ మామూలుగా పోలియో వంటి వాక్సిన్స్ యివ్వడం, తరువాత స్త్రీల గర్భధారణ సమయంలోనే చేయించుకోవలసిన ఇంజక్షన్స్ చేసి, తరువాత శిశు సంక్షేమం కోసం పర్టిక్యులర్‌గా ట్రీట్‌మెంట్ వుంటుంది. స్కూల్స్‌లో మాత్రం మైనర్ ఎలిమెంట్స్‌కు మాత్రమే చెక్ చేస్తారు. ఫర్దర్ అయితే హాస్పటల్స్‌కు రెఫర్ చేస్తారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఈ పథకం క్రింద కొన్ని జిల్లాల పేర్లుచెప్పి అందులో ఈ 8.40 కార్యక్రమం అమలులో వుంది అన్నారు. పిల్లల శుభోభవం కార్యక్రమం మొదలుపెట్టారు. ఉ. ప్రతి పిల్లవానికి నోటు బుక్ ఇచ్చి వ్రాస్తే వారి తల్లిదండ్రులు అయినా ఇస్తారు. పిల్లవాడ్ని సంవత్సరానికి 2 సార్లు అయినా చెక్‌చేసి పరిశోధించి వారికి ఉన్నటువంటి జబ్బులు చెప్పి సంబంధిత మందులు ఇస్తే బాగుంటుంది. పిల్లల్లో రక్త క్షీణత ఉంటుంది. దానితోబాటు ఇతరత్రా 10 శాతం పిల్లలకు రొమాటిక్ పెయిన్స్ ఉంటాయి. పిల్లలకు తెలియదు. గుండె జబ్బులు వచ్చేటటువంటి పరిస్థితి కూడా ఉంది. కాబట్టి డాక్టరు తప్పని సరిగా స్కూల్సుకు వెళ్ళి పరీక్షచేసి కావలసిన మందులు నోటు బుక్‌లో వ్రాసేట్లు చూడండి. సంబంధిత నిపుణులను పిలిపించి వారికి పరీక్ష చేయించండి. ఇప్పటివరకు ఎన్ని పాఠశాలల్లో తనిఖీ చేసినారు. వాళ్ళు ప్రధానంగా కనుకొన్న జబ్బులు ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, హెల్త్ కార్డ్సు టీచర్సు మెయిన్‌టైన్ చేస్తారు. అయితే విద్యార్థులకు ఇప్పటివరకు ఏమీరాలేదు. కనుకొన్న అవకాశం వుంటే చెబుతాను. ప్రోగ్రాము మొదలు చెప్పినట్లు ఓ.డి.ఎ. వాళ్ళ సహాయంతో జరుగుతుంది వాళ్ల గైడ్ లైన్స్ ప్రకారంగా. అంతేకాకుండా మామూలుగా ఈ కార్యక్రమం 267 మండలాల్లో 11.578 స్కూల్సులో 14,12,938 మందిని కవర్ చేయడం జరిగింది. 28,967 మంది టీచర్లు వాళ్ల కార్యక్రమానికి సహాయపడుతున్నారు. తెలుగు చిరంజీవుల శుభోభవం 1985 సంవత్సరంలో స్కూలు గోయింగ్ చిల్డ్రన్ ఓ.డి.ఎ. స్కీమ్ రానప్పుడు ఈ కార్యక్రమం

ప్రారంభించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడానికి చేసినటువంటి కార్యక్రమం. ఈ స్కీమ్ కవర్ చేసేటటువంటి ఏరియాలో ఇప్పుడు కూడా తెలుగు చిరంజీవుల శుభోదయం అనేటటువంటి కార్యక్రమం జరుగుతుంది. ఇప్పుడు ఉత్సాహంగా జరుగుతుంది, బాగా జరుగుతుందని గొప్పలుచెప్పను. నామ మాత్రంగానే జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రెండు వేల మండలాలు అని చెబుతున్నారు. అన్ని ఎక్కడ ఉన్నాయి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, 267 మండలాలు అని చెప్పినాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు ఈ యు.కె. స్కీము వైద్య సదుపాయం అందడం లేదని సమాచారం వున్నది. ఉపాధ్యాయుల ద్వారా గాని,బృందంగా కాని ఒకసారి అయినా చెక్ అప్ చేసి వైద్యసదుపాయం అదించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మా దగ్గర ఎం.ఇ.ఒ. రిపోర్టు వచ్చింది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పినాను ఒకవేళ కావాలంటే రిపీట్ చేస్తాను. విశాఖపట్టణం, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, కడప, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, కర్నూలు, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, ప్రకాశం అనంతపురం, అదిలాబాదు, కరీంనగరు, మెదక్.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, మా మండలం ఉంది కనుకనే చెబుతున్నాను. అక్కడ మారుమూల గ్రామాలకు ఈ యు.కె. ప్రోగ్రాము అందడంలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ స్కీమ్ వివరంగా చెబుతాను అర్థం అవుతుంది. ఈ 16 జిల్లాల్లో ఉన్నటువంటి టోటల్ మండలాలు కవర్ చేశాము. 9 జిల్లాల్లో తీసుకొన్నాము ఒక్కొక్క జిల్లాలో మొదటి సంవత్సరం 20 శాతం, రెండవ సంవత్సరంలో 20 శాతం అలాగే ఒక్కొక్క జిల్లాలో కవర్ చేయాలి. ఇప్పటివరకు కవర్ చేసినటువంటి 267. వారి మండలములో ఒక స్పెసిఫిక్ స్కూలులో ఈ ప్రోగ్రాము తీసుకోవడంలేదని చెపితే ఐ విల్ గెట్ ఇట్ వెరిఫైడ్.

శ్రీ పి. నాగేశ్వరారావు:- అధ్యక్షా, మంత్రిగారు టీచర్స్ రికార్డ్సు మెయిన్‌టైన్ చేస్తున్నారని చెబుతున్నారు. టీచర్సు లేరు చాలా స్కూల్సులో, Sir, who is maintaining the records. In so many schools there were no teachers. దాదాపు 30 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇప్పుడు శ్రీ రోశయ్యగారు చెప్పారు. మందులు పేర్లు శ్రీ విద్యాధరరావుకు తనకు తెలియదని నాకు కూడా తెలియదండి. టీచర్సుకు మాత్రం ఎట్లా తెలుస్తాయి? ఒక మందు ఇవ్వబోతు మరొక మందు ఇస్తే చాలా

ప్రమాదం. శ్రీ ఎన్.టి. రామారావుగారి పీరియడ్‌లో బాలల సుఖీభవం అనే పథకం ఉంది. దానిని రిప్లేస్ చేసినట్లు కనిపిస్తుంది – పులిని చూసి నక్క వాతలు పెట్టుకొన్నట్లు. గ్రామీణ ప్రాంతాలలో టీచర్స్ లేకుండా రికార్డ్స్ మెయిన్‌టెన్ చేయడం ఎట్లా? డాక్టర్స్ ద్వారా చూపించండి. ఈ టీచర్స్‌కు ఇస్తే వారు అదనపు శ్రమ చేయలేరు. This Scheme must be implemented through doctors only.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, దీనిలో టీచర్స్ హెల్త్ సూపర్‌వైజర్స్, డాక్టర్స్ మూడు క్యాటగరీస్ ఉంటాయి. వీరికి ట్రైనింగ్ ఉంటుంది. ఒక టీచరు పోస్టు వేకెంటుగా ఉంటే మరొక టీచర్స్‌తో ఏర్పాటుచేయడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, 6 నుంచి 11 సంవత్సరాల పిల్లలకు సింగిల్ టీచర్స్ ఉన్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఉన్నటువంటి వారితో హెల్త్ సూపర్‌వైజర్స్, డాక్టర్స్‌తో అందరితో ప్రభుత్వం చేస్తుంది. తెలుగు బాలల సుఖీభవం అనే దానిని రిప్లేస్ చేయడం అనేది కాదు. సహాయం ఇస్తే సహాయానికి కాలు అడ్డం పెట్టకుండా మాకు అక్కరలేదని అనకుండా ఈ సహాయం వాడుకొన్నాము.

Sri P. Nageswara Rao:- How is it possible Sir, in the case of Single teacher schools.

Sir, here, in the written answer it was told that 'A.P. School Health Project is an improved programme and would ultimately replace Telugu Chiranjeevula Sukheebhavam' in primary schools throughout the State.

Sir, the ultimate aim is to replace....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, తెలుగు చిరంజీవుల శుఖీభవం పథకం అమలు చేస్తున్నాము. దానిమీద మోతాదులో డబ్బు ఖర్చు చేస్తున్నాము. బాగా తృప్తికరంగా చేయలేకపోతున్నాము. ఒక కార్యక్రమం నుంచి మరొక కార్యక్రమం వచ్చింది కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఓ.డి.ఎ. ఆర్థిక సహాయం ద్వారా పిల్లల సంక్షేమం కోసం ప్రైమరీ హెల్త్ గురించి ఏదో మీటింగు కూడా పెట్టారు. 2000 సంవత్సరానికి, ప్రైమరీ హెల్తు ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా జరుగుతుంది. మంత్రిగారు చెప్పిన దాంట్లో ఇది అనుమానస్పదంగా ఉంది. వారు ఒకసారి పరిశీలిన చేస్తారా? ఉద్దేశ్యం మంచిదే దీనిని సక్రమంగా వినియోగించుకోవలసిన అవసరం ఉంది. మేము ఏదో ఆరోపణలు చేయడం లేదు. ప్రాథమిక స్థాయిలో పిల్లల సంక్షేమం అన్నిటికన్నా ముఖ్యం. మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆసుపత్రులలో డాక్టర్స్ లేరు. టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపకేంద్రాలు సరిగా ఫంక్షన్ చేయడం లేదు. మంత్రిగారికి

కూడా తెలుసు. టెక్నికల్‌గా మనకు సహాయానికి we are not in the field. టీచర్స్ ట్రైనింగ్ ఇస్తారు అంటున్నారు. ఎటువంటి దశలో మాష్టర్స్‌కు ట్రైనింగ్ ఇస్తారు and who is training these teachers. ఇప్పటివరకు ఎంతమంది టీచర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చారు. ఎన్ని జిల్లాల్లో ఇచ్చారు? ఇది ప్లానింగ్ బోర్డు రెవ్యూ మీటింగులో కాని ఇక్కడ ఉన్న శాసన సభ్యులకు కాని తెలిసి ఉండదు. నల్గొండ జిల్లాలో ఇంప్లిమెంటు చేయలేదు అంటున్నారు. క్రింది స్థాయిలో నిధులు దుర్వినియోగం అవుతాయి. ఇకన్నైనా తగు చర్యతీసుకొంటారా. కేవలం టీచర్స్ కాకుండా తెలుగు చిరం జీవుల సుఖీభవం ఉద్దేశ్యం మంచిదే. ఆ రోజుల్లో సక్రమంగా ఇంప్లిమెంటు కాలేదు. డాక్టర్స్‌ను పంపించండి. నర్సులను పంపించండి. కనీసం పిల్లలకు ఏమి ఉంది పరీక్ష చేస్తే అప్పుడు దానికి తగిన ట్రీట్‌మెంట్ పరీక్ష ఉంటుంది. కేవలం కిట్స్ ఇచ్చివేస్తే మందులు ఉపయోగించకుండా దుర్వినియోగం అయ్యే ప్రమాదం వుంది. కాబట్టి సవరణ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– నా దగ్గర వున్న సమాచారం ఆధారంగా నేను చెప్పాను. దానికి 8.50 అదనంగా శ్రీ విద్యాధరరావుగారు చెప్పిన సూచనను దృష్టిలో ఉంచుకొని I have shall శి. fresh look. ఎంతమందికి ట్రెయినింగ్ ఇచ్చారు. ఏమిటనే మాట అడిగారు. అది చాలా పెద్ద లిస్టు వుంది. కరీంనగర్‌లో 1993–94లో 286 స్కూల్స్‌లో 520 మంది టీచర్స్‌కు ట్రెయినింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రకాశం జిల్లాలో కూడా ట్రెయినింగ్ ఇవ్వడం ఇదంతా చాలా పెద్ద లిస్టు ఉంది.

Mr. Speaker:- We can circulate the List. We have to take an implementation programme.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎవరు ట్రెయినింగ్ ఇస్తున్నారు?

శ్రీ కె. రోశయ్య:– డాక్టర్స్ ట్రెయినింగ్ ఇస్తున్నారు. కావాలని ఉంటే ఏ ఏ స్కూల్స్‌లో ట్రెయినింగ్ అయింది ఈ లిస్టు మొత్తం ఇస్తాను.

### గ్రామ సేవకుల పని పరిస్థితులపై నటరాజన్ కమిటీ

190–

*9165–(ఐ)– సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు (మధిర), పి. రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్ (ఆచంట):– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో సేథ్ సింధీలు, నీరిడీలు మున్నగు గ్రామసేవకుల వేతనాలు, పని పరిస్థితులకు సంబంధించి 'నటరాజన్ కమిటీ' సిఫారసులపై ప్రభుత్వం చర్య తీసుకున్నదా;

(ఆ) సదరు సిఫారసుల ఆధారంగా గ్రామ సేవకుల వేతనాలు సవరించబడినవా; అయినచో, వివరాలెవ్వి;

(ఇ) నివేదిక ప్రతిని సభాసమక్షంలో ఉంచెదరా?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ కె. రామిరెడ్డి):- (అ) అట్టి సంఘాన్ని దేనిని ఏర్పాటు చేయలేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ప్రశ్న వేసిన శ్రీ రాఘవరెడ్డిగారికి తెలుసు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు వి.ఎ.ఓ.లకు సంబంధించి ఒక కమిటీ కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. వారు కొన్ని సిట్టింగ్స్ చేయడం జరిగింది. ఆ మీటింగుకు శ్రీ రాఘువరెడ్డిగారు, ఇతరులు, విలేజి సర్వెంట్సుకు సంబంధించిన రిప్రజంటేటివ్స్ వచ్చారు. ఆ కమిటీలో ఫైనల్‌గా కొన్ని డెసిషన్సు తీసుకోవడం జరిగింది- except enhancement of the salaries. దాని విషయంలో తరువాత ఆలోచన చేస్తామని చెప్పాము. శ్రీ రాఘువరెడ్డిగారికి అన్నీ తెలుసు. ఆ రిపోర్టు తయారైన తరువాత ఫర్దర్‌గా ఏమైనా ఉంటే డిస్కస్ చేస్తాము అని చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శ్రీ రాఘువరెడ్డిగారికి, మీకు తెలిస్తే సరి పోతుందా, మాకు సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, శ్రీ విద్యాధరరావుగారికి ఆన్సరు అవసరం లేదు, లిటిగేషన్ కావాలి.

(నవ్వులు)

శ్రీ ఎన్. రాఘువరెడ్డి:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని 55 వేల మందికి సంబంధించిన సమస్య. నటరాజన్‌గారి కమిటీ అని పొరపాటున పడింది. నటరాజన్‌గారు ఒకటి రికమెండ్ చేసారు. వీరికి 800 రూపాయలు, మహారాష్ట్రలోలాగ వేతనం ఇవ్వాలని రికమెండ్‌చేసారు. ఆ రికమెండేషన్ మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుందని ఆనాడు అడిగిన ప్రశ్న ఈనాడు వచ్చింది. రెండవది -- ఇటీవల ఆ కమిటీలో తీసుకొన్న నిర్ణయాలు ఏమి చేసారు? ప్రభుత్వం వారి వేతనం పెంచడానికి ఏమైనా నిర్ణయించిందా? లేదా? వారి పని కండిషన్స్ గురించి కూడా మీరు ఇంతవరకు ఏ ఆర్డరు పంపించలేదు. వారి పని పరిస్థితి ఏమిటి? కొన్ని నిర్వచనాలు ఇవ్వాలని నటరాజన్‌గారు రికమెండేషన్ చేసారు. దానిమీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? వారి జీతం ఎప్పటిలోగా పెంచుతారు?

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, నటరాజన్‌గారు కొన్ని సలహాలు ఇచ్చారు. జీతాలు రూ. 700 నుంచి 850 రూపాయలకు పెంచమని చెప్పారు. జాబ్ పర్మనెంటు కాదు కనుక జాబ్ పాటరన్ అని ఒకటిపెడితే బాగుండదు అని కొన్ని సలహాలు మాత్రం ఇవ్వడం జరిగింది. జీతం పెంచే విషయంలో తొందరగా నిర్ణయం తీసుకుంటాము. చేయాలని ఆలోచన వుంది. ప్రభుత్వ ఆలోచనలో వుంది, తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మిగిలిన వాటి విషయంలో ఏమి ఆదేశాలు ఇచ్చారు?

శ్రీ కె. రామిరెడ్డి:– రిపోర్టు వచ్చిన వెంటనే – మీరు చెప్పిన దానిని ఒప్పుకున్నాము. అవి ఇంప్లిమెంటు చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇంతవరకు ఏ ఆర్డరు పోలేదు. ఆర్డర్సు అయినా తక్షణం ఇప్పించండి.

శ్రీ కె. రామిరెడ్డి:– స్ట్రయిక్ పీరియడ్ గురించి స్పెసిఫిక్‌గా డెసిషన్ తీసుకున్నాము. శనివారం ఇన్‌స్ట్రక్షన్స్ ఇష్యూ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇతర వాటికి ఇంకా పోలేదు. శాసనసభ సమావేశాలు ముగిసేలోగా వేతనం విషయంలో కూడా ఏమైనా నిర్ణయానికి వస్తారా? నిర్ణయానికి వచ్చి ప్రకటిస్తారా?

(జవాబు లేదు)

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, ఈ గ్రామ సేవకులు బాండెడ్ లేబరుగా పని చేస్తున్నారు. గ్రామ సేవకులకు జీతాలు పెంచుతామని మీరు సమావేశం వేసారు. ఈ శాసన సభా సమావేశాలు ముగిసేలోపు వేతనం పెంచి ప్రకటిస్తారా? నటరాజన్ రికమెండేషన్స్‌నన్నింటినీ ఇంప్లిమెంటు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, సభ ముగిసేలోపల సాధ్యం కాని పని. తప్పకుండా ప్రభుత్వ ఆలోచనలో వుంది పెంచాలని.

మిస్టర్ స్పీకర్:– సభ ముగిసేలోగా కాదు, ఎట్లాగైనా కన్సిడర్ చేస్తామని అన్నారు.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):– గ్రామసేవకుల కోర్కెలలో ప్రధానమైనది వేతనం పెంపుదల. అది ఒక్కటి మినహా మిగిలినవన్నీ అంగీకరించాము అని అంటున్నారు, ఏమి

అంగీకరించారో వారికే తెలియాలి. మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 800 నుంచి 1000 రూపాయలు ఇటీవల చేసిన విషయం, బీహారులో 1250 రూపాయలు ఇస్తున్న విషయం ప్రభుత్వం దృష్టిలో వుందా? రెండవది – మీరు ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపల వేతనం పెంచుతూ నిర్ణయం చేయడమనేదానికి పూనుకుంటారా?

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పాను. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపల వేతనం పెంచే విషయంలో నిర్ణయం తీసుకోవడం అంటే సాధ్యం కాని పని. తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:– ప్రక్క రాష్ట్రాలు ఇస్తున్నాయి. మహారాష్ట్రలో 800 నుంచి 1000 రూపాయలు చేసారు. బీహారులో 1250 రూపాయలు ఇస్తున్నారు. అది నిజమా, కాదా? తోటి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గ్రామ సేవకులకు చేయదు?

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే 50 రూపాయలు పెంచాము. తరువాత సంవత్సరం కూడా కాలేదు. మళ్లీ పెంచడానికి ప్రయత్నం చేసాము. ఈ సెషన్‌లోగా ప్రకటించడం సాధ్యం కాని పని. తప్పకుండా ప్రయత్నంచేసి పెంచాలనే ఉద్దేశం వుంది, తప్పకుండా పెంచుతాము.

శ్రీ ఎం. ఓంకార్:– తమిళనాడులో 577 రూపాయలు, కర్నాటకలో 600 రూపాయలు ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– తప్పకుండా పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారు కదా.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల చట్టం ఉంది. అది ప్రభుత్వం పాటించకపోతే ఎవరు పాటిస్తారు? రోజుకు 20, 25 రూపాయలు కనీస వేతనం ఉంది. ఇప్పుడు వారికి ఇచ్చేది అంతకన్నా అన్యాయంగా వుంది. వారిచేత రాత్రింబవళ్ళు పనిచేయించుకొని అది కూడా ఇవ్వకపోతే ఎలాగ? అప్పుడే నెల రోజులు అయింది సమావేశం అయి. శాసనసభ అయ్యేలోగా చెప్పకపోతే ఎప్పుడు చెబుతారు? వారు తిరిగి ఆందోళనకు పూనుకున్న తరువాత చెబుతారా?

మిస్టర్ స్పీకర్:– తప్పకుండా దానిని కన్సిడర్ చేస్తాము అని చెప్పారు కదా?

శ్రీ కె. రామిరెడ్డి:– సంవత్సరం క్రితం నోమోటోగా 50 రూపాయలు పెంచడ జరిగింది. ఎవరూ డిమాండు చేయలేదు, ఎవరూ ఏమీ చేయలేదు. ప్రభుత్వం తక్కు వేతనం ఉందని గ్రహించి 50 రూపాయలు పెంచడం జరిగింది. తరువాత కూడా పెంచాల ప్రయత్నం చేసింది ఈ ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మినిమం వేజెస్ ఇవ్వకపోతే మీరు కేసులు బుక్‌చేసి ప్రాసిక్యూట్ చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు రైతులు ఇవ్వకపోతే లేబరు ఆఫీసర్సు కేసులు బుక్ చేస్తున్నారు మినిమం వేజెస్ యాక్టు క్రింద. ఇక్కడ గ్రామ సేవకులు 70 వేల మంది సమ్మెచేస్తే మీరు వారికి ఆశలు కల్పించి మీకు న్యాయం చేస్తామని చెప్పి విరమింప జేయడానికి కృషిచేశారు. సంతోషం. కాని న్యాయం చేయాలి కదా. ఈవేళ కేసు ఎవరిమీద పెట్టాలి? వారికి ప్రస్తుతం 400 రూపాయలు వేతనం ఇస్తున్నారు. 50 రూపాయలు పెంచామని మంత్రిగారు చెబుతున్నారు. రోజుకు రూ. 13.50 పైసలు పడుతున్నది. ఇప్పుడు కేసు ఎవరిమీద బుక్ చేయాలి? శ్రీ రామిరెడ్డిగారి మీదా, శ్రీ విజయ భాస్కర రెడ్డిగారి మీదా? మినిమం వేజ్ యాక్టు వయొలేట్ చేసినందుకు ఎవరిమీద కేసు బుక్ చేయాలి. శ్రీ రామిరెడ్డిగారు సమాధానం చెప్పడానికి సరిపోరు. ఆయన మినిమం వేజెస్ యాక్టును వయొలేట్ చేసారు కనుక. ఫైనాన్సు మినిస్టరుగారు చెప్పాలి. అన్ని రాష్ట్రాలలో ఎక్కువ జీతాలు ఉంటే – శ్రీ రామిరెడ్డిగారు హోమ్ వచ్చి he has violated an Act passed by the Government. మినిమం వేజెస్ కూడా ఇవ్వడం లేదు. He cannot answer the question. A case is to be filed against him and he is to be prosecuted. ఫైనాన్సు మినిస్టరు శ్రీ రోశయ్యగారు శ్రీ రామిరెడ్డిగారి రెస్క్యూకు వచ్చి ఏమి న్యాయం చేస్తారో చెప్పండి. కర్నాటకలో 600 రూపాయలు వుంది. మహారాష్ట్రలో 800 నుంచి 1000 రూపాలయకు పెంచారని చెబుతున్నారు. మీరు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. It is worst than the bonded labour. వారు చేయించుకుంటూ చెప్పలేకుండా ఉన్నారు. శ్రీ రామిరెడ్డిగారు సమాధానం చెప్పడానికి సరిపోరు. నెలరోజుల తరువాత కూడా అదేమాట చెబుతున్నారు. He wants the people work for less than the minimum wages. On one side they have introduced the Minimum Wages Act and they are prosecuting the innocent formers in the villages. ఇక్కడ మీ ప్రభుత్వం అన్ని చట్టాలు తెచ్చి రూ. 12.50 పైసలకన్నా రూ. 13.50 పైసలకన్నా ఎక్కువ ఇవ్వడం లేదు. He has to be prosecuted. I request the Speaker to book a case against the Revenue Minister.

Mr. Speaker:- There cannot be a Constitution because there was no Act.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- వారు శవాల దగ్గరనుంచే ప్రతి పని ట్రాన్‌శాక్షన్ చేయాలి. శవాల కాపలా నుంచి నీచమైన పని చేస్తున్నారు. వారు 24 గంటలు పని చేస్తూ ఉంటే మేము 400 రూపాయలు ఇస్తామని అంటే ఇదెక్కడి న్యాయం.

మిస్టర్ స్పీకర్:- నేను ఒక మాట చెబుతాను. ఇంతకన్నా ఎక్కువగా పోవడం బాగా లేదు.

శ్రీ కె. రామిరెడ్డి:- మినిమం వేజెస్ యాక్టు దీనికి అప్లికబుల్ కాదు.

Sri K. Vidyadhara Rao:- Why?

Mr. Speaker:- I was saying already.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఒకరికి ఇస్తారు, ఇంకొకరికి ఇవ్వరు. ఇది పార్టు టైం జాబ్ కాదు. ఎవరైనా చనిపోతే సబ్ఇనస్పెక్టరు వచ్చి పంచనామా చేసి ఆ బాడీ మూవ్ చేసేవరకు 24 గంటలు కాపలా ఉంటున్నాడు. మీరు పార్టు టైం అంటారు. శ్రీ రోశయ్యగారు లేచి రెవిన్యూ మినిస్టరుగారి రెస్క్యూకు రావాలి.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ శాఖామాత్యులుగారు ఏమంటున్నారంటే వారంతా పార్టు టైం వర్కర్సు అని అంటున్నారు, ఫుల్ టైం కాదని అంటున్నారు. ఇది కాగితం మీద టెక్నికల్‌గా కరెక్టు కావచ్చు కాని ఆచరణలో 24 గంటలు పని చేస్తున్నటువంటి వారు. మిగిలిన ఉద్యోగులలాగ వారికి రాత్రి లేదు, పగలు లేదు. వారు ఎక్కడికిపడితే అక్కడకు పోవడం చేస్తున్నారు. కనుక వారిని పార్టు టైం జీతగాళ్ళుగా చూడడం తప్పు. వారిని 24 గంటలు పనిచేస్తున్నటువంటివారిగా పూర్తి కాలం పని చేసే ఉద్యోగులుగా పరిగణించాలి. సర్కారు మనుషులకు సర్కారు జీతం ఇస్తారా, ఇవ్వరా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పార్టు టైం అని చెప్పడం తప్పు. మీకు తెలుసు. వారిచేత రాత్రింబవళ్ళు పని చేయించుకొంటున్నారు. శిస్తు వసూలు చేయడానికి వాడే, చెరువు చూడ డానికి వాడే, టపా తీసుకొని పోవడానికి వాడే. పార్టు టైం అని వ్యవసాయ కూలీకన్నా తక్కువ ఇస్తే ఎలాగ? ఇందులో 2/3 వంతులు హరిజనులు, గిరిజనులు ఉన్నారు. వారిని దృష్టిలో ఉంచుకొని చేయండి. ఇది బలహీనవర్గాల ప్రభుత్వం అని చెప్పుకొంటున్నారు కదా. శ్రీ రోశయ్యగారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒకందుకు సంతోషం. ఏమిటంటే ఈ విలేజి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్సు పని బాగాచేస్తున్నారు, వారి అవసరం ఉందని అందరూ గుర్తించారు.

(ఇంటరప్షన్స్)

అసలు ఒకప్పుడు లింకు లేకుండా పోయింది. మళ్ళీ లింకును పునరుద్ధరించడానికి విలేజి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్సును పెట్టాము. విలేజి సర్వెంట్సుకు సంబంధించి ప్రశ్న వేస్తున్నారు. వారు పని చేస్తున్న మాట నిజం. మీకు ఎంత సింపతీ ఉందో ప్రభుత్వానికి కూడా అంతే ఉంది. టెక్నికల్‌గా వారిది పార్టు టైం జాబ్. టెక్నికల్‌గా చూసి ఇవ్వాలని, ఇంక ఇవ్వకూడదనే మొండి ధోరణి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వానికి ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ఇటీవల కొంత విచారణ చేసాము. వారికి ఏమేరకు

సహాయం చేయగలుగుతాము అదనంగా అని మేము కూడా సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాము.

## డాక్టర్లులేని పి.హెచ్.సి.లు

191–

*9098– శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ):– ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా: 9.00 ఉ.

(అ) డాక్టర్లు, మందులకొరత కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేయుటలేదనే విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, డాక్టర్లు లేకుండా ప్రస్తుతం పనిచేయుచున్న పి.హెచ్.సి.ల సంఖ్య ఎంత; ఆ ఖాళీలను భర్తీచేయడానికి తీసికొన్న చర్యలేవి;

(ఇ) 1993–94 సంవత్సరకాలంలో మందులు కొనుగోలు చేయడానికి పి.హెచ్.సి.లకు కేటాయించిన సొమ్ముఎంత;

(ఈ) మందులకొరకు ప్రస్తుతం కేటాయిస్తున్న మొత్తాన్ని పెంచుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) కాదండీ.

(ఆ) రాష్ట్రంలో 1306 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం 289 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 265 పోస్టులు ఖాళీగా వున్నాయి. 381 సివిలు అసిస్టెంటు సర్జన్ల ఖాళీలను ఇదివరకే ప్రకటించడమయింది. ఈ ఖాళీలను భర్తీచేయడం కోసం రిక్రూట్‌మెంట్ పని కొనసాగుతున్నది. అన్ని ఖాళీ పదవులను త్వరలోనే భర్తీచేయడమవుతుంది.

(ఇ) ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏడాదికి రూ. 30,000/–ల చొప్పున రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులను కొనుగోలుచేసే నిమిత్తం 1993–94 -ఆర్థిక సంవత్సరంలో రూ. 391.80 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

(ఈ) లేదండీ.

Sri K.R. Suresh Reddy:- The Hon'ble Minister's reply indicates that all is well with the Medical and Health Department. But with due respect to our Senior Minister who is a proven Administrator also, I have to quote the old saying 'Operation is successful but the patient died'. That

is the condition of the P.H.C.s. Sir, what I would like to know is - regarding this P.H.C.s there is a catch in this P.H.C.s. Regarding the... 1306 ప్రయిమరీ హెల్తు సెంటర్సులో సుమారు 265 పోస్టులు ఖాళీగా వున్నాయనే మాట చెప్పారు. The Primary Health Centres starting from Hyderabad we go to Srikakulam and all other areas. So....ఈ ప్రయిమరీ హెల్తు సెంటర్సును రూరల్ అండ్ అర్బన్‌గా మీరు ఐడెంటిఫై చేసారా? ఒకవేళ మీరు ఐడెంటిఫై చేస్తే All these vacancies are only in rural based Public Health Centres. That is one. Hon'ble Minister has pointed out that the vacancies will be filled upon.

మిస్టర్ స్పీకర్:- మీరు రాఘవరెడ్డిగారు ఉన్నారని మరచిపోతున్నారు. తెలుగులో చెప్పండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ప్రయిమరీ హెల్తు సెంటర్సులో ఉన్నటువంటి వేకెన్సీలలో అర్బన్ అండ్ రూరల్‌లో బ్రేక్ అప్ ఎలాగుంది? రూరల్ ఏరియాలో ఎప్పటిలోగా ఈ ఖాళీలు భర్తీచేస్తారు? రెండవది — ఈ మందుల సప్లయి విషయంలో - Regarding supply of medicines, the Hon'ble Minister has pointed out that Rs. 30,000/- per P.H.C. అనే మాట చెప్పారు. ఒక్కొక్క పి.హెచ్.సి.కి 30 వేల రూపాయలు మందులు కొనుగోలు చేయడానికి ఇస్తున్నామని చెప్పారు. మీరు ఆ పి.హెచ్.సి. డైరెక్టుగా మందులు పర్చేజి చేయడానికి ఎలోకేట్ చేస్తున్నారా? మీరు ఆ ప్రయిమరీ హెల్తు సంటర్సులోని రిక్వయిర్‌మెంట్‌ను ఎసెస్ చేసారా? చేస్తే ఈ 30 వేల రూపాయలు సరిపోతాయా? మీరు ఇచ్చే 30 వేల రూపాయలు చాలవు. దానిని ఇన్‌క్రీజు చేసే ఆలోచన లేదని అన్నారు. కనుక దానిని రెండవసారి విచారిస్తారా? గ్రామీణ ప్రాంతాలలో ఇంతకుముందు పి.హెచ్.సి. లేకుండా విలేజి మెడికల్ అసిస్టెంటు, హెల్తు అసిస్టెంటు అనేవారు ఉండేవారు. వారికి ప్రభుత్వం తరపునుంచి కొంత జీతం ఇస్తూ వారికి బేసిక్ ట్రయినింగ్ ఇస్తూ ఉంటే వారు కొనసాగేవారు. ఈ రోజున వారు లేరు. కనుక అటువంటి వారిని మళ్లీ రిక్రూట్‌చేయడానికి ఆలోచన ఉందా? పి.హెచ్.సి.లతో బాటు సబ్‌సెంటర్స్ వున్నాయి. వాటిలో There are many sub-centres today functioning without A.N.M.s. అటువంటి సబ్‌సెంటర్సులో ఎ.ఎన్.ఎమ్స్‌ను ఫిలప్ చేసే ప్రపోజలు మీదగ్గర ఉందా?

9.10 శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులైనటువంటి యువ శాసనసభ్యులు సురేష్‌రెడ్డిగారు ఉ. పి.హెచ్.సి.లలో ఉన్నటువంటి పరిస్థితి తృప్తికరంగా లేదనేటటువంటి మాట అన్నారు. నేను వారితో విభేదించడం కాని, బాగా ఉంది, బాగా తృప్తిగా ఉంది అని చెప్పే దానికి కూడా ప్రయత్నంచేయడం లేదు. పరిస్థితులను చాలా మెరుగుపరుచవలసిన అవసరం ఉందనే మాట నేను కూడా అంగీకరిస్తున్నాను. నేను ఇందాక ఆన్సర్ చెప్పేటప్పుడు చెప్పాను. రాష్ట్రములో 1306 పి.హెచ్.సి.లు వున్నాయి. ఇవి అర్బన్, రూరల్ అనేటటువంటి కేటగర్రైజేషన్ లేదు.

రఫ్‌గా 30 వేల మంది జనాభాకు సరిపడి ఒక ప్రాంతములో ఉండాలి· ఇప్పటికి కూడా కొన్ని మండలాలలో ఒక్క పి·హెచ్·సి· కూడా లేనివి వున్నాయి· కొన్ని మండలాలలో మోర్ దేన్ వన్, అంటే రెండు పి·హెచ్·సి·లు కూడా వున్నాయి· పి·హెచ్·సి·లలో కూడా రకాలు వున్నాయి· ఒక డాక్టర్ ఉండే పి·హెచ్·సి· ఉంది, ఇద్దరు డాక్టర్స్ ఉండే పి·హెచ్·సీలు వున్నాయి· అందువల్ల నేను టోటల్ వేకెన్సీస్ మాత్రమే ఇందాక మనవిచేశాను· సురేష్ రెడ్డిగారికి తమద్వారా మనవిచేస్తున్నాను· గత రెండు సంవత్సరాల వ్యవధిలుకు కాలములో కూడా తీవ్రమైన కృషిచేసి శ్రద్ధతో ఇప్పటివరకు 1396 మంది డాక్టర్స్‌ను నియమించడం జరిగింది· ఈ వేకెన్సీస్ చాలా కాలముగా ఉన్నప్పటికి కూడా 1991 అక్టోబరు, నవంబరులో మొదలు పెట్టి డాక్టర్స్ ఇప్పటివరకు 1396 మందిని రిక్రూట్ చేశాము· అంతేకాకుండా 381 మంది డాక్టర్స్‌ను రిక్రూట్ చేసే దానికి అడ్వర్‌టైజ్ చేయడం జరిగింది· నాలుగు వేల వ్యవధిలుకు దరఖాస్తులు వచ్చాయి· ఇది బహుశా ఏప్రిల్ మొదటి వారములో ఇంటర్‌వ్యూస్ కూడా ప్రారంభించబోతున్నాము· కనుక మా ధ్యేయం డాక్టర్స్ పోస్టులు వేకెంట్‌గా ఉంచకుండా భర్తీచేయాలి, సాధ్యమైనంతవరకు త్వరగా చేస్తామని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

ఈ పి·హెచ్·సీ·లలో కూడా ఎక్కడయితే ఒక డాక్టర్ ఉండవలసి ఉందో అక్కడ ఆ డాక్టర్ కూడా లేకపోతే ప్రక్కన ఉన్నటువంటి హాస్పిటల్‌లో వున్నటువంటి డాక్టర్స్‌కు తాత్కాలికంగా అటాచ్ చేయడం జరిగింది· అంటే అక్కడ ఉన్నటువంటి ఆయన చేస్తున్నాడు కాబట్టి చాలని కాదు· నేను ఇందాకే మనవిచేశాను· ఇప్పటివరకు 1396 మంది డాక్టర్స్‌ను ఎంపిక చేసి పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది· మరో 381 మంది డాక్టర్స్‌ను త్వరలోనే రిక్రూట్ చేయబోతున్నాము· ప్రాసెస్ బిగిన్ అయింది· వచ్చే ఏప్రిల్ మొదటి వారం నుండి ఇంటర్ వ్యూలు కూడా జరుగుతాయి· అది కాగానే వారిలో కూడా 381 మంది డాక్టర్స్‌ను ఎంపిక చేసి ఇస్తాము· మందులకు సంబంధించి ఒక మాట చెప్పాలి· మందులకు రూ· 30 వేలు పి·హెచ్·సి·కి ఇస్తున్నాము· డి·ఎమ్· అండ్ హెచ్·ఓ· పర్‌చేస్ చేసి సరఫరా చేస్తూ ఉంటాడు· ఇప్పుడు కొత్తగా రాష్ట్రం మొత్తం మీద సెంట్రల్ పరచేస్ సిస్టమ్ అనేది ఒక దానిని ఇంట్రడ్యూస్ చేయబోతున్నాము· దానికి ఏమిటంటే వారి రిక్వయిర్‌మెంట్ బేస్ చేసుకొని ఇన్‌డెంట్స్ ఇస్తే ఇక్కడినుండి రెప్యూటెడ్ ఫర్మ్స్ దగ్గరనుంచి మందులు కొని సరఫరా చేయాలి· రూ· 30 వేలు చాలదు అనే మాట అన్నారు· చాలదు అని నేను నూటికి నూరుపాళ్ళ అంగీకరిస్తున్నాను· కాని చాలినంత ఇచ్చేటటువంటి ఆర్థిక పరిస్థితి లేదు· మేము కూడా టైమ్ అండ్ ఎగెయిన్ చూస్తున్నాము· దీనిని ఎలాగయినా ఇంప్రూవ్ చేయాలి, ఏమిటనే మాట· ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితి మెరుగయినప్పుడు ఇంకా మొత్తాన్ని పెంచే దానికి ప్రయత్నం చేస్తాము·

శ్రీ ఎ· మాధవరెడ్డి:— మీకు కూడా బాగా తెలుసు· పి·హెచ్·సి·లలో పరిస్థితులు చూసినట్లయితే బిల్డింగ్ ఎకామొడేషన్ ఉన్న దగ్గర డాక్టర్స్ లేరు· డాక్టర్స్ వున్న దగ్గర బిల్డింగ్స్ లేవు· రెండు ఉన్న దగ్గర మందులు లేవు· మంత్రిగారికి స్పెసిఫిక్ క్వశ్చన్ వేస్తున్నాను· అన్ని పి·హెచ్·సి·లకు కూడా బిల్డింగ్స్ ఎప్పటివరకు కనస్ట్రక్షన్ పూర్తి

చేస్తారు? డాక్టర్స్ ఖాళీలను ఎప్పటివరకు భర్తీచేస్తారు? సంవత్సరానికి రూ. 30 వేలు ఇస్తే నెలకు రూ. 2500 ఎక్కడ సరిపోతుంది. డాక్టర్స్ మీద, కాంపౌండర్స్ మీద ఇది అంతా ఖర్చుపెట్టటం రూ. 30 వేలు మందులకు ఇస్తే ఎక్కడ సరిపోతుంది. దీనిని పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందా? ఆ ఆలోచన ఉందా? ఇప్పుడు మందుల రేట్లు బాగా పెరిగాయి. అటువంటప్పుడు ఈ రూ. 30 వేలను పెంచవలసిన అవసరం ఉంది కదా? పి.హెచ్.సి.ల బిల్డింగ్స్ కనస్ట్రక్షన్ ఎప్పటివరకు పూర్తి చేస్తారు? ఈ రూ. 30 వేలు ఏదయితే ఇస్తున్నారో ఆ ఎమౌంట్‌ను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. రోశయ్య:— బిల్డింగ్స్‌కి సంబంధించినంతవరకు ఇప్పటికి 1306లో చాలా బిల్డింగ్స్ లేకుండా అద్దె భవనాలలో ఉన్నటువంటి మాట వాస్తవమే. 547 పి.హెచ్.సి.లకు స్వంత భవనాలు వున్నాయి. మిగిలినటువంటి వాటికి లేకుండా వున్నాయి. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం మనకు ఉన్నటువంటి పరిమితమైన వనరులతో మిగిలిన పి.హెచ్.సి.లకు కూడా బిల్డింగ్స్ కట్టించడం కష్టమవుతుందని అనుభవముతో ఆలోచన చేసి జె.ఆర్.వై. క్రింద ప్రధానమంత్రిగారిని నేను ఏక్చువల్‌గా మొన్ననే కలిసి కూడా అడిగి వచ్చాను. రామేశ్వర్ థాకూర్‌గారిని కూడా అడిగినాను. వారిని మేము ఏమి అడుగుతున్నాము. అంటే జవహర్ రోజ్‌గార్ యోజనతో గ్రామీణ అభివృద్ధి కోసం మీరు వెచ్చిస్తున్నారు దానిలో హెల్త్ ప్రోగ్రామ్స్‌కి, అంటే కనస్ట్రక్షన్ ఆఫ్ పి.హెచ్.సి. బిల్డింగ్స్‌కి కూడా గైడ్‌లైన్స్‌లో చేరిస్తే బాగుంటుంది, మీరు 1993-94లో ఎక్కడయినా సేవింగ్స్ ఉంటే మాకు కొంచెము ఇవ్వండి, సహాయపడండి, అలాగే 1994-95లో మరొక రూ. 40 కోట్లు, రూ. 50 కోట్లు ఏదైనా ఇవ్వండని ప్రధాన మంత్రిగారిని మొన్న సాయంకాలము కలిసి అడిగి వచ్చాను. వారికి ముఖ్యమంత్రిగారు కూడా ప్రత్యేకంగా ఉత్తరం వ్రాశారు. అలాగే డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్‌తో మాట్లాడుతూ వున్నాము. బిల్డింగ్స్ సాధ్యమైనంతవరకు పూర్తి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. రూ. 30 వేలు చాలదు అన్నమాట నిజమే. బహుశా మాధవరెడ్డిగారికి కూడా తెలుసు, వారి కాలములో కూడా వారు పరిపాలనలో ఉన్నప్పుడు కూడా పెంచడానికి ఆలోచన చేసి ఉంటారేమో కాని పెంచలేకపోయారు. ఎందుకంటె ఆర్థిక పరిస్థితి దృష్ట్యా. అందువల్ల వారికి ఎలా మంచి మనసు ఉందో మాకు కూడా ఉంది. పెంచాలనే కోరిక ఉంది కాని ఆర్థిక పరిస్థితి అనుమతించడం లేదు. అందువల్ల పెంచలేదు. నేను ఇందాకే చెప్పాను, కొంచెము మెరుగైన పరిస్థితులు వస్తే పెంచుకుందామనే మాట.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):— ఇప్పుడు హైదరాబాదు, సికిందరాబాదులలో ఫైవ్ స్టార్ హాస్పిటల్స్ వైద్య సేవలు ప్రజలకు అందించేది కాదు. పి.హెచ్.సి.లు ప్రభుత్వపరంగా సామాన్యుడి ఆరోగ్యానికి అందుబాటులో వున్నాయి. తమరు రూ. 30 వేలు లమ్సమ్‌గా ఇచ్చేశారు. నీడ్‌ను బట్టి పర్ హెడ్ రేటు ఫిక్స్ చేసి ఎప్పుడో ఇచ్చింది ఇది. కాబట్టి ఏమిటంటే మనము ఆర్థికంగా అంటే — కొన్ని చోట్ల బాగా పేషంట్స్ వచ్చే అవకాశం ఎక్కువ వుంది, కొన్నిచోట్ల పేషంట్స్ తక్కువ వచ్చే అవకాశం వుంది. అక్కడా

ఇక్కడా ఒకేరకంగా ఫ్లాట్ రేటు పెడితే న్యాయం కాదు. బాగా రద్దీగా పేషంట్స్ వచ్చే పి.హెచ్.సి.లకు కొంత పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? దాదాపు 265 హాస్పిటల్స్‌లో డాక్టర్స్ లేరు. లేనటువంటి చోట ఎలా వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారు? ఆ రకంగా ఇప్పుడు నా నియోజకవర్గంలో డాక్టర్ లేని పి.హెచ్.సి. ఉంది. దాని గతి అంతే, మందులు లేవు. వారానికి ఒక రోజు డాక్టర్ వెడుతున్నాడు. మిగిలిన ఆరు రోజుల గతి ఏమిటని నేను అడుగుతున్నాను. ఏ పద్ధతిగా నీడ్స్ మనము చూస్తున్నాము?

శ్రీ కె. రోశయ్య:- నేను ఇందాకే రెండుసార్లు చెప్పాను. బహుశా రాజుగారు విన్నట్లులేదు, కోపముతో ఉన్నట్లు ఉన్నారు. 381 మంది డాక్టర్స్‌ను రిక్రూట్ చేయడానికి ప్రాసెస్ కమెన్స్ అయింది, దరఖాస్తులు కూడా వచ్చాయి. ఇక్కడ మున్నటువంటి వేకెన్సీలను భర్తీచేయడానికి ప్రయత్నం చేయాలన్నదే మా ఉద్దేశ్యం. మందులకు ఆ రకమైన డిస్క్రిమినేషన్ పెట్టడం సాధ్యంకాదు. P.H.C. is a P.H.C. ఒక్కొక్క పి.హెచ్.సి.కి మందులకు ఇస్తున్నది సరిపోవడం లేదని అందరూ అంగీకరిస్తున్నారు. కనుక రూ.30వేలు కొన్నిచోట్ల తగ్గించి కొన్నిచోట్ల పెంచడం అనే ప్రతిపాదన లేదు. ఉన్నటువంటి డబ్బు, కొంచెము ఆర్థిక పరిస్థితి మెరుగయినప్పుడు జనరల్‌గా పెంచేదానికి ప్రయత్నం చేస్తాము.

Sri Mohd. Virasat Rasul Khan:- Speaker Sir, you visit 9.20
the Old City Public Health Centres. ఉ.

Mr. Speaker:- Not necessary. Why should I visit? You ask the question first.

Sri Mohammed Virasat Rasul Khan (Charminar):- I am requesting you because you reside in New City and you don't know about the Old City. It is my request. Sir, in the Old City area if you visit after 15th, there won't be any medicines available. We are talking about the availability of Doctors. There are no Attenders, there are no Sweepers in the Dispensaries. Doctors are forcing the poor patients to sweep Public Health Centres in the Old City. Even poor patients, they are being forced to sweep. Since last three years...

(Interruption)

Finance Department is not clearing for the appointment of new Doctors. And there is no water facility, there is no toilet facility at all in the Public Health Centres. It is an important matter. Leave about the Doctors. No Sweepers are available, no water facility is available and the poor patients are forced by the Doctors to Sweep P.H.C.s.

రోశయ్యగారు చెప్పినారు. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ స్టార్ట్ అయింది. లాస్ట్ ఇయర్ నుండి అని. But no appointment has been done in the Old City. Speaker Sir, I am correct or not? Sweepers and Attenders are also not available. Leave about the Doctors. After 15th you will not get any medicines in the Old City.

Sri K. Rosaiah:- My Learned Friend is complaining about the fate of the hospitals in the Old City. That requires a separate examination. But Sir, there is a provision for the Sweepers in the Municipal Dispensaries. But still I will find out how many vacancies are there. Sir, my Friend is not at all reasonable. Sir, I have been saying for the last two years. It is true. Don't forget that this Government has appointed 1396 Doctors so far and we propose to appoint another 381 Doctors also. So don't accuse us for not considering the appointments.

Sri K.R. Suresh Reddy:- Speaker Sir, Hon'ble Minister has pointed out that all the vacancies wherever required will be filled up. I appreciate and thank the Government for taking such bold step. ఒక సూచన అధ్యక్షా. The Hon'ble Minister during his reply has pointed out that there is no classification between Urban and Rural Public Health Centres. Here comes the danger. ఈ వేకెన్సీస్ అన్నీ రికార్డ్ చేసిన తరువాత కూడా Our past experience clearly shows that Doctors are not functioning in the rural areas. So in the new recruitment which the Government is going to take up shortly will they emphasize that the new reqruitees has to work only in the rural Public Health Centres?

శ్రీ కె. రోశయ్య:- నేను ఇందాకే చెప్పాను. క్లాసిఫికేషన్‌లో రూరల్, అర్బన్ అని లేదు. పి.హెచ్.సీస్., అప్‌గ్రేడెడ్ పి.హెస్.సీస్., డిస్‌పెన్సరీలు ఇలా వున్నాయి. జనరల్‌గా ఎక్కడయితే అవసరముందో అక్కడ పి.హెచ్.సి. అప్‌గ్రేడ్ చేసిన సందర్భాలు వున్నాయి. డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ అయిన తరువాత రూరల్ ఏరియాలో సర్వీస్ చేయవలసిన మాట పదే పదే చెబుతున్నాము. తమకూ తెలుసు. ఏజెన్సీ ప్రాంతంలో డాక్టర్స్ కొరత తీవ్రంగా ఉంటే ఏజెన్సీ క్యాడర్ అని ప్రత్యేకంగా ఏర్పాటుచేసి, 1993లో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్య మంత్రి అయిన తరువాత జీ.ఓ. ఇవ్వడం జరిగింది. అవసరమయితే ఇప్పటివరకూ అదనంగా ఇస్తున్న రూ. 915/-లు వస్తుంది. అది పెంచయినా సరే, ఆ సర్వీసు ఆపుచేసి వారిని చూడాలని ప్రయత్నం చేస్తున్నాము. రూరల్ ఏరియాలో విధిగా ప్రతీ డాక్టర్ రిక్రూట్‌కాగానే ఎక్కడయితే పోస్టింగ్స్ ఇస్తారో, అక్కడకివెళ్ళి పనిచేయాలనే రెండు

సంవత్సరాలయిన తరువాత ఏమయినా ఫాయిస్ ఉంటే చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. సకల ప్రయత్నాలన్నీ చేస్తుంది.

## హైదరాబాదులోని మనోహరగిర్ మఠం అమ్మకం

192—

*9451— సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, బేగంబజారు ప్రాంతంలోని కొల్సావాడివద్ద ఉన్న దేవాదాయ శాఖ వారి ఆస్తి అయిన "మనోహరగిర్ మఠాన్ని" అమ్మివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు అమ్మకం దేవాదాయ చట్టం క్రింద అనుమతింపబడినదా;

(ఇ) లేనిచో, సదరు ఆస్థి బదలాయింపుకు బాధ్యులైన వ్యక్తులపై తీసికొన్న చర్యఏమి?

దేవాదాయ శాఖామాత్యులు (శ్రీ కె. యానాదిరెడ్డి):— (అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— అధ్యక్షా, అమ్మివేసిన మాట నిజమా అంటే కాదంటున్నారు. ఇది సత్యదూరము. అమ్మారనే విషయం కాకపోయినా కనీసం లీజుకి ఇచ్చారా అని అడుగుతున్నాను. దేవాదాయ చట్టం క్రింద ఈ విక్రయాన్ని అనుమతి ఇవ్వవచ్చునా? ఈ దేవాలయానికి ట్రస్ట్‌బోర్డ్ ఉందా అని అడుగుతున్నాను. ట్రస్ట్ బోర్డ్ విక్రయించిందా లేకపోతే మనోహరగిరి మఠానికి ఎవరయినా మహంత్ ఉన్నారా లేదా వంశపారంపర్యంగా స్వాధీనపరచుకున్నారా? అమ్మిన విషయాన్ని కాదంటున్నారు, లీజుకి ఇచ్చారా అని అడుగుతున్నాను. ట్రస్ట్‌బోర్డ్ ఉందా అని అడుగుతున్నాను. వంశపారంపర్యంగా స్వాధీనంలో మహంత్ స్వాధీనంలో ఉందా? దేవాదాయంవారి స్వాధీనంలో ఉందా లేక ఏదయినా ముఠా స్వాధీనంలో ఉందా? ఈ మూడింటికి చెప్పవలసిందిగా కోరుతున్నాను. సదరు ఆస్థిని బదలీ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులపై తీసుకున్న చర్యలేమిటి? ఈ భూములను అమ్మే విషయం కాదనడానికి వీరి వద్ద ఏమయినా ఆధారాలు ఉన్నాయో తెలపండి.

శ్రీ కె. యానాదిరెడ్డి:— మనోహరగిరి మఠము దేవాలయం కాదు. అందువల్ల కమిటీ ఉండదు. కస్టోడియన్ స్వాధీనంలో వుంది.

మిస్టర్ స్పీకర్:- వంశపారంపర్యంగా వచ్చేది ఉంటే వారికి మెంబర్‌షిప్ ఉంటుంది.

శ్రీ కె. యానాదిరెడ్డి:- ఇది మఠం కావడంవల్ల వంశపారంపర్యంగా ఆయన చనిపోయిన తరువాత ఆయన శిష్యుడు పురుషోత్తమగిరి, వీరు చనిపోయిన తరువాత వీరి కుమారుడు రమేష్‌గిరి ఉన్నారు. ఇప్పుడు మాత్రం డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని దానికి ఇన్‌ఛార్జ్‌గా పెట్టాము. ఆ ఆస్థి అన్యాక్రాంతం కాలేదు. ఒక గజం కూడా అమ్మలేదు. అమ్మే పరిస్థితి లేదు.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- దేవాలయ ఆస్థులుగానీ, మఠం ఆస్థులుగానీ ఒక మతానికి చెందినవీ, అదీ పవిత్రమయిన దేవాలయంలో ఒక మతానికి చెందినవాటిని వారియొక్క మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి, పవిత్రతను దెబ్బతీయడానికి ఇతర మతస్థులకు పట్టాను ఇచ్చే పద్ధతిలో దేవాదాయశాఖ వారు స్వీకరిస్తున్నారు. దీనికి స్వస్తి చెప్పాలని గతంలో వుంది. మంత్రిగారిని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

కె. యానాదిరెడ్డి:- ఇది అమ్మే ప్రసక్తి లేదు. ఒక్క గజం కూడా అమ్మే పరిస్థితి లేదు.

శ్రీ టి బాల్‌రెడ్డి:- హామీ ఇవ్వమంటున్నాను.

## చిన్న మురుగుపారుదల కాలువలకు మరమ్మత్తులు

193-

*9280- శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు (అవనిగడ్డ):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని చిన్న మురుగు పారుదల కాలువలను గత పది సంవత్సరాలుగా మరమ్మతుచేయని విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రపంచ బ్యాంకు నిధులతో చిన్న మురుగు పారుదల కాలువలను మరమ్మతు చేయుటకు ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఇ) అయినచో, ఈ పనులకు ఎంత మొత్తం నిధులను కేటాయించే అవకాశమున్నది; సదరు పనిని ఎప్పటిలోగా చేపడతారు?

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్యపన్నుల శాఖామాత్యులు (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు):- (అ) గత పది సంవత్సరాలలో రూ. 787.49 లక్షల మొత్తం వ్యయంతో చిన్న మురుగు పారుదల కాలువలకు మెరుగుదల పనులను చేపట్టడం జరిగింది.

(అ), (ఇ) 1994-95, 1995-96 సంవత్సరాలలో చిన్న మురుగు పారుదల కాలువలకు మెరుగుదల పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1994-95లో ఇందుకోసం రూ. 21 కోట్లను రాష్ట్ర నిధులనుండి కేటాయించడమయింది.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:- వరల్డ్ బ్యాంక్ నిధులతోగానే ఈ మైనర్ డ్రెయిన్స్ మరమ్మత్తులు చేపట్టలేదు. అందువల్ల మీడియం, మేజర్ డ్రెయిన్స్ రిపేర్స్ కూడా నిరూపయోగమయ్యాయి. గత అక్టోబరులో కురిసిన వర్షాలవల్ల మేజర్, మీడియం డ్రెయిన్స్ గుర్రపుడెక్క అడవితోట బాగా పెరిగిపోయాయి. ప్రవాహం తక్కువై, మైనర్ డ్రెయిన్స్ రిపేరు చేయకపోవడంవల్ల కంప్లీట్‌గా పల్లపు ప్రాంతాలు మునిగిపోయాయి. గుర్రపుడెక్క రిమూవ్ చేయడానికి కలెక్టర్‌ని అడిగితే, ఫండ్స్ ఏమీ లేవని అన్నారు. కొన్ని వేల ఎకరాలు నష్టం అయ్యింది. అందువల్ల ఈ రిపేర్స్ ఈ సంవత్సరం మే, జూన్ నెలలో చేపడతారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- గతంలో నిధుల కొరతవల్ల కొన్ని ఇబ్బందులు కలిగిన మాట వాస్తవం. 1990వ సంవత్సరంలో ఆ నాటి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి కృషివల్ల ప్రపంచబ్యాంక్ నుండి అప్పు తీసుకొచ్చి సుమారుగా రూ. 265 కోట్లు ఖర్చుపెట్టి మేజర్, మీడియం డ్రెయిన్స్ చేపట్టడం జరిగింది. మేజర్, మీడియదం డ్రెయిన్స్ త్రవ్వడం జరిగింది. మైనర్ డ్రెయిన్స్, రెవిన్యూ డ్రైన్ చేస్తే తప్ప ఎంటైర్ డ్రైనేజ్.9.30 సిస్టమ్ పూర్తికాదు. ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు యీ మొత్తం ఓ. స్కీమ్‌ను చేపట్టాలని రూ. 40 కోట్లు - యీ రెండు సంవత్సరాలలో 1994-95 మరియు 1995-96లో చేపట్టాలనే ఉద్దేశ్యంతో సుమారు రూ. 40 కోట్లు అవుతుందని నిర్ణయించి యీ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 21 కోట్లు ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఇంకా సంతోషకరమైన విషయం ఏమిటంటే, నిన్న సాయంకాలం ధవళేశ్వరం చీఫ్ ఇంజనీరు (సి.ఆర్.పి.)తో కలిసాను. డ్రైనేజ్ ఇంజనీర్సుతో మాట్లాడి, సి.ఆర్.పి.కి ట్రాన్స్‌ఫర్ చేసి ఈ కార్యక్రమం యీ సంవత్సరం టేకప్ చేయడానికి రూ. 21 కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పత్రికల్లో కూడా బుధవారం, గురువారం అడ్వర్టయిజ్‌మెంట్ వస్తుంది. ఈ ఫస్టు సీజన్ వర్క్సు టేకప్ చేయాలని, అప్పుడే, ఆల్‌రెడీ టెండర్సు కాల్‌ఫర్ చేయడం జరిగింది. పీపుల్ రిప్రజెంటేషన్స్ ఇన్‌వాల్వుచేయలనే ఉద్దేశ్యంతో మేము కన్‌సరన్డ్ డిస్ట్రిక్టు కలక్టర్లను, డిస్ట్రిక్టు డ్రైనేజ్ బోర్డు వారిని కాల్‌ఫర్ చేసి ఫస్టు ఫేజ్‌లో ఏ ఏ డ్రైన్స్ చేయాలో ప్రయారిటీ యిచ్చి, తరువాత సెకండు ఫేజ్‌లో తీసుకుంటామనే ఉద్దేశ్యంతో రాబోయే వారం రోజులలో డిస్ట్రిక్టు డ్రైనేజీ బోర్డు, ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1):- ప్రధానంగా, మేజర్ డ్రైన్స్‌కు కూడా తుఫాను నిధుల క్రింద మరమ్మత్తులు జరిగాయి. రిజల్ట్సు బాగావున్నాయి. దురదృష్టం ఏమిటంటే, మైనర్ డ్రైన్స్ బాగాచేయకపోతే రూ. 260 కోట్లు ఖర్చు చేసినా నిజమైన ఫలితాలు రావు. కాబట్టి మైనర్ డ్రైన్స్ బాగుచేయడం ప్రధానం అయినప్పుడు, ప్రభుత్వం

యిది, 21 కోట్లు, 1994-95: 1995-96లో కేటాయించడం మంచిదే. కృష్ణా: వెస్టు డెల్టా క్రింద పెద్ద డ్రైన్స్‌ను, నల్లమడ డ్రైన్సులో మీరు మరమ్మత్తు చేశారా? దానికి సంబంధించిన మైనర్ డ్రైన్స్ అన్నీ కూడా అట్లాగే వుండిపోయాయి. వాటిని చేయకపోతే మనం ఖర్చుచేసిన కోట్ల రూపాయలు నీళ్లపాలు చేసినవారం అవుతాము. రేపు కొత్త బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారు. కృష్ణా వెస్టుడెల్టా క్రింద వున్న డ్రైన్స్‌ను బాగుచేయడానికి ఎంత వెచ్చిస్తున్నారు? మీరు ఎప్పుడు పని ప్రారంభిస్తారు? చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— అధ్యక్షా, యిప్పుడే మనవిచేశాను. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మైనర్ డ్రైన్స్ — మైనర్ డ్రైన్స్ మీన్స్, యిట్ ఇన్‌క్లూడ్స్ రెవిన్యూ డ్రైన్స్ ఆల్సో. మైనర్ డ్రైన్స్ అంటే, 5 కి.మీ. లెన్తు వుంటుంది; లెస్ దాన్ 5 కి.మీ. రెవిన్యూ డ్రైన్స్ యివి రెండూ మొత్తం చూసినట్లయితే దీనికి రూ. 21 కోట్లు యీ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టాము. నిన్న టెండర్స్ కాల్ ఫర్ చేశారని చీఫ్ ఇంజనీరు చెప్పారు. సి.ఆర్.పి. ఇంజనీరుకు ఎన్‌ట్రస్టుచేశాము. రూ. 15.5 కోట్లుకు సంబంధించి టెండర్సు కాల్ ఫర్‌చేశారు. కృష్ణా, వెస్టుడెల్టా చాలా పూడుకుపోయాయని చెప్పారు. అందుచేత, మన పీపుల్స్ రిప్రజెంటేషన్‌ను ఇన్‌వాల్వుచేసి, డిస్ట్రిక్టు డ్రైన్స్‌బోర్డును ఇండివిడ్యుయల్‌గా పిలిచి, ఎం.ఎల్.ఏ., ఎం.పి.స్ కూర్చుని ఏ డ్రైన్స్‌కు యీ సంవత్సరం మనం ప్రయారిటీ యివ్వాలి, సెకండ్ ఫేజ్‌లో వేటిని తీసుకోవాలని నిర్ణయించడం జరుగుతుంది. మార్చి 30కి కెనాల్స్‌ను క్లోజ్ చేస్తున్నాము. కొన్ని నాలుగు, అయిదు రోజులలో క్లోజ్ చేయవచ్చు. వారం రోజుల్లో కూర్చుని ఐడెంటిఫై చేసి ప్రయారిటీని ఫిక్సు అప్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. రామచంద్రరాజు ((ఉండి):— అధ్యక్షా, మంత్రిగారు యీ సంవత్సరం రూ. 21 కోట్లు బడ్జెట్‌లో శాంక్షన్ చేశారన్నారు. దీంట్లో, ప్రతి జిల్లాలో కూడా బకాయీలు ఎక్కువగా వున్నాయి. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి వున్నాయి. పశ్చిమ గోదావరి, నీటిపారుదల శాఖ మీటింగులో కూడా మేము కోరాము. అందువల్ల ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుచేతనంటే, మైనర్ డ్రైన్స్ విషయం చాలా యిబ్బందిగా వున్నది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేసిన పనులన్నీ వృధా అయ్యే పరిస్థితి వున్నది. అందుచేత, యీ సంవత్సరం జిల్లానుంచి వచ్చిన రెకమండేషన్స్ ప్రకారం, పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలకు 21 కోట్లు కాకుండా అదనంగా శాంక్షన్ చేస్తారా? పాత బకాయీలు పోనూ రూ. 21 కోట్లు శాంక్షన్‌చేస్తారా? మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):— అధ్యక్షా, మంత్రిగారు రూ. 21 కోట్లు యీ సంవత్సరంలో శాంక్షన్ చేశామన్నారు. ముఖ్యమంత్రిగారు మొన్న ఏలూరు సభలో రూ. 40 కోట్లు మైనర్ డ్రైన్స్‌కు యిస్తామని చెప్పారు. రామచంద్రరాజుగారు చెప్పినట్లు రూ. 21 కోట్లు ఏ మూలకూ సరిపోదు. తరువాత, సి.ఆర్.పి. నార్మ్స్

ప్రకారం టెండర్స్ పిలిస్తే అనుకున్న డ్రైన్స్, 100 నుంచి 50కి తగ్గిపోతాయి. సి.ఆర్.పి. నూటికి, నూటయాభై సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చింది. దానివల్ల డ్రైన్స్ తగ్గుతాయి. 260 కోట్లు ప్రపంచ బ్యాంకు డబ్బు వెచ్చించినా ఫలితం వుండదు. మురుగు కాలువలు ఇదివరకే కూలిపోతున్నాయి; మట్టి కూలిపోతన్నది. ఆ డ్రైన్స్‌కు పైసా మెయిన్‌టెనెన్సుకు ఇవ్వలేదు. నేను రుజువుచేస్తాను. చాలావరకు పాడైపోతున్నాయి. వరల్డు బ్యాంకు నిధులు 260 కోట్లు చేశారు. 100 ఏళ్లు వుంటాయని అన్నారు. కాని, యిప్పుడే పోతున్నాయి. మెయిన్‌టెనెన్సు ఏమైనా చేస్తున్నారా? 21 కోట్లు కాదు; ఏలూరు సభలో 40 కోట్లు యిస్తారని అన్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సపూర్):- అధ్యక్షా, మంత్రిగారు 21 కోట్లు డ్రైన్స్ కార్యక్రమాలకు యిస్తామన్నారు సంతోషం. నేను కోరేది ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్స్‌కు సబ్సిడీ క్రింద మనకు మొదటి దశలో రూ. 65 కోట్లు, రూ. 30 కోట్లు, సుమారు 100 సబ్సిడి యిచ్చింది. ఆ ఎమౌంట్ ఇంతవరకు ఖర్చు చేయలేదు. కనుక కనీసం ఆ డబ్బును యీ డ్రైన్స్‌కు ఉపయోగించడానికి నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ ఎం. పెదరత్తయ్య(ప్రత్తిపాడు):- యిప్పుడు జరిగిన డ్రైన్స్‌లో కొన్ని డ్రైన్స్ మీద యింతకు ముందు లిఫ్టు ఇరిగేషన్ వుంది. యివి దాదాపు, రెండు అడుగులు, మూడు అడుగులు ఎత్తుకావడం వల్ల లిఫ్టు ఇరిగేషన్ ఫెయిల్ అయినాయి. ఆల్‌మోస్ట్ ఆల్ డీప్‌గా వుంది. ఛేంజ్ చేయాలంటే చాలా ఇన్‌వెస్ట్‌మెంటు అవసరం అవుతుంది. దీని గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా? ఏమిచేస్తారు? డ్రైనేజ్ చేసే బండ్సు బాగా రేజ్‌చేయడం వల్ల డ్రైన్స్‌కు యివతల కాకుండా అవతల వైపు పొలాలు ఎక్కువ వుండడం వల్ల రైతులు అవస్థలు పడుతున్నారు; అవతల వైపు పోవాలంటే, చాలా ఇబ్బందిగా వున్నది. అలాంటి పరిస్థితులో తగిన గ్రాంటు ప్రొవైడ్ చేసి బ్రిడ్జెస్ ఏర్పాటుచేస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- గతంలో బకాయిలు వున్నాయని గౌరవ సభ్యులు 9.40 రాజుగారు అన్నారు. గతంలో బకాయిలు సమారుగా రూ. 7 కోట్లవరకు వున్నాయి. ఉ. ప్రస్తుతం ముఖ్యమంత్రిగారు ఈ రూ. 40 కోట్లు ఏవయినా మైనర్ మరియు రెవెన్యూ డ్రైన్స్ బాగుచేయాలనే ఉద్దేశ్యంతో పెట్టినవి. పాత బకాయిలకు దీనిలో ఏమీ సంబంధం పెట్టదలచుకోలేదు. అది వేరే చూడవలసి వున్నది. ఈ రూ. 40 కోట్లకు మాత్రం కన్నం పెట్టే అవకాశం లేదు. మెయిన్‌టెనెన్స్ అని మిత్రులు రామచంద్రరావుగారు చెప్పారు. వారు చెప్పినది వాస్తవమే. ఒకసారి మనం గట్లు వేసిన తరువాత వర్షం పడేసరికి గట్లు పూడి పోతాయి. కొంచెము నీరు కారిపోతుంది. తప్పనిసరిగా డ్రైనేజ్ సిస్టంకు కాలువలకు కానీ, బిల్డింగ్స్‌కు కానీ ఎలా పర్మనెంట్ మెయిన్‌టెనెన్స్ డివిజన్ వున్నదో ఆ ప్రకారంగా మెయిన్‌టెనెన్స్ వింగ్ తప్పనిసరిగా వుండవలసి వుంటుంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచన చేస్తుంది. ఒక గట్ల విషయం అనే కాదు రివేర్ మౌత్ దగ్గర కానీ, సముద్రం దగ్గర కానీ ముఖ్యమైన పాయింట్స్ దగ్గర అంటే ఎక్కువగా ఇసుకపేరుకుపోయే అవకాశం

వుంటుందో, సిల్ట్ పెరిగే అవకాశం వుంటుందో అక్కడ ఒక పర్మనెంట్ సెక్చార్ మెయిన్టె నెన్స్ వింగ్ పెట్టవలసిన అవసరం వుంటుంది. ఆలోచన చేస్తుంది. ఫెర్టిలైజర్స్ సబ్సిడీ అని సుబ్బారాయుడుగారు అన్నారు. ఆ సమాచారం నా దగ్గర లేదు. తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తాను. తరువాత లిఫ్ట్ ఇరిగేషన్ బ్యాంక్స్ రెయిజ్ చేయడం గురించి కొందరు సభ్యులు చెప్పారు. నా దగ్గర సమాచారం లేదు. సభ్యుల దగ్గర ఏమయినా సమాచారం వుంటే పాస్ఆన్‌చేస్తే, మంచిది. వీటన్నటి మీద ఒకసారి మనందరం కూర్చుని సంబంధిత ఇంజనీర్స్‌తో మాట్లాడిచేయడానికి అవకాశం వుంటే తప్పకుండా వాటిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేద్దాము. బ్రిడ్జెస్ గురించి మాత్రం ఇప్పుడు చేయడానికి అవకాశం లేదు. వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో చేసే కార్యక్రమాలు కాబట్టి మార్చితోటే అయిపోయినట్లు లెక్క. ఇదివరకు ఎక్కడయినా ముఖ్యమైన పాయింట్స్‌లో బ్రిడ్జెస్ కట్టా లంటే ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. డిజ్‌మాంటల్ చేసే చోట కానీ, న్యూ పాయింట్స్ కానీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ విషయానికి ఆస్కారం లేదని మనవిచేస్తున్నాను.

## పటాన్ చెరువు, ప్రతాప్ స్టీల్స్ మూసివేత

194—

*9476—(ఎం)— సర్వశ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట), సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), ఎన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల), జి. నర్సయ్య (ఎల్లందు):— కార్మికశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పటాన్‌చెరువు పారిశ్రామిక ప్రాంతంలోని ప్రతాప్ స్టీల్స్ 1993 మార్చి, జూన్ నెలల్లో చట్టవ్యతిరేకంగా మూసివేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) కేవలం ఒక కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని కార్మికులు కోరినప్పుడు అందుకు కక్ష సాధింపు చర్యగా యాజమాన్యం 1200 మంది శాశ్వత పనివారాలను, 400 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, దానిపై తీసుకున్న చర్య ఏమి?

కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ కె. లక్ష్మినారాయణ):— (అ) పటాన్ చెరువులోని ప్రతాప్ స్టీల్స్ కంపెనీ యాజమాన్యం వారు 4.5.93 తేదీన 50 మంది వర్కర్లను, 11.5.93 తేదీన 79 మంది వర్కర్లను పనినుండి తొలగించింది. వర్కర్లు 4.5.93 తేదీనుండి టూల్‌డౌన్ సమ్మె చేశారు. యాజమాన్యం వారు ప్రభుత్వం అనుమతి పొందకుండానే 5.6.93 తేదీన రెండు రోలింగ్ మిల్లులను చట్టవిరుద్ధంగా మూసివేసింది.

(ఆ) లేదండీ. ఆ ఫ్యాక్టరీలో మొత్తం 462 మంది రెగ్యులరు వర్కర్లు, 50 మంది కాంట్రాక్టు వర్కర్లు మాత్రమే పనిచేస్తున్నారు. వర్కర్లు కొత్త కాంట్రాక్టు

ఏర్చుకోవాలన్న డిమాండు ఏదీ చేయలేదు· రోలింగ్ మిల్లులను మూసివేయడం ాలంగా 162 మంది వర్కర్లకు పనిలేకుండా పోయిందని పేర్కొంటూ 15·6·93 తేదీన వర్కర్లను యాజమాన్యం తీసివేసింది·

(ఇ) లే ఆఫ్, సమ్మె, రెండు రోలింగ్ మిల్లుల మూసివేత వంటి అంశాలను పరిష్క చడానికి కార్మిక శాఖ అసిస్టెంటు కమీషనరు, జాయింట్ కమీషనరు, కమీషనరు ్యయిలలోను, ప్రభుత్వ స్థాయిలోను సమావేశాలు జరిగాయి· అయితే ఎట్టి ఫలితం ఏండా పోయింది· పరిశ్రమలో ఒక భాగం మూసివేయడానికి అనుమతించవలసిందని రుతూ పారిశ్రామిక వివాదాల చట్టంలోని 25-బి, విభాగం క్రింద యాజమాన్యం, 6·93 తేదీన చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం, 3·8·93 తేదీగల మహిళాభ్యుదయం, ఓసంక్షేమం, కార్మిక (కార్మిక-I) శాఖ ఆర్·టి·నెం· 1582 జి·ఓ· ద్వారా నిరాక ంచింది· ఆ జి·ఓ·ను సవాలుచేస్తూ యాజమాన్యం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నెం· 1189/93 రిట్‌పిటీషనును దాఖలుచేసింది· ప్రభుత్వ ఉత్తరువులను పాటించనందులకు యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయరాదని హైకోర్టు, డబ్ల్యు·పి·ఎం·పి·నెం·20851/93లో ·12·93 తేదీన ప్రభుత్వానికి ఆదేశాలను జారీచేసింది· యాజమాన్యం దాఖలుచేసిన రిట్ టీషన్లను 9·3·94 తేదీన హైకోర్టు పరిష్కరించింది· 3·8·93 తేదీన ప్రభుత్వం జారీ సిన ఉత్తరువులపై ప్రభుత్వానికి రివ్యూ పిటీషను దాఖలు చేసుకోవలసిందిగా హైకోర్టు, యాజమాన్యాన్ని ఆదేశించింది·

యాజమాన్యంవారు ప్రభుత్వానికి దాఖలుచేసిన రివ్యూ-పిటీషనుపై చర్చించేందుకు రుపక్షాల మధ్య 16·3·94 తేదీన ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయడమయింది·

శ్రీ ఎం· ఓంకార్:- అధ్యక్షా, ప్రభుత్వం కార్మికులకు సహాయం చేయాలే కానీ మేనేజ్‌మెంట్ దుశ్చర్యలను ఎల్లవే ప్రోత్సహించకూడదు· మంత్రిగారు ఇక్కడ ఇచ్చిన రిపోర్టు ఎలా వుందంటే మేనేజ్‌మెంట్ దుశ్చర్యలను పరోక్షంగా సమర్థించడం తప్ప మరేమి కాదు· ఇప్పుడు క్రొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని కార్మికులు కోరిన మూలంగా మిల్లును మూసి వేయడం జరిగింది· ఈ కీలకమైన సమస్యను కాదని అంటున్నారు· రెండు రోలింగ్ మిల్లులను ఎందుకు మూసివేయవలసి వచ్చింది? రెండు రోలింగ్ మిల్లులను మూసివేసిన తరువాత మరల మొత్తం ఫ్యాక్టరీని ఎందుకు మూసివేయవలసి వచ్చింది? మేనేజిమెంట్ తప్పు లేకుండా వారి మీద ప్రాసిక్యూషన్ చేయడానికి ప్రభుత్వానికి జి·ఒ· ఎందుకు జారీ చేయవలసి వచ్చింది? ఇవన్నీ చేసినప్పుడు మేనేజ్‌మెంట్‌ది పూర్తి తప్పు వున్నది· పైగా చాలా కాలం నుంచీ మూసి వేయబడి వుండడం మూలంగా కార్మికులు చెదిరి పోయారు· నిన్న 16వ తారీఖున సమావేశానికి రాకుండా పోవడానికి బహుశ కారణం అదే అయి వుంటుంది· ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని మొదట మిల్లును తెరపించి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించేందుకు హామీ ఇస్తారా?

శ్రీ కె. లక్ష్మీనారాయణ.– ప్రభుత్వం ఎల్‌టీ సృష్టించడానికి మేనేజిమెంట్ వారి తరఫున పనిచేస్తున్నదనేది శుద్ధ అబద్ధం. ఎందుకంటే మేనేజిమెంట్ తాలూకు ట్రేడ్ యూనియన్ నాయకులతో ఒకసారి ఓంకార్‌గారు మాట్లాడితే తెలుస్తుంది. ప్రభుత్వం ఈ రోజు ప్రకటించిన ప్రతి ఆర్డర్‌కు కూడా ట్రేడ్ యూనియన్‌కు ఫర్‌గానే ఇస్తున్నది. ఏ రోజు కూడా యాజమాన్యానికి సపోర్టు చేస్తూ ఒక ఆర్డర్ కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఆర్డర్ మీద మేనేజిమెంట్ కోర్టుకు వెళ్ళి స్టే తీసుకువచ్చిన పరిస్థితి. కానీ ఇప్పటికి నేను కార్మిక శాఖ మంత్రి అయిన తరువాత దగ్గర, దగ్గర 10 సార్లకు పైగా మీటింగ్ పెట్టి వున్నాను. రెండింటిని కలిపి మరల ఇంకో మీటింగ్ అరేంజ్ చేశాము. చిత్తశుద్ధితో సెటిల్ చేయాలనే ఆలోచన తప్ప ఇక వేరే ఆలోచన లేదు. ప్రభుత్వం నుంచి కానీ, లేకపోతే డిపార్ట్‌మెంట్ నుంచి కానీ ఈ రోజు వరకు కూడా కార్మికులకు ఫర్‌గా ఇచ్చిన సర్క్యులర్స్ లేకపోతే ఆర్డర్స్ వున్నాయే కానీ ఇక వేరే లేదు. కావాలంటే ట్రేడ్ యూనియన్ నాయకులను కలసి కనుక్కోండి. ప్రభుత్వపరంగా వారికి అందుతున్న సహాయం ఏమిటనేది వారితో మాట్లాడితే తెలుస్తుంది.

## జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై విగ్రహాలు

15.–

*4318– శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు–II).– రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా జాతీయ, రాష్ట్ర రహదారులలో విగ్రహాలను, స్థూపాలను పెద్దసంఖ్యలో నెలకొల్పుతున్న విషయం వాస్తవమేనా

(ఆ) వాటినన్నింటినీ ప్రభుత్వ అనుమతితోనే నెలకొల్పినారా; లేనిచో, అనుమతి లేకుండా నెలకొల్పిన విగ్రహాల, స్థూపాల సంఖ్య ఎంత?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. పురుషోత్తమరావు):– (అ) జాతీయ, రాష్ట్ర రహదారులపై విగ్రహాలను, స్థూపాలను నెలకొల్పడం జరిగింది. వాటిలో కొన్ని రాష్ట్ర రహదారులపై రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి.

(ఆ) అనుమతిలేకుండా జాతీయ రహదారులపై 55, రాష్ట్ర రహదారులపై 94 నెలకొల్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర రహదారులపైన రాజకీయ పక్షాలు తమ పార్టీలకు బలం వున్నా, లేకపోయినా పెద్ద, పెద్ద స్థూపాలను, విగ్రహాలను నెలకొల్పడం వలన ట్రాఫిక్‌కు ఆటంకం కలగడమే గాకుండా ప్రజలకు ఇబ్బంది

కలుగుతున్నది. మంత్రిగారి సమాధానంలో దాదాపు 92 స్థూపాలను అనుమతి లేకుండా కట్టడం జరిగిందన్నారు. వాటిని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? అలాగే నేను అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేసేదేమిటంటే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా స్థూపాలను, విగ్రహాలను రోడ్డు మధ్యలో పర్మిషన్ లేకుండా పెట్టే విధానాన్ని మార్చు కోవాలని కోరుతున్నాను. అనుమతి లేకుండా కట్టినవని పగులగొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ టి. పురుషోత్తమరావు:— తమరితో ఇప్పుడే మనవిచేసినట్లు జాతీయ రహదారిపై 9.50 55, రాష్ట్రరహదారిపై 94 విగ్రహాలు పెట్టడం జరిగింది. డిపార్టుమెంట్ పర్మిషన్ లేకుండా ఉ. పెట్టారు. దానిపైన సెంట్రల్ గవర్నమెంట్ నుంచి కూడా 1981లోనే ఒక సర్క్యులర్ ఇష్యూ చేశారు. దానిలో జాతీయ రహదారుల మీద కానీ రాష్ట్ర రహదారుల మీద కానీ ఈ విగ్రహాలు పెట్టడంవల్ల డ్రయివర్స్ కాన్‌సెన్‌ట్రేషన్ డైవర్టు అవుతుంది, అబ్‌స్ట్రక్టు అవుతుంది కాబట్టి విగ్రహాలు ఉండరాదనే మాటగా జరుగుతున్న మాట సత్యం దీనికి చట్టపరంగా రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారాలు తీసుకుని చేద్దామంటే, విగ్రహాలను తొలగించంలో గల ఇబ్బందులు మీకు తెలుసు. సెంటి మెంటల్‌గా, ఇతరత్రా ఇబ్బందులుంటాయి. ఇదొక అట్మాస్ఫియర్, అవేర్‌నెస్‌కు సంబంధించి నది. కనుక రాజకీయ పార్టీల నాయకులందరూ కూర్చుని ఎట్లా చెయ్యాలి, ఏ రకంగా చర్య తీసుకోవాలి అనేది ఆలోచించాలి కానీ ప్రభుత్వపరంగా చర్యతీసుకోవడం కష్టం. అయినప్పటికీ ఎక్కడయినా కంప్లయింట్స్ వస్తే, వాటిని తొలగించడానికి జిల్లా అధికారు లతో మాట్లాడుతున్నాము. రాష్ట్ర రోడ్స్ మీద 22 అబ్‌స్ట్రక్షన్స్ ఉన్నట్లు డిపార్టుమెంట్ నుంచి మాకు సమాచారం అందింది. వాటి విషయంలో ఏం చెయ్యాలన్నది ఆలోచిద్దాము.

## అనంతపురం జిల్లాలో అడవులకోసం ప్రత్యేకించిన భూమి

196—

*9264— శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):— అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువును నివారించడానికి అడవులకోసం ప్రత్యేకించిన భూమిఎంత;

(ఆ) సదరు భూమిలో చెట్లు మరియు ఇతర అటవీ సంపద ఉన్న భూమిఎంత;

(ఇ) వర్షపాతం చాలా తక్కువగా వున్న జిల్లా అటవీ భూములలో చెట్లను పెంచడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

అటవీశాఖామంత్రి (డా. పి. జగన్మోహన్‌రావు:— (అ) 1 లక్ష, 96 వేల, 912 హెక్టార్లండి.

(ఆ) 74 వేల, 986 హెక్టార్లు.

(ఇ) రిజర్వు అడవుల లోపల, రిజర్వు అడవుల వెలుపల కూడా ప్రభుత్వం చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంనుండి, జిల్లాలో సుమారు 40,457 హెక్టార్లలో వివిధ జాతులకు చెందిన పలురకాల మొక్కలను నాటడం జరిగింది. దీనికితోడు అదనంగా రోడ్లు, కాలువలకిరువైపుల చెట్లనునాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది. కిలోమీటర్ల పొడవున ఈ చెట్లను నాటడమయింది.

శ్రీమతి పి. శమంతకమణి:— మంత్రిగారు లక్ష హెక్టార్లకుపైగా అడవుల కోసం కేటాయించామన్నారు. కానీ వాస్తవానికి మా నియోజకవర్గంలోనే కొన్ని వేల ఎకరాల భూమి ఈ విధంగా కేటాయించినది నిరుపయోగంగా ముళ్ళు, తుప్పలతో, రాళ్ళతో ఉంది కానీ అటవీ శాఖకు సంబంధించిన చెట్లు ఏవీ లేవు. వ్యవసాయానికి యోగ్యమైన భూమిని పేద రైతులకు అటవీ శాఖ నుంచి మినహాయింపు చేసి కేటాయించే ఆలోచన ఉందా? ఆ అటవీ భూమిని నిరుద్యోగులైన యువకులకు నర్సరీలు పెంచడానికి అనుమతినిస్తారా? వేలాది ఎకరాలు ఉపయోగం లేకుండా ఉండడంవల్ల, పేద రైతులకు, నిరుద్యోగులకు ఉపయోగం లేకుండా పోతోంది కనుక అడుగుతున్నాను. సమాధానం చెప్పాలి.

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:— గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలా ఫారెస్టు ల్యాండ్ డ్రై ల్యాండ్‌గా ఉంది. దానికి ముఖ్యమైన కారణం అనంతపూర్ జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ. రైన్ షాడో జోన్‌లో ఉంది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ వారు కూడా చెప్పారు. అక్కడ సారవంతమైన భూమి లేయర్స్ ఉండవు. వారు అడిగింది సాధ్యం కాదు. ఒకసారి రిజర్వ్ ఫారెస్టుకి డిక్లేర్ చేస్తే, తిరిగి డీనోటిఫై చేసే పద్ధతి లేదు. సెంట్రల్ గవర్నమెంట్ మాత్రమే చెయ్యాలి. నర్సరీలు పెంచే అవకాశం గురించి అడిగారు. దానికోసం జాయింట్ ఫారెస్టు మేనేజిమెంట్ రూ. 353 కోట్లతో ముఖ్యమంత్రిగారి హయాంలోనే ప్రపంచబ్యాంకు నుంచి వచ్చింది. దానిలో తీసుకునే అవకాశముంది. తప్పకుండా వారి ప్రతిపాదన పరిశీలించే ప్రయత్నం చేస్తాము.

## ఓ.డి.ఎ. సహాయంతో మురికివాడల అభివృద్ధి

197—

*9477—(ఇ)— శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు—I):— పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఓ.డి.ఎ. పథకాల క్రింద పురపాలక సంఘ ప్రాంతాలలోని మురికివాడలను అభివృద్ధి చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, పట్టణ ప్రాంతాలను ఓ.డి.ఎ. పథకాల క్రింద చేర్చడానికి పాటించిన మార్గదర్శక సూత్రాలేవి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి) :– (అ) విశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాదు ఈ మూడు మునిసిపలు కార్పొరేషన్లలోని మురికివాడలను ఓ.డి.ఏ. పథకాల క్రింద అభివృద్ధిపరచడం జరుగుతున్నది.

(ఆ) పట్టణ ప్రాంతాలను ఓ.డి.ఏ. పథకాల క్రింద చేర్చడానికి ఈ క్రింది మార్గదర్శక సూత్రాలను అవలంబిస్తున్నారు. అవేవంటే :–

1. సామాజిక – ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం.
2. ఆరోగ్య పరిస్థితులు దయనీయంగా ఉండడం.
3. ఇళ్ళ పరిసరాలు నివాసయోగ్యంగా లేకుండా ఉండడం.
4. విద్యాప్రమాణాలు తక్కువస్థాయిలో ఉండడం.
5. పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉండడం.
6. అక్షరాస్యతా రేటు తక్కువగా ఉండడం.
7. పల్లపు ప్రాంతాలతో కూడి ఉండడం.

శ్రీ మహమ్మద్ జానీ:– మంత్రిగారు మార్గదర్శక సూత్రాలను చెప్పారు. వాటి ప్రకారం మన రాష్ట్రంలో అనేకమైన పట్టణాలు ఫుల్‌ఫిల్ చేస్తున్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు నగరాలలో కానీ పురాతనమైన పురపాలక చరిత్ర గల పట్టణాలలో ఎడ్యుకేషనల్‌గా బ్యాక్‌వర్డ్‌గా, పబ్లిక్ హెల్త్ విషయంగా బ్యాక్‌వర్డ్‌గా వుంది, దారిద్ర్య రేఖకు దిగువగా గల పట్టణాలు చాలా వున్నాయి. అందులో గుంటూరు ఒకటి. ఈ గైడ్ లైన్స్‌ను ఫుల్‌ఫిల్ చేస్తే వారి పరిధిలోకి వస్తున్న దానిలో క్రొత్త పట్టణాలను ఇంక్లూడ్ చేస్తారా? అందులో గుంటూరు ఉందా? హైదరాబాదులో ఓ.డి.ఎ. స్కీము తీసుకున్నారు. ఎన్ని కోట్లతో తీసుకున్నారు? వాటిలో ఏ ఏ స్కీములున్నాయి? పాత బస్తీలో మంత్రిగారు చెప్పిన గైడ్‌లైన్స్ ప్రకారమే వుంది. అక్కడ తీసుకున్న చర్యలేమిటి? తీసుకోకపోతే క్రొత్తగా తీసుకుంటారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– గుంటూరు పట్టణం విషయం అడిగారు. అది చాలా పురాతనమైన పట్టణం. అక్కడ స్లమ్స్ బాగా వున్నాయి. గైడ్‌లైన్స్ ప్రకారంగా తీసుకోవలసి ఉంటుందని అన్నారు. యు.కె. గ్రాంట్స్ ద్వారా ఖర్చు చేస్తున్నాము. ఒక కార్పొరేషన్ ఏరియాకు వారు శాంక్షన్ ఇచ్చారు. 16 పట్టణాలలో సెంట్రల్ గవర్నమెంట్‌కి ప్రపోజల్స్ ఇచ్చాము. వాటిలో గుంటూరు వుంది. వాటి విషయంలో వివరాలు పూర్తిగా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి రాలేదు. మరొక విషయం. పెనాల్టీస్ కలెక్ట్ చేస్తున్నాము. బిల్డింగ్స్ రూల్స్ డీవియేషన్‌లో, టాక్స్ కలెక్షన్స్‌లో కానీ పెనాల్టీస్ కలెక్ట్ చేస్తున్నాము. అదంతా ఓ.డి.ఎ. స్లమ్స్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చు చెయ్యాలని అనుకుంటున్నాము. అందులో గుంటూరు వస్తుంది. హైదరాబాదు పట్టణానికి 3వ ఫేజ్ క్రింద రూ. 42.75 కోట్లతో 300 స్లమ్స్‌ను ఐడెంటిఫై చెయ్యడం జరిగింది. 7 డివిజన్స్‌లో చేశాము. ప్రతి డివిజన్‌లో 300 స్లమ్స్‌ను ఐడెంటిఫై చేశాము. అంతకంటే ముందు మొత్తం 662 స్లమ్స్‌ను

రూ. 146 కోట్లతో ఫేజ్–Iలో స్లమ్స్ ఇంప్రూవ్‌మెంట్‌కు ఖర్చు చేశాము. అప్పుడు యు.కె. గ్రాంట్స్ లేవు. మునిసిపల్ గ్రాంట్‌తోనే చేశాము. డబ్బు ఇబ్బంది వచ్చింది. పూర్తి కాలేదు. ఫేజ్–IIలో 210 స్లమ్స్‌లో రూ. 15.57 కోట్లతో చేశాము. ఫేజ్–IIIలో రూ. 35.34 కోట్లతో 76,000 కుటుంబాల కోసం 300 స్లమ్స్‌లో ట్విన్ సిటీస్‌లో ఐడెంటిఫై చేశాము. అక్కడ కూడా పూర్తవుతుంది. 4 సంవత్సరాలలో ఇది విస్తరింపబడింది. అదనంగా డబ్బు మిగులుతుంది కనుక 33 స్లమ్స్‌లో విస్తరణ చెయ్యాలని కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేసి 33 స్లమ్స్‌ను ఫర్దర్‌గా ఐడెంటిఫై చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, సప్లమెంటరీ కాదు. ఇంకా నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారి సమాధానం ఇంకా పూర్తి కాలేదు. ఇంకా చెప్ప బోతున్నారు. మీరు కూర్చోండి.

శ్రీ మహమ్మద్ జానీ:– స్పెసిఫిక్‌గా ఓ.డి.ఏ. స్కీమ్స్ గురించి చెప్పలేదు. మీరు మా రెస్క్యూకి రావాలి సర్.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– నేను డీటెయిల్డ్‌గా ఆన్సర్ ఇచ్చాను. ఫర్దర్‌గా ఇంకా చెప్పవలసిన అవసరం లేదు.

## స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానాలు

9482–డి.– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), బి. వెంకటేశ్వరరావు (మధిర), సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), వి. నారాయణరావు (మునుగోడు), బి. చౌహాన్ (దేవరకొండ), కె. బిక్షం (బూర్గంపహాడు):– గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(ఎ) మహబూబ్‌నగర్ జిల్లా, బాలనగర్ మండలం, హామాజీపూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీ బుచ్చిరెడ్డిగారు 1951 సంవత్సరంలో భూదాన యజ్ఞ సమితికి 100 ఎకరాల భూమిని దానంగా ఇచ్చిన మాట నిజమేనా?

(బి) భూదాన యజ్ఞ సమితి వారు ఆ ప్రాంతంలోని 30 మంది భూములు లేని పేద హరిజనులకు, ఇతర బలహీనవర్గాలవారికి ఈ భూముల పట్టా ధ్రువపత్రాలను జారీచేసిన మాట కూడా నిజమేనా?

(సి) స్వర్గీయ అగయ్య కుమారుడైన శ్రీ అంజయ్య అనే వ్యక్తి స్థానిక మండల రెవిన్యూ అధికారితో కుమ్మక్కు అయి ఆ 30 మంది వ్యక్తులను వేధిస్తూ, ఆ భూమిని పునరుద్ధరించాలని క్లెయిమ్ చేసిన మాట కూడా నిజమేనా?

(డి) ప్రభుత్వం ఈ విషయంలో ఏదైనా విచారణను జరిపించిందా, అయితే, విచారణలో కనుగొన్న విషయాలు ఏమిటి?

రెవిన్యూ శాఖా మంత్రి (శ్రీ కె. రామిరెడ్డి):– (ఎ, బి) శ్రీ బుచ్చిరెడ్డిగారు భూదాన యజ్ఞ బోర్డుకు భూమిని దానం చేసినట్లు రెవిన్యూ శాఖ వద్ద ఎట్టి రికార్డు లేదు. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు వారు 6.6.1972 తేదీగల తమ ప్రొసీడింగ్‌ల ద్వారా హేమాజీపూర్ భూమిని మంజూరుచేశారు. భూదాన దస్తావేజులను రెవిన్యూ అధికారు లకు పంపమని పదేపదే కోరుతున్నప్పటికీ భూదాన యజ్ఞ బోర్డువారు వాటిని పంపలేదు. అందుచేత, మండల రెవిన్యూ అధికారి, భూదాన యజ్ఞ బోర్డు గ్రాంటు మేరుకు ఆంధ్ర ప్రదేశ్ భూదాన, గ్రామదాన చట్టం క్రింద రూపొందించిన నియమావళిలోని 11వ నియమం క్రింద పట్టా ధృవపత్రాలను జారీచేయలేదు. భూమిని భూదాన ఖరీజ్ ఖాతాగా మార్చడానికి కూడా వీలు పడలేదు. పట్టాదారు ఈ భూమిని దానం చేసిన విషయం నిరాకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు వారు కేటాయింపు లేఖలను మండల రెవిన్యూ అధికారికి 1987లోనే పంపింరా .

(సి, డి) అగయ్యగారి కుమారులు శ్రీ చిన్నయ్య, శ్రీ బాలయ్య, 1950, ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టంలోని 32 (1) విభాగం క్రింద 51.06 ఎకరాల భూమిని తమకు తిరిగి స్వాధీనం చేయవలసిందిగా 1987లో కోరారు. బాలానగర్ మండల రెవిన్యూ అధికారి నెం. ఎ/2710/86 కేసును విచారణ జరిపి ఆ భూములను వారికి తిరిగి స్వాధీనపరచవలసిందిగా 3.5.89 తేదీన ఉత్తరువు చేశారు. తమ భూములను తిరిగి స్వాధీనం చేసుకోరాదని కోరుతూ 12 మంది మంజూరుదారులు కలెక్టరు, రెవిన్యూ డివిజనలు అధికారి, మండల రెవిన్యూ అధికారిపై 7.3.1990 తేదీన రిట్ పిటిషను నెం. 2853/90 దాఖలు చేశారు. ఈ విషయం ఇంకా కోర్టు విచారణలో ఉంది. ఈ విషయంలో సవివరమైన విచారణ జరపవలసిందిగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు, మహబూబ్‌నగర్ రెవిన్యూ డివిజనలు అధికారిని ఆదేశించారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారికి మీద్వారా రెండు విషయాలు మనవిచేయాలి. తరువాత క్వశ్చన్ వేస్తాను. ఎందుకంటే ఎస్.ఎన్.క్యూ. కాబట్టి. భూదాన ఉద్యమానికి చదలు పట్టిస్తున్నారు. వినోభాభావే చనిపోయారు కాబట్టి అడిగే వాళ్ళు లేరనే అభిప్రాయానికి వచ్చినట్లు కనిపిస్తోంది. 1951లో బచ్చిరెడ్డి 100 ఎకరాల భూమిని వినోభాభావే భూదాన యజ్ఞ సమితికి దానం చేసారు. దానిని వారు ఒప్పుకోవడం లేదు. కాని ఆన్సర్‌లో ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు వారు 6.6.1972 తేదీ గల తమ ప్రొసీడింగుల ద్వారా హేమాజీపూర్ భూమిని మంజూరు చేశారు. అని హి హేజ్ గాన్ ఆన్

రికార్డ్స్. కాని భూదాన యజ్ఞ దస్తావేజులను రెవిన్యూ అధికారులకు పంపమని పదే పదే కోరినప్పటికీ భూదాన యజ్ఞ బోర్డు వారు వాటిని పంపలేదు. ఇప్పుడు కోపం అది. దే ఆర్ యాక్సెప్టెడ్. 1972లో భూదాన యజ్ఞ సమితి వాళ్ళు భూమిని పంపకం చేశారు. కాని వీరికి రికార్డులు పంపించలేదు. అందుకని వీరేమీ చేశారంటే ఎవరయితే టెనెంట్ ఒకాయన ఉండి 7.13 ఎకరాలు వారిద్వారా సంపాదించారో ఆ టెనెంట్‌ను ఓనర్‌గా డిక్లేర్ చేస్తున్నారు. ఇన్ వాట్ వే ఆగయ్య ఈజ్ కన్సరన్డ్? ఆగయ్య పట్టేదారా? ఆగయ్య 50 ఎకరాలు వెనుకకు ఇవ్వాలని ప్రొసీడింగ్స్ చేశారంటున్నారు. ఇది అధికారులు కుమ్మక్కయ్యి యజమానులతో లంచాలు తిని ఇట్లా చేస్తున్నారు. ఇన్ వాట్ వే ఆగయ్య యీజ్ కన్సరన్డ్? ఆగయ్య పట్టాదారయితే చూపెట్టండి. దీని ద్వారా పేద వారికి భూదాన యజ్ఞ సమితివారు 30 మంది పేద వారికి ఇచ్చిన దానిని బేదఖలు చేయడానికి ఇన్ వాట్ రైట్ దిస్ గవర్నమెంట్ హేజ్ గాట్? 1972లో ఇచ్చామని చెబుతున్నారు. అడ్వర్స్ పొసిషన్ వచ్చింది. 1987లో ఎట్లా ఇస్తారు? అందుకని సమ్‌థింగ్ ఫిషీ సర్. నేను మీద్వారా మంత్రిగారిని కోరేది విచారణకు ఆదేశించండి. హయ్యర్ ఎంక్వయిరీ చేయించండి. పేదవాళ్ళను కోర్టుల చుట్టూ తిప్పే పరిస్థితి ఏమిటి? అందులో బి.సి.లు. మాట మాట్లాడితే హరిజన గిరిజన భజనలు, బి.సి.ల భజనలు చేస్తున్నాము. కాని ఆచరణలో బి.సి.లకు, హరిజనులకు బేదఖలు చేయడానికి కావలసిన ఆర్డర్సు పాస్ చేస్తున్నాము. నేను మీద్వారా రెవిన్యూ మంత్రిగారిని కోరేది 30 మందికి రక్షణ కల్పించడానికి తక్షణమే చర్య తీసుకోండి. హ్యాయ్యర్ లెవెల్ ఎంక్వయిరీ చేయడానికి ఆలోచన చేస్తారా? అడ్వర్స్ పొజిషన్ వచ్చింది. దానిని తొలగించ డానికి ఎం.ఆర్.ఓ.కు అవకాశం లేదు. 1972–87 అంటే 15 ఏళ్ళు పైన ఉందని మీరే చెబుతున్నారు. ఇప్పుడు తిరిగి స్వాధీనం చేశారని మీరే అంటున్నారు. స్వాధీనం చేయడానికి ఎట్లా ఇస్తున్నారు? కోర్టు ద్వారా ఇచ్చారా? అందుకని మీ అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేసి భూదాన యజ్ఞ సమితి వాళ్ళు సరయిన రిప్లయి పంపలేదని కోప తాపంతో చేస్తున్నట్లు కనిపిస్తున్నది తప్ప రియల్ ఎంక్వయిరీ లేదు. ఆ పేద వాళ్ళకు అన్యాయం చేయవద్దు. హ్యాయ్యర్ లెవెల్లో ఎంక్వయిరీ చేయమని మీద్వారా మంత్రిగారిని కోరు తున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారు చాలా బాధతో చెబుతున్నారు. అది దృష్టిలోపెట్టుకుని చాలా విషయాలు నేను తెలుసుకున్నాను. దీనిలో లీగల్ కాంప్లికేషన్స్ ఉన్నాయి. అధ్యక్షా, మీకు కూడా బాగా తెలుసు. తెలంగాణాలో ఎప్పుడూ ప్రొటెక్టెడ్ టెనెన్సీ యాక్టు ప్రకారం వారి పొజిషన్ లేకున్నా కాని పొజిషన్ తీసుకువచ్చి పెట్టాలని ఉంది మన దగ్గర ఎవరూ కూడా ఇంటర్‌ఫియర్ కావడానికి వీలులేదు. అయినప్పటికీ 1951లో భూదాన కార్యక్రమం వినోభా భావే వచ్చినప్పుడు జరిగింది. ఆ గ్రామాలకు మా ఊరునుంచి కూడా వెళ్ళారు. 1951లో భూదానం చేసిన మాట వాస్తవమే. కాని అది గెజెట్ నోటిఫైచేసి భూదానంలో అప్పుడు రిజిస్టర్ అయి వున్న తరువాత మళ్ళీ వాళ్ళు ఏదయితే సర్టిఫికేట్ ఇస్తున్నారో ఆ పట్టా మనం తహసిల్దారు ద్వారా ఇవ్వవలసిన అవసరం ఎంతయినా ఉంది యాజ్ పర్ యాక్టు. అది ఏది కూడా చేయకుండా భూదానం వాళ్ళు ఏ సర్టిఫికేట్ ఇచ్చారో ఆ రిజిస్టర్ కూడా అడిగితే దొరకడం లేదు. అయినప్పటికీ నేను

డిక్లరేషన్ కూడా చేశారు. ఎవరయితే పట్టేదారు ఈరోజు ఇవ్వలేదని అంటున్నారో వారి కుమారులు ఎవరయితే ఉన్నారో వారు ఈ డిక్లరేషన్ ఇచ్చారు. ఆ డిక్లరేషన్‌లో కూడా 6 సర్వే నెంబర్లలో మూడు మాత్రమే ప్రొటెక్టెడ్ టినెంట్ వాళ్ళు వున్నారు. 6 సర్వే నెంబర్లలో కూడా డిక్లరేషన్‌లో రాయడం జరిగింది. ల్యాండ్ రీఫారమ్స్ సీలింగ్ విషయంలో. ఇది లాంగ్ పొసెషన్‌లో అడ్వర్స్ పొసెషన్‌లో ఉంది కనుక ఇది నాకు సంబంధం లేదని వదలి పెట్టడం జరిగింది. భూదానం ఇచ్చిన మాట కూడా అక్కడ మెన్షన్ చేయలేదు. అయినప్పటికి రికార్డులన్నీ వెరిఫై చేసిన తరువాత డిసీజ్డ్ ఏదయితే ప్రొటెక్టెడ్ టినెంట్ క్లెయిమ్ చేశాడో ఆగయ్య కుమారులు నా తండ్రి ప్రొటెక్టెడ్ టినెంట్ కనుక మేము వారసులం ఈ భూమి పొసెషన్ ఇవ్వవలసిందిగా అని చెప్పి 3 సర్వే నెంబర్లు 51 ఎకరాలలో అంత మేరకు వాళ్ళు కోరడం జరిగింది. అండర్ 32 ప్రొటెక్టెడ్ టినెంట్ యాక్టు ప్రకారం ఒకవేళ పొసెషన్ లేకున్నా కాని మనం పొసెషన్ రెస్టోర్ చేయాలని యాక్టులో ఉన్న మాట అందరికీ తెలుసు. దాని ప్రకారంగా ఎం.ఆర్.ఓ. ఈ పొసెషన్ ఇవ్వడం జరిగింది 51 ఎకరాల్లో. బెనిఫిషరీస్ కోర్టుకు పోయినందువల్ల కోర్టులో కేసు పెండింగ్ వుంది. ఇంటర్‌ఫియర్ కావడానికి లేదు. కాని నాగేశ్వరరావుగారికి మీద్వారా చెబుతున్నాను. ఈ ఎం.ఆర్.ఓ. ఏ డెసిషన్ ఇచ్చారో దానిపైన హైకోర్టులో ఉన్నటువంటి కేసు విత్‌డ్రా చేసుకుని, కలెక్టరు దగ్గరకు పోయి అపీల్ చేసుకుంటే తప్పక దానికి న్యాయం చేసే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, భూదానం అన్నది ఆనాడు నే కాల్మొక్కుతా, నీ బాంచను దొరా అన్న సాధారణ రైతు తుపాకీ పట్టుకుని సాయుధ పోరాటం చేస్తే ఈ చట్టం వచ్చింది. వినోభా భావేగారు పోరాటం అవసరం లేదు వాళ్ళంతా మేకిస్తామని చెప్పారుగాబట్టే ధర్మకర్తలు ముందుకు వచ్చి ఇస్తామన్నారు. పాపం ఆ ఇచ్చిన భూములు 10.10 ఉ. కూడా కొంత మంది నిజాయితీగా ఇస్తే మరి కొంత మంది రైతుల స్వాధీనంలో వున్న వాటిని లేకపోతే ప్రభుత్వం భూమిని, దానితోబాటు చవిటిపర్రలను దానం చేశారు. అది యథార్థమైన పరిస్థితి. ఇక్కడ మంత్రిగారు ఇచ్చిన జవాబులో 6.6.72న ప్రభుత్వం ఇవ్వలేదు, భూదాన యజ్ఞ సమితివారు ఇచ్చారు అన్నారు. 1987వ సంవత్సరం వరకు అంటే 15 సంవత్సరాలు ప్రభుత్వం కళ్ళు మూసుకున్నదా? భూస్వాములు అప్పటివరకు ఎందుకు క్లెయిమ్ చేయలేదు? ఆ తరువాత క్లెయిమ్ చేశారు కాబట్టి విచారించి 1987వ సంవత్సరంలో సాధించామని తీసుకోడానికి ప్రయత్నం చేశాము, కోర్టుకు వెళ్ళినందువలన మేము యివ్వలేకపోయాం అని మంత్రిగారు చెబుతున్నారు. సమాధానం చూస్తే పరస్పర విరుద్ధంగా వున్నది లేనిది వారికే అర్థం అవుతుంది. 'చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ కోసం' అన్నట్లు వున్నది. ఖచ్చితంగా ఈ పొలం 1951వ సంవత్సరంలో వాళ్ళు ఇస్తే 1972వ సంవత్సరంలో భూదాన యజ్ఞ సమితి వాళ్ళు ఇచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు వారు 6.6.72వ తేదీ గల ప్రొసీడింగ్స్ ద్వారా హేమాజిపూర్ భూమిని మంజూరు చేశారు. తరువాత ప్రభుత్వం దస్త్రావేజులను అడిగింది. ఎప్పుడు ఇచ్చారు? ఈ భూదానం నిరాకరిస్తున్నారు. అందువలన భూదాన యజ్ఞ బోర్డు వారు కేటాయింపుల లేఖను మండల్ రెవిన్యూ అధికారికి 1987వ సంవత్సరంలో పంపించారు. అంటే 1987వ సంవత్సరంకు 1972వ సంవత్సరంకు మధ్య ఎన్ని సంవత్సరాలు గ్యాప్ వున్నది?

ఈ గ్యాప్‌లో భూస్వాములు ఏమి చేశారు? ప్రభుత్వం అయితే కళ్ళు తెరవలేదనుకుంటే మరి భూస్వాములు కూడా కళ్ళు తెరవకుండా వున్నారా? అసలు విషయం అది కాదు. భూదానం ఇచ్చిన పొలాన్ని ఎప్పటికప్పుడు అధికారులు రికార్డు చేసుకోవాలి. పోనీ ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా ఈ 12 మంది మంజూరుదారుల స్వాధీనంలో ఎప్పటినుంచి వున్నది? 1972వ సంవత్సరం నుంచీ వున్నదా? 1972వ సంవత్సరం నుంచీ స్వాధీనం కలిగి వున్నారనేది ప్రభుత్వం స్పష్టంగా ఒప్పుకున్నది. 15 సంవత్సరాలబట్టి భూస్వాములు మాట్లాడలేదు. ఇప్పుడు భూమి విలువ పెరిగింది కాబట్టి ఆ రకమైన పద్ధతి తీసుకున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రభుత్వం సరైన విచారణ జరిపించి వాళ్ళకు రక్షణ కల్పించాలి. రాష్ట్రం మొత్తం మీద భూదాన యజ్ఞ సమితి వారికి దానం చేసిన భూములు ఇంకా పంచకుండా ఎన్ని ఎకరాలు వున్నాయి? సమాచారం వుంటే చెప్పండి. మరొక ప్రశ్న వేయను. రెవిన్యూ మంత్రిగారు తరోగా వుండి వుంటారనుకుంటున్నాను. ఇలాంటి పేచీలతో ఇంకా ఎన్ని ఎకరాలు ప్రభుత్వం దృష్టికి వచ్చినవి వున్నాయి. ఈ పొలాలను వాళ్ళకు నిలపడం కోసం అవసరమైన చర్యలుతీసుకుంటారా?

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, పెద్దలు వెంకటేశ్వరరావుగారు చెప్పారు. దీనిలో పరస్పర విరుద్ధం అన్న మాట పొరబాటు. వారు పెద్దలు, ఆ విధంగా చెప్పడం కూడా భావ్యం కాదు. నేను మొట్టమొదటే చెప్పాను. 1951వ సంవత్సరంలో భూదానం చేశారు. అది గజెట్ నోటిఫై చేయాలి. చేసిన తరువాత తహశీల్దారుకు పంపాలి. తరువాత ఏ ప్రొసీడింగ్స్ వున్నా కూడా, పట్టాలు యివ్వాలన్నా కానీ త్రూ తహసీల్దారు పోవాలి. ఇలాంటి ప్రొసీజర్ ఏదీ కూడా అడాప్ట్ చేయకుండా 1972వ సంవత్సరంలో డైరెక్ట్‌గా వారికి యివ్వడంతో ఈ పరిస్థితి ఉత్పన్నం అయింది. ఒకవేళ వారు సరైన ప్రొసీజర్‌ను అడాప్ట్ చేసుకొని వుంటే ప్రభుత్వం ఏదీ దాచుకోదు. ప్రభుత్వం నిద్ర పోవడం లేదు. ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు చర్యతీసుకున్నది. ఎప్పుడు ప్రభుత్వం దృష్టికి వస్తుందంటే - వారి వంశ కుమారులు వచ్చి ఇది మా ప్రొటెక్టెడ్ టెనెంట్ మాకు వీటి మీద అధికారం వున్నది, మమ్ముల్లను బలవంతంగా తొలగించారు, మా పొర్షన్‌ను రెస్టోర్ చేయమని మాకు ధరఖాస్తులు పెట్టినప్పుడు మా దృష్టికి వచ్చింది. అప్పుడు వెంటనే ఎం.ఆర్.ఓ. యాక్ట్ చేసి అండర్ 32 పి.టి. ఆక్ట్ క్రింద వారికి పొర్షన్ యివ్వడం జరిగింది. దానిమైన కలెక్టర్ అప్పీల్‌కు పోతే పరిష్కారం జరిగేది కానీ వారు అలా పోకుండా డైరెక్ట్‌గా హైకోర్టుకు పోవడం వలన జాప్యం జరిగింది. అందుకే పెద్దలు నాగేశ్వరరావు గారిని కోరాను. ఒకవేళ హైకోర్టు నుంచి విత్‌డ్రా చేసుకుని కలెక్టర్ దగ్గర చేసినప్పుడు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని చాలా క్లియర్‌గా చెప్పాను. దీనిలో ఎలాంటి పరస్పర విరుద్ధమైన జవాబు లేదు. చాలా కరెక్ట్‌గా వున్నది. మొట్టమొదట భూదాన యజ్ఞ వాళ్ళు సరైన పద్ధతిలో ప్రొసీడింగ్స్ చేయనందువలన ఈ ప్రశ్న ఉత్పన్నం అయింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు 1983వ సంవత్సరంలో 30 మందికి భూమి ఎలాట్ చేసినట్లు రెవిన్యూ మండల్ అధికారికి పంపించారు. బాలానగర్ మండల్ అధికారి పక్షపాత వైఖరి అనుసరించి సంపూర్ణంగా

విచారణ చేయకుండా మొత్తం ల్యాండ్ 100 ఎకరాలు ఆగషియ్య కుమారులు అనుభవించే హక్కు వున్నదని వ్రాసారు. ఆయనకు హక్కే లేదు. సర్టిఫికేట్ లేదు. అందుచేత కౌలుదారు కాదు. ఆయనకు ఎంత ల్యాండ్ వున్నదో అంత రక్షిత కౌలుదారుకు యిప్పించండి. మాకు అభ్యంతరం లేదు. కానీ మిగతా ల్యాండ్ భూదాన యజ్ఞ బోర్డు వారు 30 మందికి 60 ఎకరాలు కేటాయించారు. వారి ఆధీనంలో వున్నది. కాబట్టి విచారణ జరిగే వరకు వాళ్ళకు అనుభవించే హక్కు లేకుండా మంత్రిగారు ఆదేశాలు ఇస్తారా? భూదాన యజ్ఞ సమితి ద్వారా వచ్చే భూమిని కాపాడుకోవాలి. ఇప్పుడు నేను కోరేది 30 మందికి కౌలుదారీ భూమి 7 ఎకరాలు పోగా మిగిలినది భూదాన యజ్ఞ బోర్డు వారు మంజూరు చేసింది వాళ్ళకు యధావిధంగా వుండేందుకు ఆదేశాలు ఇస్తారా? హైకోర్టుకు వెళ్లిన వాళ్ళు హైకోర్టు నుంచి విత్‌డ్రా చేసుకుంటే పరిశీలిస్తాము అంటున్నారు. న్యాయం జరగకపోతే ఎవ్వరయినా హైకోర్టుకు వెడతారు. ప్రభుత్వం న్యాయం చేస్తే హైకోర్టుకు ఎందుకు వెడతారు? కాబట్టి ఈ వాదన సరైనది కాదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. కావాలంటే సర్వే నెంబర్లు చెబుతాను.

శ్రీ కె. రామిరెడ్డి:– పెద్దలు విఠల్‌రెడ్డిగారికి ప్రొటెక్టెడ్ టెనెంట్ అక్ట తెలుసు. హైకోర్టుకు పోవద్దని ఎవ్వరు అనడం లేదు. ఒక ప్రొసీజర్ వున్నది. నేను అనేది ఏమి టంటే ఎం.ఆర్.ఓ. అన్యాయం చేశారని ఫీల్ అయినప్పుడు కలెక్టర్ దగ్గరకు వెడితే న్యాయం జరిగేది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కలెక్టర్ దగ్గరకు వెళ్లారు. దయచేసి రిప్లయ్ చూడండి. 12 మంది మంజూరుదారులు కలెక్టరు, రెవిన్యూ డివిజనలు అధికారి, మండల రెవిన్యూ అధికార్లపై 7.3.1990 తేదీన రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ విషయం ఇంకా కోర్టు విచారణలో వుంది.

మిస్టర్ స్పీకర్:– రిట్ పిటీషన్ కోర్టులో దాఖలు చేశారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కాదు రివిజన్ పిటీషన్.

మిస్టర్ స్పీకర్:– హైకోర్టులో రిట్ పిటీషన్ వున్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కేసు హైకోర్టులో లేదండి. 10.20 ఉ.

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, ఇందులో ఏది దాచి పెట్టవలసింది లేదు.

మిస్టర్ స్పీకర్:– (శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డినుద్దేశించి) రిట్ పిటీషన్ హైకోర్టులోనే ఉంటుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కాదండీ రివిజన్ పిటీషన్ వేశారు.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు తెలంగాణా ప్రొటెక్టెడ్ టెనన్సీ యాక్టు గురించి వారికి బాగా తెలుసు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– 100 ఎకరాలు ఉన్నవారికి ఇచ్చే వీల్లేదు.

శ్రీ కె. రామిరెడ్డి:– వంద ఎకరాలు ఇక్కడ లేనే లేదు. 107 సర్వే నంబరులో 13 ఎకరాల 28 గుంటలు, 109 సర్వే నెంబరులో 18 ఎకరాల 39 గుంటలు, 112 సర్వే నంబరులో 21 ఎకరాల 22 గుంటలు మొత్తం 54 ఎకరాల 9 గుంటలు ఉంది. వంద ఎకరాల ప్రశ్నేలేదు. మిగతా ల్యాండ్‌లో బెనిఫిషరీస్ ఉంటే వారిని డిస్టర్బు చేయము. బెనిఫిషరీస్ ఉన్నారంటే.... ఖచ్చితంగా చెప్పవలసి వస్తే మళ్లీ ఎస్యూరెన్స్ క్రిందకు వస్తుంది.... నేను మూడు రోజుల క్రితమే ఆర్.డి.ఓ.ను ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసి, ఊర్లోకి పోయి డీటేల్డ్‌గా ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇవ్వమని చెప్పాం. కనుక ఒకవేళ బెనిఫిషరీస్ స్వాధీనంలో ఉంటే, వియ్ ఓంట్ డిస్టర్బ్ దెమ్.

Mr. Speaker:- You are answering when it is a matter of subjudice.

శ్రీ కె. రామిరెడ్డి:– సబ్–జ్యుడీష్ కాబట్టి నేను డిటేల్స్‌లోకి వెళ్లడం లేదు. They have gone only on the basis of the M.R.O.'s statement. ప్రొసెషన్ రెస్టోర్ చేశాకనే, దానిప్పైన వాళ్లు హైకోర్టుకు వెళ్లారు. I am not commenting about that. నేను కోరేది ఏమిటంటే, హైకోర్టులో ఉన్న రిట్ పిటీషన్‌ను విత్‌డ్రా చేసుకొని, కలెక్టరు దగ్గరకు వెళ్లితే, then we will interfere - we can do the justice. నాగేశ్వరరావుగారి తపన అర్థం చేసుకొన్నాను కాబట్టి ఒక అడ్వయిజ్ ఇచ్చాను. then it is left to him.

మిస్టర్ స్పీకర్:– మిగతా లాండ్ విషయంలో మీరు విచారణ చేయించండి. కోర్టులో రిట్ పిటీషన్ విచారణలో ఉంది కాబట్టి దాని విషయంలో మీ ఆర్గ్యుమెంట్ ఏమీ లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కాదండీ, 7 ఎకరాలు పోగా మిగతా భూమిలో ఉన్న వారిని డిస్టర్బ్ చేయరు కదా!

శ్రీ పి. నాగేశ్వరరావు:– మనం రోజూ చర్చించే విషయాల్లో చాల సబ్–జ్యుడీస్ ఉంటున్నాయండి. పెద్ద పెద్ద భూకామందుల, భూ ఆక్రమణదారుల గురించి మనం చర్చిస్తూనే ఉన్నామనండి. కాని దురదృష్టవశాత్తు ఈ పేద వాళ్ల భూమి గురించి

మాట్లాడేటప్పుడు సబ్–జ్యుడీష్ అంటున్నాం· 30 మంది పేదవాళ్ళు ఉన్నారు, 100 ఎకరాల భూమి ఉందని చెప్పాం· సర్వే నెంబర్లు కూడ చెబుతామండి·

మిస్టర్ స్పీకర్:– మీరు ఈ విషయం మీద మాట్లాడితే, కోర్టులో ఉన్న మ్యాటర్ మీద ఎఫెక్టు పడుతుంది·

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి:– ఏడు ఎకరాలను కౌలుదారికి పంచితే మాకు అభ్యంతరం లేదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మాకు ఉన్న సమాచారం ప్రకారం ఆగమయ్య కొడుకులు బాలయ్య మిగతా వారు 51 ఎకరాల క్రింద వున్నారు· మాకు తెలిసినమేరకు ఈ ఆగమయ్య అనే ఆయన బ్రతికి వున్న కాలంలో రక్షిత కౌలుదారుడు· రక్షిత కౌలుదారు క్రింద ఆయనకు 7 ఎకరాలు 13 గుంటలు ఇవ్వబడింది· సర్వే నెంబర్లు, 104, 109, 110, 107, 113 వీటి అన్నింటి ద్వారా 100 ఎకరాలను భూదాన యజ్ఞ సమితి వారు 30 మంది హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు ఇచ్చారు· ఇప్పుడు మీరు ఏదో 12 మంది గురించి ఎం·ఆర్·ఓ· అంటున్నారు· ఇంకా 18 మంది వున్నారు· సార్ మీరు నిజంగానే ఎంక్వయిరీ రికార్డు అంతా తెప్పించి చూస్తే, 100 ఎకరాల ఉంటుంది· అందులో 30 మంది ఆక్యుపెన్సీలో వున్నారు· నేను మంత్రిగారికి అడిగేది ఒకటే, వారు పేద వాళ్ళ గురించి సలహా చెప్పితే మంచిదే· వాళ్ళకు సహాయం చేయడానికి మాకు అభ్యంతరం లేదు· కాని 1987 వరకు వీళ్ళు ఏమి చేశారండీ? నిజంగానే భూమి మొత్తం రక్షిత కౌలుదారు క్రింద ఉంటే, 1950 టి ప్రకారంగాన్నైనా, లేదా 38–ఇ ప్రకారంగాన్నైనా చర్య తీసుకోకుండా, 1987 సంవత్సరం వరకు Are they sleeping 1987లో అప్లికేషన్లు పెడితే, మేము ఎం·ఆర్·ఓ· చేత ఎంక్వయిరీ చేయిస్తామని చెబుతారండీ? Somethingfishy Sir

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు ఎట్లా ఇస్తారు? సి· అండ్ డి· ఆన్సర్స్‌ను మీరు విడిచి పెట్టండి· ఏ· అండ్ బి· మీద అడగండి· మీరు కొద్దిగా తెలుగులో వున్న ఆన్సర్‌ను చూడండి· అందులో సబ్–జ్యుడీస్ అని వ్రాయలేదు కాని సి· అండ్ డి· మీద వున్న మ్యాటర్ మాత్రం సబ్–జ్యుడీసే· ఇప్పుడు వీటి గురించి చర్చిస్తే, పేపర్లో వచ్చి, కేసు వీక్ అవు తుంది· కాబట్టి, ఏ· అండ్ బి· మీద డిస్కస్ చేయాలి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– బూర్గుల నరసింగరావు వ్రాసిన లెటర్ మీకు పంపిస్తాను· He is an intellectual Sir. మీకు కూడ తెలుసు· వారికి (శ్రీ కె· రామిరెడ్డికి) కూడ తెలుసు· మాకన్న ముందు వారు చదువుకొన్నారండి·

మిస్టర్ స్పీకర్:– 1950, 51 టెనన్సీ యాక్టు క్రింద వారు ఎంక్వయిరీ జరిపిస్తున్నారు· అది జరుగుతుంది· You cannot answer for C and D also because it is a matter of sub-judice.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇంకా 18 మంది బెనిఫిషరీస్ ఉన్నారండి. వాళ్ళకు సంబంధించి ఏమి చెబుతారండీ? ఇంకా 50 ఎకరాలు ఉందని మేము చెబుతున్నాం. దయచేసి ఎంక్వయిరీ జరిపించండి.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఇందాకే తమకు మనవిచేసాను.... regarding that P.T., which is pending in the High Court, I am not speaking about that. మిగతాది ఏది అయితే ఉందో, అక్కడ వున్న బెనిఫిషరీస్ 30 సంవత్సరాల నుండి పొసెషన్‌లో వున్నట్లు కలెక్టరు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను ఫాలో అయ్యానండీ. 18 మంది బెనిఫిషరీస్ గురించి సీనియర్ ఆఫీసర్లచేత ఎంక్వయిరీ జరిపిస్తే I have no objection about itకాబట్టి మిగతా సి. అండ్ డి. ఆన్సర్స్ విషయంలో పేద వాళ్ళకు రావలసిన దాంట్లో డిస్కస్ చేసి కేసును వీక్ చేయకూడదు. తెలంగాణా వాళ్ళకు 1950 టినన్సీ యాక్ట్ తెలియనిది కాదు. వారసత్వంకు సంబంధించిన ఫ్యాక్ట్స్ టినన్సీ మీద పడ్డాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- టినన్సీ యాక్ట్ ప్రకారం వరుసగా 15, 16 ఏళ్ళు స్వాధీనంలో ఉండి, రక్షిత కౌలుదారు సర్టిఫికేటు లేకపోయినప్పటికీ, వారికి భూమి ఇవ్వడానికి టినన్సీ యాక్ట్‌కు తరువాత ఆర్డినెన్సు ఇస్యూ అయింది. ఈ విషయంలో నాకు తెలియనిది లేదు. లక్షల ఎకరాల కొద్దీ టినన్సీ యాక్ట్ క్రింద ఇప్పించాం. అగమయ్యకు సుమారు ఏడు ఎకరాలు దొరికింది మాకు అభ్యంతరం లేదు ఏడు ఎకరాలు పోగా, మిగతా వారికి కబ్జా ఇప్పించండి. మిగతా ల్యాండ్, భూదాన యజ్ఞ బోర్డు వారిచే నిర్ణయించబడిన 30 మందికి ఇచ్చారు. వారిని మీరు "బేదఖల్" చేయకుండా మీరు ఆదేశాలు ఇస్తారా? లేదా? సంపూర్ణ విచారణ జరిగేవరకు మీరు వారిని "బేదఖల్" చేయకుండా ఆదేశాలివ్వండి. విచారణ చేయించండి. రక్షిత కౌలుదారుకు మీరు హక్కులు బరాబర్ ఇప్పించండి. మాకు అభ్యంతరం లేదు. కాని ఇప్పుడు వాళ్ళను బేదఖల్ చేయకుండా ఆదేశాలిస్తారా, లేదా?

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. లిటిగేషన్‌లో వున్న భూమి తప్ప, మిగతా భూమిలో కబ్జాలో ఉన్న వారిని మేము డిస్టర్బు చేయం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తెలంగాణా కౌలుదారీ చట్టం ప్రకారం 30 మందికి ఇచ్చాం అంటున్నారు. 1950 జూన్ 10వ తేదీ నాటికి ఎవరయితే భూస్వాములు భూమిని ఖబ్జా కలిగి వున్నారో స్యూ మోటోగా వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించమని టినన్సీ యాక్ట్ ప్రకారం చెప్పబడింది. అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే, నేను ఇందాకే తమకు మనవిచేశాను.... రైతుల స్వాధీనంలో ఉన్నటువంటి భూమిని తమరు కొన్నిచోట్ల స్వాధీనం చేసుకోలేక.... స్వాధీనం చేసే ప్రయత్నం చేసి కూడ ఎటు తిరిగి గాలికి పోయే పెండి కృష్ణార్పణం కాబట్టి, పెద్ద మనిషి వచ్చాడు కాబట్టి ఇచ్చారు. నాకు ఉన్న సమాచారం

ప్రకారం 1951 సంవత్సరం నుండే ఆ భూమిపైన వీరు ఖబ్జా కలిగి వున్నారు. 1950 తరువాత రైతులందరి కోరికపైన, ఒకవేళ రక్షిత కౌలుదార్లుగా నమోదు కాకపోయి నట్లయితే, ఆ విధంగా నమోదు చేసుకోవడానికి 1952 జూన్ 10వ తేదీ వరకు వారికి అవకాశం ఇచ్చారు. ఈ భూమిని వీళ్ళు అనుభవిస్తూ ఉంటే, 6.6.1972వ తేదీన భూదాన సమితికి ఇవ్వబడింది. అంతకుముందు ఇచ్చారు. భూదాన సమితి వాళ్ళు దీనికి హక్కు కూడ కల్పించారు. నేను రెవిన్యూ యాక్ట్ 1957 క్రిందకు పోవడం లేదు. 1952 జూన్ 10వ తేదీ తరువాత, తెలంగాణా కౌలుదారీ చట్టం ఉంది. దాని ప్రకారం వారందరూ రక్షిత కౌలుదారుల క్రింద వస్తారు. తమకు తెలియనిది కాదు. ప్రభుత్వం 1958లో 38–ఇ ప్రకటించిన తరువాత ఒకవేళ కౌలుదారులు అయి ఉంటే, దానికి ప్రభుత్వం నుండి పర్మిషన్ తీసుకోవాలి. అతనికే ఆ పొలం ఇవ్వాలి. ఇన్ని హక్కులు వున్నాయి. నేను ఇందాక మనవి చేసింది ఏమిటంటే, 1951 నుండే ఈ భూములను వారు స్వాధీనం కలిగివున్నారు. ఆ భూమిని ఆయన భూదాన యజ్ఞం క్రింద ఇచ్చారు. దానిని దృష్టిలో వుంచుకొని వాళ్ళు 10.30 చేశారు. దయచేసి దీనిని విచారించండి. ఇది కౌలుదారీ యాక్టు క్రిందకు వస్తుంది. 30 ఉ. మంది పేదవాళ్ళ నోటిలో దుమ్ము కొట్టవద్దు. ప్రభుత్వం విచారించి దీనిపై సరైన న్యాయం కలిగించాలని, ఒక ఎంక్వయిరీ కమిటీ వేయించాలని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్:– భూదాన ఉద్యమం ఏ సంవత్సరంలో మొదలైంది?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– 1951లో వచ్చింది కదా అధ్యక్షా. 1950లో తెలంగాణాలో ఈ కౌలుదారీ చట్టం వచ్చింది.

మిస్టర్ స్పీకర్:– 1950–51 లో ప్రొటెక్టెడ్ టెనన్సీ యాక్టు అమలులో పెట్టారు. 1950 నాటికి ఎవరి పేరైతే వుందో వారు ఖబ్జా చేసుకోవచ్చునన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అవునండి. చేసుకోకపోతే రైతులు ఆందోళన చేస్తే 1952 వరకూ చేసుకోవచ్చునని ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:– మీరు ఎంక్వయిరీ గురించి అడగండి. కాని రెండవ అంశం మీద కాదు. ఎందుకంటే, 15 – 16 సంవత్సరాల పొసెషన్ క్రింద వున్నది టెనన్సీ యాక్టు క్రిందకు రాదు. అప్పటికి అది అమలుకాలేదు. వారసత్వంలో పేరు మార్పిడి కూడా అమలు లోకి రాలేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను చెప్పేది 1972 సంవత్సరం నుంచి అని కాదు. 1951 నుండి వారి స్వాధీనంలో వుంది అని.

మిస్టర్ స్పీకర్:– టెనన్సీలో వున్న వాడు దానం చెయ్యవచ్చా? చేస్తే కలెక్టరు కాన్సిల్ చేస్తాడు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- పట్టేదారు అట్లా యిచ్చాడండి. కరీంనగర్, వరంగల్లు, నల్గొండ జిల్లాలలో కౌలుదారీ యాక్టు వచ్చేక, భూదాన యజ్ఞం చేస్తే దానికోసం అనేక కేసులు పెట్టబడినాయి. తమకు తెలుసు. ఎందుకు ఇచ్చారూ అంటే దానిని ఏదో విధంగా వదల్చుకుని, పుణ్యం పురుషార్థం రెండూ దక్కాలని, భూస్వాములు ట్రిక్కులు ఉపయోగించారు.

శ్రీ కె. రామిరెడ్డి:- మూడు సంవత్సరాలుగా కరెంటు ఛార్జీలు చెల్లించకపోతే నోటీసు యివ్వడం, మళ్లీ రెవ్యూ్యర్ చేయడం, యివన్నీ పి.టి.లో ఎంత పకడ్బందీగా వుందో మీకు తెలుసు. కొంత ప్రాక్టికల్‌గా చెబుతాను. 1950 నాటికి ఎవరి పొసెషన్‌లో వుందో ఆ పేరు నమోదు చేస్తే ఖరారు అయిపోతుంది. అయినా వెంకటేశ్వరరావుగారు అన్నట్లు 1953లో పొసెషన్‌లో ఎవరున్నారూ అంటే మన పి.టి. రిజిస్టరు ప్రకారం పేర్లు చూసి వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. పైగా ఈ భూదానం క్రింద యిచ్చిన భూమిని గెజెట్ నోటిఫికేషన్ చేసుకుని, వాళ్ల పొసెషన్ తాసిల్దారుకు చెప్పాలి. అది వాళ్లు చేయలేదు. 1972లో మాత్రమే పట్టాలు యివ్వడం జరిగింది కానీ, తాసిల్దారు యివ్వాలన్న నిబంధన వాళ్లు అమలుచేయలేదు. అందువల్ల ఈ పొరబాటు జరిగింది. వాళ్లను యిప్పుడు డిస్‌పొజిషను చేయాలని, తీసివేయాలని కాదు. ఇంతకాలం ఏం చేశారు., పండుకున్నారా అని అడిగారు, అది సరైన ప్రశ్న కాదు. పి.టి. గాని ఒకవేళ పొసెషన్ లోంచి డిస్‌పోస్ చేస్తే ఎన్ని సంవత్సరాలైనా కూడా మళ్లీ పొసెషన్ యిప్పించాలని ఒక జడ్జిమెంటు వుంది. వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని, ఎవరికి ఎప్పుడు భూమి సంక్రమించిందో, గత 30-35 ఏళ్లుగా ఎవరి పొసెషన్‌లో వుందో వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వుంది. యాక్టు ప్రకారమే పోవాల్సి వుంది. ఎంక్వయిరీ వేయిస్తాం. ఆ మేరకు ఎంత వరకూ లాభం జరపడానికి వీలుంటుందో చూస్తాం. ప్రొసీజర్ ప్రకారం న్యాయం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ రోజు రాష్ట్రంలో వేలాది ఎకరాలు భూస్వాములు ఖబ్జాలో పెట్టుకున్నారు. నా నియోజకవర్గం బీబీనగర్ మండలంలో రంగాపురం గ్రామంలో సుమారు 500 ఎకరాలు నార్నె రంగారావు 'నార్నె ఎస్టేట్సు' పేరిట ప్లాట్లు చేసి అమ్ముక తున్నాడని రెండు సంవత్సరాల క్రితం పిటిషను కూడా ఇచ్చాను. గత రెండు సంవత్సరాల నుంచి యాక్షను ఏమీ తీసుకోలేదు. 500 ఎకరాలు ఖబ్జా చేసి ప్లాట్లు చేస్తున్నాడు. నిర్మాణాలు జరుగుతున్నాయి. గతంలో రెండు సార్లు రిక్వెస్టు చేసాను. చర్యతీసుకోకుండా, నెలకొకసారి ఆ భూమిలో కట్టిన గెస్టు హౌసులో ఒక్కొక్కమంత్రి వెళ్లి వుంటున్నారు. అందువల్ల అధికారులు ఏం చెయ్యలేకపోతున్నారు. దాని మీద ఏం చర్య తీసుకుంటున్నారో చెప్పండి. నేను పిటిషను యిచ్చాను. కమిటీకి పంపించారు. అక్కడి కనస్ట్రక్షన్సు ఆపాలి. హైదరాబాదుకు సమీపంలో యిది జరుగుతోంది.

శ్రీ కె. రామిరెడ్డి:- ఎంక్వయిరీకి ఈ రోజే ఆదేశిస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు సమాధానం ఇస్తూ చెప్పారు, భూదానం చేసినట్లు పత్రాల సమాచారం వుందని. దానిని ప్రొటెక్టు చేయాల్సిన అవసరం వుంది. గత 18 సంవత్సరాలుగా ఏమి చర్యతీసుకోలేదు. సరైన ప్రొసీజరు ఎడాప్టు చేయకపోవడం వల్ల అన్యాయం జరిగిందని మంత్రిగారు చెప్పారు. వారు కోర్టుకు వెళ్లారంటున్నారు. కోర్టుకు వెళ్లిన 7 ఎకరాలు పోగా మిగిలిన భూమినైనా పేదలకు దక్కేలా చేయడానికి రెవిన్యూ మంత్రిగారు చర్యతీసుకుంటారా?

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, మిత్రులు చినమల్లయ్యగారు చెప్పినట్లు అది 7 ఎకరాలు కాదు. పి.టి.కి సంబంధించినంతవరకు ఎం.ఆర్.ఓ. ఎంతవరకూ జడ్జిమెంటు యివ్వాడో అంతవరకూ వాళ్లు ఫైలు చేశారు. అది 7 ఎకరాలు కాదు. ప్రొసీజరు ప్రకారం మా కష్టడీకి వస్తే తప్ప మేము దానిని ప్రొటెక్టు చేయలేము. భూదానోద్యమంలో వినోభాభావేగారు వచ్చినప్పుడు మేమూ ఇచ్చాం. అలా దానం యిచ్చినపుడు వాళ్లు నోట్ చేసుకొని, గెజిట్ నోటిఫైచేసి, తరువాత తాసిల్దారుకు చెప్పడం జరిగింది. అప్పుడే మా కస్టడీలోకి వస్తుంది. నోటిఫై వారు చేయలేదు. అస్సైన్ చేసినపుడు కూడా ఇన్ఫామ్ చేయలేదు. ఇన్ఫర్మేషన్ను లేకుండా 1972లో వాళ్లు ఎస్సైన్ సర్టిఫికెట్ యివ్వడం జరిగింది. తాసిల్దారుకు నోటీసు లేకుండా ఆయన ఆ భూమిని ఎలా ప్రొటెక్టు చేస్తాడు? దానికొక ప్రొసీజరు వుంది. ఆ ప్రొసీజరు అడాప్టు చేస్తేనే అది మా కస్టడీకి వస్తుంది. అలా రానిపక్షంలో మేము బాధ్యత తీసుకోలేము. ఏ పరిస్థితి అయినప్పటికీ ఆ ల్యాండు తప్పక సరైన వారికి పోవడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

## ANNOUNCEMENT

re: Arrest of Sri M.B. Chowhan. 10.40 ఉ.

Mr. Speaker:- I am to announce to the House that Sri M.B. Chowhan, M.L.A. was arrested at 10.30 a.m. on 17.3.1994 before the Mandal Revenue Office, Devarakonda under Section 151 Cr.P.C. and was released at 5.00 p.m. on the same day.

## సభా కార్యక్రమము

శ్రీమతి డి. నాగావళి (టెక్కలి):- అధ్యక్షా, నా కానిస్ట్యుయెన్సీకి సంబంధించిన భావనపాడు ఫిషింగ్ హార్బర్ గురించి ఇంతకుముందు కూడా నేను పిటీషన్ రూపంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఎర్రన్నాయుడు కూడా ఇచ్చారు. ఎన్నో నోటీసులు ఇచ్చాము. ఎన్ని ఇచ్చినా వర్క్ కంప్లీట్ కాకుండా వర్క్ మిగిలిపోయింది. దయచేసి ఫిషరీస్ మంత్రిగారు ఈ సెషన్ లోపల ఒక ప్రకటన చేస్తే చాలా బాగుంటుంది. అక్కడి ప్రజలు చాలా ఆందోళనగా ఉన్నారు. దీనికి సుమారు 4 కోట్లు ఖర్చుపెట్టి....

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- సార్, వారు నోట్ చేసుకోవడం లేదు.

శ్రీమతి డి. నాగావళి:- ఇంత ఇంపార్టెంట్ ఇస్యూ కూడా పట్టించుకోవడంలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, లేడీ మెంబర్ రెయిజ్ చేశారు. I request the Government to follow it carefully.

Mr. Speaker:- Thanks. You have not asked only Lady Minister should note it.

Sri K. Vidyadhara Rao:- I have not said that. Some attention should be paid to Lady Members who rarely get up.

మిస్టర్ స్పీకర్:- లేడీ మెంబర్ రెయిజ్ చేసినదానికి లేడీ మినిస్టర్నే చేయాలనలేదు. సంతోషం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, జీరో అవర్ తీసుకున్నప్పుడు అందరు మంత్రులు ఉంటే బాగుంటుంది. ఏ శాఖకు సంబంధించిన విషయం ఆ మంత్రి నోట్ చేసుకొని చెప్పడానికి వీలుంటుంది.

శ్రీమతి డి. నాగావళి:- 1979లో ఇప్పటి మన ముఖ్యమంత్రిగారయిన కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు కేంద్ర నౌకాయాన మంత్రిగా వున్నప్పుడు ఈ హార్బర్కు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఇప్పటికే 14 సంవత్సరాలు అయింది. గత 6 ఏండ్ల నుండి 4 కోట్లు ఖర్చుపెట్టి పూర్తి కాకుండా ఉంది. ఇప్పటివరకు రెండుసార్లు నిపుణుల కమిటీ వేశారు. ఫిషరీస్ కమీషనర్ ఎచ్చారు. మా జిల్లా ఇన్చార్జ్ మంత్రి పి. జనార్ధనరెడ్డిగారిని తీసుకు వెళ్ళి చూపించడం జరిగింది. సుమారు 1 కోటి రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఖర్చుపెడితే మళ్ళీ ఫంక్షన్లోకి లేవచ్చు. దీని గురించి గవర్నమెంట్ వద్ద రిపోర్టులు ఉన్నప్పటికీ ఇంత వరకు ఎటువంటి చర్యతీసుకోకుండా ఉదాసీనంగా ఉంది. ఈ నిపుణుల కమిటీ రిపోర్టు వచ్చి కూడా రెండు సంవత్సరాలయింది. ఇప్పటివరకు కేటాయింపు విషయం గానీ, ప్రకటన గానీ, మా జిల్లా మంత్రులు గానీ, ఆ శాఖకు సంబంధించిన మంత్రిగానీ, ముఖ్య మంత్రిగారు కానీ మా జిల్లాకు వచ్చినప్పుడు ఎటువంటి ప్రకటన చేయలేదు. సుమారు 1 కోటి రూపాయలతో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. 5 వేల మంది మత్స్య కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీనికి ఇంకా కమర్షియల్ కాంప్లెక్స్ ఎక్స్టెన్షన్ చేస్తామని అప్పుడు హామీ ఇవ్వడం కూడా జరిగింది. దానిమీద కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడు అక్కడవున్న మత్స్య కార్మికులు ఒక సాధన కమిటీగా ఏర్పాటయి ఈ నెల 26 నుండి పోరాటం చేయాలని ఉద్యమం లేవదీస్తామని నోటీసు ఇచ్చారు. మాకందరికీ చెప్పారు. ఈ విషయమ్మై ప్రజా ప్రతినిధులమయిన మాకందరికీ ఆందోళన వుంది. మేము

కూడా దానికి సపోర్ట్ చేయవలసిన పరిస్థితి ఉంది· ఈ విషయం మీరు గమనించాలని మనవిచేస్తున్నాను· ఈ పోరాటంలో ఏమయినా జరగరాని విషయం జరిగితే ఈ ప్రభుత్వమే దానికి బాధ్యతవహించవలసి ఉంటుందని తమద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను· ఈ సెషన్ లోపల ఏమయినా ప్రకటన చేయాలని తమద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, సంబంధిత మంత్రివున్నారు· The concerned Minister is here. She has made a valid point. The Chief Minister has laid the foundation stone. 4 కోట్లు ఖర్చుపెట్టారు· 1 కోటి కోసం మూల పెట్టుకొని కూర్చున్నారు· దీనివలన 5 వేల మంది మత్స్య కార్మికులు బ్రతుకుతారు·

మల్లాడి స్వామి:– నేను నోట్ చేసుకున్నాను· దానికి రిప్లయి తరువాత ఇస్తాను·

మిస్టర్ స్పీకర్:– ఇది జీరో అవర్· ఇమ్మీడియట్‌గా ఆయన రిప్లయి ఎట్లా యిస్తారు?

డి· నాగావళి:– ఎర్రన్నాయుడుగారు కూడా ఈ విషయమ్మె వ్రాశారు· దానికి సంబంధించిన విషయం మీవద్ద వుంది· దీనిమీద మీరు ప్రకటన చేయాలి·

మిస్టర్ స్పీకర్:– మినిస్టరుగారూ, తరువాత దాన్ని ప్రొసెస్‌చేసి సమాధానం చెప్పండి· ఇమ్మీడియట్‌గా పంపండి·

శ్రీ మల్లాడి స్వామి:– ఎర్రన్నాయుడుగారు కట్ మోషన్‌లో వ్రాసి ఇచ్చారు· అన్ని విషయాలూ డిమాండ్‌లో నేను మాట్లాడుతాను·

శ్రీ జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించిన విషయం· నల్గొండ జిల్లా యాదగిరి గుట్ట ప్రసిద్ధమయిన పుణ్యక్షేత్రం· ఇక్కడకు తిరుపతన్న అనే కొత్త ఎస్·ఐ· వచ్చాడు· ఇతను కేవలం రౌడీలతో, గుండాలతో రాజ్యం చేస్తున్నాడు· తిరుపతన్న అనుసరించే గుండాయిజం, రౌడీయిజంకు అక్కడి సి·పి·ఐ· జిల్లా కార్యవర్గ సభ్యుడు గోదా శ్రీరాములు వ్యతిరేకంగా ప్రయత్నం చేస్తే ఆయనను దెబ్బలు కొట్టి ఆయన కార్యకర్త బాల నరసయ్య యాదగిరి గుట్ట మండల్ అంబేద్కర్ సొస్యైటీ ఉపాధ్యక్షుడిగా వున్న ఎస్·సి· బాల నరసయ్యను అరెస్టు చేసి మల మూత్రాలు బట్టలలో విసర్జించుకొనే విధంగా దెబ్బలు కొట్టినాడు· 24·12·93న ఇతనిని కొట్టారు· ఆ తరువాత 24·2·94న వెంకటేష్ అనే గౌడ్ అబ్బాయి రోడ్డు వెంట పోతుంటే అనవసరంగా పట్టుకువచ్చి దెబ్బలు కొడుతుంటే పళ్లు విరిగిపోయి రక్తపాతం అయినాడు· ఎస్·సి·లు ఇద్దరు తగాదా పెట్టుకొని న్యాయం చేయమని పోలీసుస్టేషన్‌కు వస్తే ఇద్దరు ఎస్·సి·లను దెబ్బలు కొడితే వారు మూత్రం చేసుకొంటే ఒకరి మూత్రం ఒకరితో

త్యాగించాడు. ప్రతివారిపైన ఈ తిరుపతన్న గుండాయిజం చెలాయిస్తున్నాడు. యాదగిరి గుట్టలో వ్యభిచారం నడుపుతున్నాడు. క్లబ్బులు నడుపుతున్నాడు. యాదగిరిగుట్ట వద్ద దొంగతనం చేసే దొంగలను కంప్లయింట్ మీద అరెస్ట్‌చేసి తెల్లారేసరికి విడుదల చేసి పరారీ అవుతున్నారని చెబుతున్నాడు. మరి ఈ ఎస్.ఐ.ని యాదగిరి గుట్ట నుండి సస్పెండ్ చేస్తారా? ట్రాన్స్‌ఫర్ చేస్తారా? ఎటువంటి చర్యతీసుకుంటారు? గూండాలతో తినడం త్రాగడం, పై అధికారుల ఆదేశాలను అమలుజరపక ఇష్టారాజ్యంగా చేస్తున్నాడు. మేము సభ పెట్టి ఊరేగింపు చేశాము. అతనిని సస్పెండ్ చేయాలని హోం మినిస్టరుగారిని కోరు తున్నాము. అతని గుండాయిజానికి అంతులేదు. ఎవరయినా ఫిర్యాదుచేస్తే డబ్బులు వసూలు చేయడం, మల మూత్రాలు బట్టలలో విసర్జించుకొనే విధంగా కొట్టడం, కాళ్ళ మీదకు, తల క్రిందకు పెట్టి కొట్టడం. అంతులేని చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. మా కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడు రౌడీషీట్‌లో పెట్టడం జరిగింది. ఎందుకంటే అంతే చేస్తాడు, అంతకంటే ఎక్కువ చేస్తాను మీరేమీ చేస్తారు అంటున్నాడు. ఈ విషయమై మేము రెండువేల మందితో ప్రదర్శన ఇచ్చాము. ఎస్.పి. గారికి ఫిర్యాదు చేశాము. డి.ఎస్.పి.కి చెప్పాము. కలెక్టరుకు చెప్పాము. ఎంక్వయిరీ చేసి ప్రభుత్వానికి రిపోర్టు చేస్తాము అన్నారు. ఆయన పుణ్యక్షేత్రంలో గుండాయిజం, దుర్మార్గం దుష్టచర్యలు చేస్తున్నాడు. మీద్వారా హోంమినిస్టరుగారిని కోరుతున్నాము, మా డిమాండ్ వెంటనే సస్పెండ్‌చేసి న్యాయవిచారణ జరపాలని కోరుతూ పుణ్యక్షేత్రంలోని యాత్రికుల భయాం దోళనలను తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- యాదగిరిరెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వెంటనే విచారణచేసి తగుచర్యలు తీసుకుంటాను.

10.50 ఉ. శ్రీ జి. యాదగిరిరెడ్డి:- వెంటనే ఆయనను సస్పెండు చేయాలి. ఎస్.సి.లను మల మూత్రాలు త్రాగిస్తున్నాడు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించింది. వారు ఇక్కడ లేరు, ఎవరైనా నోట్ చేసుకొని, వారి దృష్టికి తీవ్రంగా తీసుకురావలసి వుంది. సత్తెన పల్లి తాలూకా, పణిదమా, దాని చుట్టు ప్రక్కల గల గ్రామాలలో గత నాలుగైదు సంవత్సరాలుగా వసూలుచేయని శిస్తులను ఇప్పుడు వసూలుచేయాలని చెప్పి, రైతుల ఇళ్ళకు వెళ్లి రెవిన్యూ సిబ్బంది వారి చెంబు, తప్పేలా అన్నీ గుంజుకు వస్తున్నారు. రైతులు రెండు నెలలలో పంటలు తమ చేతికి వస్తాయని, వచ్చిన తరువాత ఇస్తామని ఎంత మొత్తుకున్నా వినకుండా, వారిని అవమానపరచాలనే ధోరణితో ఇళ్లకు వెళ్లి ఇవన్నీ గుంజుకు వస్తున్నారు. విచిత్రం ఏమిటంటే పూర్వం ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఈ పరిస్థితి లేదు. పూర్వపు ప్రభుత్వాలలో ఏవైనా కాస్త పవిత్రమైన వస్తువులు, వారికి అవసరమైన వస్తువులు ఉంటే, అవి ముట్టుకోకూడదనే కొన్ని పద్ధతులు ఉండేవి. అసలు వీరికి ఏ పద్ధతులూ లేకుండా పోతున్నాయి. రైతుకు నెల జీతం కూడా రాదు అన్న సంగతి తెలిసి ఉండీ కూడా జప్తులు చేయడం ఒకవైపు, మరోవైపు అలా చేయడం లేదని శాసనసభలో

చెప్పడం, ఇది చాలా ఘోరమైన విషయం. ఈ పటిదమా, దాని చుట్టుప్రక్కల గ్రామాలలో ఈ విధంగా జరుగుతున్నాయి. రైతాంగం తీవ్రమైన ఆందోళనలు చెందుతున్నారు. వారు ఆత్మహత్యలను గురించి ఆలోచించే పరిస్థితులను ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది. అధికారులు పంట పండే వరకు రైతాంగం దగ్గర శిస్తుల వసూలు ఆపుచేసేలా ప్రభుత్వం ఆదేశించాలని కోరుతున్నాను. దీని మీద నిరసన తెలుపడానికి రైతాంగం వెళితే 15 మందిని అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు. ఈ పరిస్థితిని అదుపు చేయాలని హోం మంత్రిగారిని, రెవిన్యూ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. పంటలు పండి చేతికి వచ్చేవరకు వారికి ఎలాంటి ఆధారమూ ఉండదు కాబట్టి ఈ మాత్రం వెసులుబాటు వారికి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:— నోట్ చేసుకున్నాను, రెవిన్యూ మంత్రిగారికి పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— చలమయ్య అనే ఒక రైతును అరెస్టు చేశారు. వెంటనే అతనిని విడుదల చేయమనండి.

శ్రీ ఎ. ధర్మారావు:— ఫార్మల్‌గా ప్రివెంటివ్ అరెస్టు చేస్తారు, ఆ వెంటనే రిలీజ్ చేస్తారు. దీనికి కేసులు ఏమీ ఉండవు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— వారు ప్రదర్శన చేస్తే అరెస్టు చేశారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— అధ్యక్షా, ఇది మునిసిపల్ శాఖామాత్యులకు, పొల్యూషన్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. బొట్టునాగులపల్లి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లాకు 25 కి.మీ. దూరంలో, గండిపేటకు దగ్గర ఉన్న ప్రాంతం. అల్‌కబీర్ యాంత్రిక వధశాల నుంచి వచ్చి మృత కళేబరాలనుంచి తీసిన ఎముకలు ఆ ప్రాంతంలో గుట్టలు గుట్టలుగా పేర్చడం జరిగింది. దానివల్ల అక్కడ ఉన్న గ్రామ ప్రజలకు దుర్వాసన కలిగి బ్రతకడానికి దుర్భలం అయిపోయింది. ఈ దుర్వాసనకు అక్కడి ఎముకల వద్దకు చేరిన కుక్కలు, గద్దలతో మరుభూమిగా ఆ ప్రాంతం తయారైపోయింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా, ఎవరూ కూడా పట్టించుకునే నాధుడే లేడు. ఎముకలలో ఉన్న మాంసంనుంచి వచ్చే క్రొవ్వును తీసి ఉడుకపెట్టి దానిని నూనెగా తయారుచేస్తున్నారు. ఈ నూనెను ఎక్కడ కల్తీ చేస్తున్నారో తెలియదు కానీ, అది ప్రమాదకరం, హానికరం, అనారోగ్యాన్ని కలుగచేసేది, ఒక మతాన్ని దెబ్బ దీసే పరిస్థితిని కలుగచేస్తుంది. హైదరాబాదు సిటీలో త్రాగడానికి నీళ్ళు లేని పరిస్థితి వుంది. గుక్కెడు నీళ్ళు త్రాగాలంటే లేక చాలా కష్టంగా వుంది. బిందెడు నీళ్ళు లేక పాత పట్టణంలో మత సంఘర్షణలకు దారితీసే పరిస్థితులు తలెత్తుతున్నాయి. స్టాబింగ్స్ జరుగుతున్నాయి, కొట్లాటలు జరుగుతున్నాయి. గండిపేటకు దగ్గర ఉన్న ప్రాంతంలో ఈ విధంగా ఎముకలు గుట్టలు గుట్టలుగా పెంచుకుంటూ పోతే, వర్షం పడినట్లయితే, కాలుష్యం ఏర్పడే అవకాశాలు వున్నాయి. కలుషితమైన నీరు త్రాడగడంవల్ల జంట నగరాలలోని ప్రజలు అనేకమంది మృతదేహాలుగా మారే పరిస్థితి

ఏర్పడుతుంది. ముఖ్యమంత్రిగారికి, రెవిన్యూ మంత్రిగారికి, కలెక్టరుగారికి, ఎం.ఆర్ ఓ.గారికి, ఆర్.డి.ఓ.గారికి, అందరికీ విజ్ఞప్తి చేశాము, కాని ఎవరూ పట్టించు కోవడం లేదు. అక్కడ కొంతమంది గుండాలను, సంఘవిద్రోహులనూ పెట్టి, ఎవరైనా జర్నలిస్టులూ ఫొటోగ్రాఫరూ అక్కడకు వెళితే, వారి కెమేరాలను గుంజుకోవడం, వారిని కొట్టడం జరుగుతోంది. అయితే 'ఈనాడు' వారు కొంత ధైర్యం చేశారు. ఎట్టకేలకు వారు ధైర్యం చేసి వారి పత్రికలో వ్రాయడం జరిగింది. అక్కడ బి.జె.పి. తరఫున మేము ఒక ఉద్యమం కూడా నడిపాము. అక్క ఈ విధంగా గుట్టలు గుట్టలుగా ఎముకలను పెంచకుండా నివారించడానికి ప్రయత్నం చేయమని మేము ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసి నప్పటికీ కూడా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంతకు ముందు కాచిగుడాలో ఉన్న ఉముకల ఫ్యాక్టరీని మేము ఉద్యమం నడిపి దూరంగా తరలించడం జరిగింది. నేను ఇప్పుడు చేసే ప్రత్యేక విజ్ఞప్తి ఏమిటంటే, మనం మంచినీరు త్రాగే గండిపేటలోని ఉస్మాన్‌సాగర్‌కు పై భాగంలో ఉన్న ప్రాంతంలో ఈ విధంగా ఎముకలను గుట్టలు గుట్టలుగా పేర్చడం జరుగుతుంది, వర్షంవస్తే, త్రాగే నీరంతా కలుషితం అయిపోతుంది. అక్కడి ప్రజలు దుర్గంధంతో బ్రతకలేకపోతున్నారు. అక్కడ మృత కళేబరాలతో, ఎముకల గుట్టలు పెంచ డానికి ఎవరు లైసెన్సు ఇచ్చారో కాని, దానిని తొలగించాలి.

(శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఛైర్మన్:- మీరు చెప్పిందే చెబుతున్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రెండవ విషయం ఏమిటంటే, మెదక్ జిల్లాలోని అల్ కబీర్ నుంచి ఎముకలను తెచ్చి, అక్కడ స్థావరాన్ని పెంచుకోవడానికి ఈ అవకాశాన్ని కల్పించకూడదని పదే పదే చెబుతున్నా కూడా దీనిని పట్టించుకోకపోవడానికి, దీనికి ఎవరు సహకరిస్తున్నారో, దీనికి ఎవరు అనుమతించారో కాని, అలాంటి సంస్థలను ముఖ్యంగా పొల్యూషన్ కంట్రోలు బోర్డును, మునిసిపల్ శాఖ వారు, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్ వారూ, పోలీసు డిపార్టుమెంటు వారూ కలిసి వెంటనే చర్యతీసుకోవలసిన అవసరం వున్నది. ఒకవేళ ఆ రకంగా చర్యతీసుకోక, ఇది కొనసాగినట్లయితే, ఇది ప్రజా ఉద్యమంగా మారి, అక్కడ ఉన్న ప్రజలు ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తారని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను, తగు చర్య నిమిత్తం హెల్త్ మినిస్టర్‌గారికి పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇది మన పశు సంవర్ధక శాఖామంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. వరంగల్ జిల్లా నర్సంపేట నా నియోజకవర్గం. నర్సంపేటకు కొన్ని దశాబ్దాల నుంచి అసిస్టెంటు డైరక్టరు (యానిమల్ హజ్బెండరీ) ఆఫీసు పోస్టూ, ఆఫీసూ, అందరూ ఉంటూ వచ్చారు. జగన్నాయక్‌గారు యానిమల్ హజ్బెండరీ మినిస్టర్‌గా పదవిలో ఉన్నప్పుడు అక్కడనుంచి దానిని ములుగుకు మార్చాలని ప్రయత్నాలు చేస్తే,

మినిస్టర్‌గారికి ఇది మంచి పద్ధతికాదు అని చెబితే వారు అంగీకరించారు; ఆ ప్రతిపాదన డ్రాప్ చేయించారు. అవసరమైతే, ములుగుకు ప్రత్యేకంగా ఒక సబ్ డివిజన్ పెట్టమంటే, సబ్ డివిజన్ మంజూరు చేయించుకున్నారు. మంచిగా అయిపోయిందని అనుకున్నాను. ఇప్పుడు నర్సంపేట నుంచి తీసేసి, మహబూబాబాద్‌కు మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా ఉన్నదానిని చెడగొట్టుకొని ఒక దగ్గర నుంచి ఇంకొక దగ్గరకు మార్చుకోవడం ఏమిటి? మహబూబాబాద్‌కు కావాలంటే ఒకటి కాకపోతే నాలుగు పెట్టుకోండి. క్రొత్తవి శాంక్షన్ చేసుకోమనండి కాని ఎట్టి పరిస్థితులలోనూ ఈ నర్సంపేటలో వున్న యానిమల్ హస్బెండరీ సబ్ డివిజనూ, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టూ మార్చవద్దని కోరుతున్నాను. ఈ విషయంలో హామీ ఇవ్వాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి వ్రాతపూర్వకంగా కూడా ఇచ్చాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడే వారు వ్రాతపూర్వకంగా ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. అటువంటి ప్రతిపాదనలు ఏవీ లేవు. అయినా అధికారులకు ఇప్పుడు ఆదేశాలు జారీచేస్తాను, దానిని షిఫ్ట్ చేయకుండా అక్కడే ఉంచడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:- మంత్రిగారికి ధన్యవాదాలు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అందరు మంత్రులూ అలాగే జవాబు చెబితే మేమందరం చాలా సంతోషిస్తాము.

Dr. Mohammed Virasat Rasool Khan:- Mr. Speaker, Sir, the students appearing for B.A., B.Sc. and B.Com. Degree examinations have suffered a lot due to grave errors committed by the Osmania University. Some of the errors are questions out of syllabus, spelling mistakes, distribution of Paper-II instead of Paper-I and vice-versa, distribution of same question papers for the students appearing for Main and supplementary examinations etc. Hundreds and thousands of students have suffered. I have contacted the Vice-Chancellor a number of times but I did not get any reply in this regard. Further, it is learnt from reliable sources that there is every possibility of such errors in the question papers of S.S.C. and Intermediate examinations. I request you to pass urgent orders to the Minister for Education to see whether such errors are being committed in the question papers for S.S.C. and Intermediate examinations. It is concerning the future of lakhs of students appearing for these examinations. There is no use if the Osmania University or the Government or any other authority starts enquiry after the errors are committed. Nothing will happen. Much harm has already been done to the students. Even after enquiry also no benefit will accrue to the sufferers. The S.S.C. examinations are going to start from 30th March. I have learnt from reliable sources that there is every possibility of such errors being committed in the question papers for the coming S.S.C. examinations. It is

a very serious matter and I hope the Hon'ble Home Minister notes it down and does not forget to pass it on to the concerned Minister.

Sri A. Dharma Rao:- I have noted it, Sir and I will pass it on to the Minister concerned.

11.00 ఉ. శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో 50 లక్షల రూపాయల సొమ్ము స్వాహా అయినదని ఈనాడు పేపరులో వచ్చింది. డిపార్టుమెంటులో బిల్లు ఒక విధంగా వుంటే, సబ్ ట్రెజరీకి వచ్చేసరికి అక్కడున్న వార్డన్స్, తదితరులు, పై అధికారులు కలిసి, బిల్లులో ఒరిజినల్‌గా రూ. 5,225 లు వుంటే, దానికి ముందుగా 2 చేర్చి, రూ. 25,225లు డ్రా చేసినట్లు పత్రికలలో వచ్చింది. ఈ విధంగా కొన్ని కోట్ల రూపాయలు జిల్లాలో అధికారులు స్వాహా చేస్తున్నారు. అది పేద పిల్లలకు సంబంధించినది. ఈ విధంగా డబ్బు దుర్వినియోగము చేస్తూ, ప్రభుత్వములో వున్న యంత్రాంగము అంతా పంచుకొంటున్నారు. ప్రభుత్వము ఏమి చేస్తున్నది? సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించిన డబ్బు విపరీతంగా దుర్వినియోగం జరుగుచున్నది కాబట్టి, హౌస్ కమిటీని వేయాలని, ఈ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్ళుతున్నదో బయటపడాలని కోరుతున్నాను. దీనికి సరియైన సమాధానము ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరిద్వారా గౌరవ సభ్యులకు – తమరు కూడా ఒక రూలింగ్ ఇవ్వాలని – కోరుతున్నాను – ఒక పర్యాయం రాజ్య సభలో హిదయతుల్లాగారు అక్కడున్నప్పుడు, ఒక పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్‌చేశారు. అది ఏమిటంటే, పేపరు కటింగ్స్ గురించి శాసనసభలో గాని, పార్లమెంటులో గాని, ప్రస్తావన చేయవద్దు. సభ్యుడు తన దగ్గర వివరాలు వుంటే, లేదా కాగితాలు వుంటే, అవి ప్రత్యేకంగా ఆయన దృష్టికి వచ్చి వుంటే, చెప్పవచ్చు. కానీ, పేపరు కటింగ్స్ పై వచ్చిన వార్తల గురించి లేవనెత్తరాదని ఒక రూలింగ్ ఇచ్చినట్లు వుంది. తమరు పత్రికల్లో వచ్చిన ప్రతి దానిమీద ఎందుకు వచ్చింది? ఎలా వస్తాయి? కారణాలు ఏమి? అనే సంగతి సభలో వున్న ప్రతియొక్కరికి అనుభవజ్ఞులైన తమరికి తెలుసు. నేను నరసింహులు గారిని తప్పుపట్టడం లేదు. జనరల్‌గా చెబుతున్నాను. ఇక్కడ సభలోపల కొన్ని సంప్రదాయాలు పాటించవలసిన అవసరముంది. అంతే గానీ, దీన్ని పట్టుకొని, ఇలా సభలోపల అడగడం, రెయిజ్ చేయడం మంచిదికాదని తమ ద్వారా ఒక రూలింగ్‌ను కూడా ఇమ్మని కోరుతున్నాను. నేను ఎవరినీ కించపరచడం లేదు. కించపరచే ఉద్దేశముతో అనటం లేదు. ఎన్నో ఎన్నో కారణాలవల్ల ఎన్నో అభిప్రాయాలతో, ఎందరో ఎన్నో ఎన్నో అభిప్రాయాలతో, ఎందరో ఎన్నో సృష్టిస్తూ వుంటారు; వ్రాస్తూ వుంటారు. ప్రతి గ్రామంలో ఈ పద్ధతిలో వస్తున్నప్పుడు చాలా కష్టంగా వుంది. ప్రతి గ్రామంలో ఒక స్ట్రింగర్ తయారయ్యారు. కనుక తమరు ఒక కాంప్రహెన్సివ్ రూలింగ్ ఇస్తే బాగుంటుంది. అది కాకుండా, సభ్యులు శాసనసభలో తప్పకుండా ప్రజలకు సంబంధించిన సమస్యలు ప్రస్తావించమని చెప్పారు. మనకు డైరెక్టుగా నాలెడ్జి వుంది; కాంక్రీట్‌గా ఇన్‌ఫర్మేషన్ ఉండి దీన్ని ప్రస్తావిస్తే బాగుంటుంది గాని, ఏదో పత్రికల్లో ఒక

న్యూస్ వచ్చింది, దీనిపైన మాట్లాడుతామని అనటం, సంప్రదాయ విరుద్ధం· ఇది పద్ధతి కాదు· ఉదాహరణకు – ఈ రోజు పత్రికలో పేరు ఒకరిది అయితే, ఫొటో మరొకరిదిగా వచ్చింది· ఈ పద్ధతుల్లో వస్తూ వుంటాయి· దీన్నిబట్టి, శాసనసభలో సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు· కనుక కాంప్రిహెన్సివ్ రూలింగ్ ఇమ్మని కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– వారు వారి పాయింట్ చెప్పారు· మీరు దయచేసి·    నేను చెప్పేది వినండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నరసింహులుగారు నేను మిమ్మలను తప్పుపట్టడం లేదు·

ఛైర్మన్:– వారొక పాయింట్ చెప్పారు· మీరొక పాయింటు చెప్పారు రూలింగ్ ఆలోచన చేసిన చెబుతాను· దీనికి తొందర ఏమీ లేదు కదా?

శ్రీ ఎం· నరసింహులు:– పేపరులో రావడమే కాదు· ఈ విధంగా జరుగుతున్నదనే విషయం మనం రూఢీగా తెలుసుకుంటేనే కదా సభలో ప్రస్తావించడం జరుగుతుంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నరసింహులుగారిని కోరేది ఏమిటంటే, తమరి అనుమతితో, శాసనసభలో ప్రధానంగా ఒకటే కాదు· ఎం·ఎల్·ఏ· అంటే ఒక జిల్లాకు సంబంధించినవే కాదు· రాష్ట్రం మొత్తం మీద రాష్ట్రములో ఏ సమస్యల గురించి అయినా మనం చర్చించవచ్చు· కాని, మీరు కాంక్రీట్‌గా మీ నాలెడ్జికి ఏమైనా వచ్చి వుంటే, సాలిడ్‌గా ఇన్‌ఫర్మేషన్ వచ్చి వుంటే తప్పకుండా మీరు రెయిజ్ చేయవచ్చు· మిమ్మలను ఎవరు కూడా అపరాదని అంటాను· కానీ పత్రికలలో వచ్చిన ప్రకటనలను పట్టుకొని, ఎవరో పత్రికలో వ్రాశారని, దాన్నిబట్టి శాసనసభలో మాట్లాడతానని అంటే, ఇది ధర్మం చేయదేమో నని మనవిచేస్తున్నాను· ఇది పార్లమెంటరీ సంప్రదాయానికి కూడా విరుద్ధం· హిదయతుల్లా చెప్పిన రూలింగ్‌కు విరుద్ధంగా వుంది ఇది· దీన్ని గురించి ఆలోచన చేయాలని రూలింగ్ ఇవ్వాలని అడుగుతున్నాను·

శ్రీ ఎం· నరసింహులు:– పేపర్లమీద సమరసింహారెడ్డిగారికి వున్న ఆలోచన ఇది అన్నమాట· ఇది పొలిటికల్ స్టేట్‌మెంట్····

Sri D.K. Samarasimha Reddy:– This is another mischievous thing. నేను చెప్పేది – జనరల్‌గా పార్లమెంటరీ ప్రాక్టీస్‌ను నేర్చుకోమని·Do not try

to distort it or divert it to some other way. I am not trying to distort what I said. Do not try to distort what has been said in the Parliamentary practices. Try to understand what the Parliamentary practice is.

శ్రీ ఎం. నరసింహులు:- ఇది రాజకీయాలకు సంబంధించినది కాదు. ముఖ్యంగా పేద ప్రజలకు సంబంధించిన న్యూస్. పత్రికలలో ఎట్లా వాళ్ళు కల్పించి వ్రాస్తారు?

ఛైర్మన్:- నా మాట వినండి. మీరు చెప్పవలసింది చెప్పారు. వారు చెప్పింది వారు చెప్పారు. చైర్‌ను రూలింగ్ ఇమ్మని అడిగారు. ఆలోచన చేసి రూలింగ్ ఇస్తాను. దీనికి డిస్కషన్ ఎందుకు? వేరే ఇంకేమైనా వుంటే చెప్పండి.

శ్రీ ఎం. నరసింహులు:- పేద పిల్లలకు జరిగిన అన్యాయమిది. అందుకు ప్రభుత్వము స్పందించి, యాక్షన్ తీసుకొంటామని చెప్పేది పోయి, పత్రికల్లో వచ్చిన దాన్ని గురించి మేము పట్టించుకొనేది లేదని అంటే, అటువంటప్పుడు ఇక్కడ ఆర్గ్యుమెంట్స్ మాత్రం ఎందుకు? దీనిమీద ప్రభుత్వము స్పందన ఏమిటంటే, బొమ్మినిపేట మండలంలో ఒక బి.సి. హాస్టల్లో రూ. 10 వేలకు బిల్లు పంపితే సబ్ ట్రెజరీద్వారా, అక్కడ కొందరు కలిసి, దానికి ముందు 7 కలిపి, 710 వేలకు బిల్లు డ్రా చేసారు. ఈ విధంగా డిపార్టు మెంట్సులో జరుగుచున్నదని చెబితే ప్రభుత్వము యొక్క విధి ఏమిటి? ఇది చూచికదా తేల్చ వలసిన అవసరం ప్రభుత్వం దగ్గర వుండాలి. పత్రికల మీదనో, యింకొకరి మీదనో అంటే ఏమి లాభము?

ఛైర్మన్:- అది పోయింది. మీరు చెప్పిన దానికి మంత్రిగారు సమాధానము చెబుతారు.

శ్రీ ఎ. ధర్మారావు:- వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధించిన సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగారికి పంపించి, ఎంక్వయిరీ చేయించి, తగు యాక్షన్ తీసుకో మని చెబుతాను. సమరసింహారెడ్డిగారు టెక్నికల్ పాయింట్ రెయిజ్ చేశారు.

శ్రీ ఎం. నరసింహులు:- కొన్ని కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారు. దీని మీద హౌస్ కమిటీని వేస్తే బాగుంటుంది. ఇది పేద పిల్లలకు బడుగువర్గాల పిల్లలకు సంబంధించిన డబ్బు. ప్రభుత్వము స్పందించాలని మనవిచేస్తున్నాను.

11.10 ఉ. శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- పాయింట్ ఆఫ్ ఆర్డర్......

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానములోకి వచ్చారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి....

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- గౌరవ సమరసింహారెడ్డిగారు రూలింగ్ ఇవ్వమన్నారు, కాబట్టి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూలింగ్ ఇస్తామని అన్నారంట కదా ఛైర్....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- శ్రీ సమరసింహారెడ్డిగారు రూలింగ్ ఇవ్వమని ఛైర్‌ని అడిగారు, దానిపై రూలింగ్ ఇవ్వండి.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వినండి.... తమతో మనవిచేసేది ఒకటి. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ జీరో అవర్‌లో రైజ్ చేయలేదు, నేను పాయింట్ ఆఫ్ సబ్మిషన్ స్పీకర్‌గారి అనుమతితో చెప్పి ఈ విధంగా పార్లమెంటరీ ప్రాక్టీస్ ఉండే దానిపై రూలింగ్ కాంప్రెహెన్సివ్‌గా ఇవ్వండని మనవిచేశాను. గౌరవ సభ్యులు నర్సింహులుగారు ప్రస్తావించిన అంశంతో నేను విభేదించలేదు, ఏకీభవించనూ లేదు. వారికి ఎక్స్‌క్లూజీవ్‌గా నాలెడ్జ్ ఉన్న దానిని తప్పకుండా ప్రస్తావించండి, రాష్ట్రములో ఒక శాసనసభ్యుడికి ఎక్కడ ఏమి జరిగినా, ఏ అవినీతి జరిగినా ప్రస్తావించే హక్కు వుంది, తప్పకుండా ప్రస్తావించవచ్చునని చెప్పాను. కానీ పత్రికలలో వచ్చిన దానిని పత్రికా కటింగ్‌లు పెట్టుకొని, దానిని బట్టి నేను రైజ్ చేస్తాను అనడం సభా సాంప్రదాయాలకు సరైనది కాదు. దీనికి వ్యతిరేకంగా రాజ్య సభలో హిదయతుల్లాగారు ఇచ్చిన రూలింగ్ ఉంది. అందుకు విరుద్ధంగా మీరు సభా సాంప్రదాయం కాకుండా నడవవద్దని కోరాను. అధ్యక్ష స్థానములో ఉన్నటువంటి శ్రీ నర్సిరెడ్డిగారిని కోరాను. వారితో నేను కోరేది ఏమంటే ఇక్కడ ఎవరు రైజ్ చేశారో భవిష్యత్తులో ఇటువంటి సాంప్రదాయాలు లేకుండా పార్లమెంటరీ సాంప్రదాయాలకనుగుణంగా వారు ఇచ్చిన రూలింగ్‌కి అనుగుణంగా తమరు ఒక రూలింగ్ ఇవ్వమని కోరాను తప్ప వేరేమీ కాదని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju (Vijayanagaram):- Sir, my point of sumbission arose not because of what Sri Narsimhulu represented during zero hour, but because of what our senior Legislator Sri Samarasimha Reddy said.... He has been kind enough to repeat the whole thin, which I do not want to do. I would like to draw your attention to Art. 194.... "Subject to the provisions of this Constitution and the rules and standing orders regulating the procedure of the Legislature, there shall be freedom of speech in the Legislature of every speech." Sir, the Constitution of India is supreme and it

guarantees the freedom of speech in the Legislature. The Government is also collectively responsible to this House. When a Minister in the Government tries to stifle the right of freedom of speech of a mamber, it requires protection from the Chair. Particularly when the Minister requests for a ruling from the Chair, I submit to the Chair that the rights of Hon'ble Members as guaranteed under the Constitution be safeguarded. This is one thing. This is to be uppermost in everybody's mind before giving a ruling. Otherwise it will be dangerous precedent. A member can always submit to the House any information. One of his sources can be newspapers. The newspaper is not the whole thing on which a member talks. I submit even talking of a newspaper is not debarred. It is also accepted under the Constitution of India and it is the bounded duty of the creature of the Constitution to uphold the Constitution.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూలింగ్ ఇచ్చేటప్పుడు మీరు చెప్పింది కూడా పరిశీలనలోకి తీసుకొని.... అశోక గజపతిరాజుగారు చెప్పారు ఎర్రన్నాయుడుగారు మీరు కూర్చోండి....

శ్రీ పి. బాలరాజు (చింతపల్లి):- అధ్యక్షా, ఇది ఆర్. అండ్ బి. మంత్రిగారికి సంబంధించిన అంశం. గత 30 సంవత్సరాల క్రితం అప్పర్ సీలేరు ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో ఉన్నటువంటి బలిమెల, చిత్రకొండ అప్పర్ సీలేరు పవర్ ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో అక్కడ రోడ్లు వేయడం జరిగింది గత ముప్పది సంవత్సరాల క్రితం. ఇప్పుడు విద్యుత్ బోర్డు కానీ, ఆర్. అండ్ బి. వారు కానీ, పంచాయితీ రాజ్ శాఖవారు కానీ తరువాత ఆ రోడ్లని టేకోవర్ చేయకపోవడం వల్ల ఆ రోడ్లు శిధిలావస్థలోకి వచ్చి ఈ రోజు ఇటు ఆంధ్రకి అటు ఒరిస్సా మధ్య ఉన్న ఆ లింక్ తెగిపోవడం జరిగింది. దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు, అందుకని ఇప్పుడు ఆంధ్రా నుంచి ఒరిస్సాకి వెళ్ళవలసిన బస్సులు అప్పర్ సీలేరు నుంచి వెనుకకు రావడం జరుగుతోంది. అక్కడ ఉన్న ప్రజలకు చాలా అసౌకర్యం ఎదురౌతోంది, అందుకని వెంటనే చర్యలు తీసుకోవాలి. ఖమ్మంనుంచి జయపూర్, భద్రాచలం నుండి కోరాపుట్ విశాఖపట్నం నుంచి మలకనగిరి తుని నుంచి చిత్రకొండ, నర్సీ పట్నం నుంచి చిత్రకొండ వెళ్ళవలసిన బస్సులన్నీ అటు ఒరిస్సాకి పోకుండా అప్పర్ సీలేరు నుండి వెనుకకు రావడం జరుగుతోంది. ఒరిస్సా వారు మాత్రం వారి పరిధిలో ఉన్న ఆ రోడ్లను బాగుచేయడం జరిగింది, మన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన 8 కి.మీ. రోడ్డు ఉంది, ఆ రోడ్డు ఈ రోజు శిధిలావస్థకు రావడం వల్ల లారీలు, వ్యాన్‌లు ఇతర రకాలైన వాహనాలు రావడానికి అవకాశం లేని పరిస్థితి ఉన్నందున వెంటనే రోడ్డు ఏదో ఒక డిపార్ట్‌మెంట్ తీసుకొని మరమ్మత్తులు చేయించి ఆంధ్రా వాహనాలు తిరగ డానికి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటారా? ఆంధ్రా, ఒరిస్సా మధ్య ఉన్న సంబంధాలు మరల కలపడానికి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. లేకపోతే అక్కడ ఉన్న, పనిచేస్తున్న పవర్ ప్రాజెక్టు సిబ్బంది రావడానికి, లేబర్ రావడానికి, నడిచి వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంది, వెంటనే చర్యలు తీసుకోవాలని

కోరుతున్నాను. అధ్యక్షా, ఈ అప్పర్ సీలేరు ఎక్కడ ఉందో మీకు తెలియదనుకొంటాను, విశాఖపట్టణం జిల్లాలో చింతపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి ఒరిస్సా బార్డర్‌లో వున్నది, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- నోట్ చేసుకొన్నాను. ఆర్. అండ్ బి. మంత్రిగారికి ఈ విషయం పాస్ ఆన్ చేస్తాను. ఆయన చర్యలు తీసుకొంటారు.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఒక పిటీషన్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పంపించండి, పిటీషన్....

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో పశువులకు జబ్బవాపు రోగాలు వస్తున్నాయి, పశువులు చనిపోతున్నాయి, అసలు అక్కడ డాక్టర్లు లేరు, ముఖ్యంగా చింతపల్లి మండలంలో ఒక్క గ్రామంలోనే వేలాది రూపాయల విలువ చేసే పశువులు చనిపోయినాయి, అక్కడ డాక్టర్స్ లేరు కాంపౌండర్స్ లేరు, మందులు లేవు, చాలా ఇబ్బందిగా వుంది, అన్ని గ్రామాలలో ముఖ్యంగా వేసవిలో చాలా ఇబ్బందిగా ఉంది, కాబట్టి డాక్టర్లను, మందులను ఇచ్చి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో కలెక్టర్‌గారికి చెప్పాను, జాయింట్ డైరెక్టర్‌గారికి చెప్పాను అయినా యాక్షన్ తీసుకోవడం లేదు, డిపార్ట్‌మెంట్ వారు నిద్రావస్థలో వున్నారు. దయచేసి వెటర్నరీ డిపార్ట్ మెంట్ వారిని మంచిగా చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఒక్క డాక్టరుగానీ, ఒక్క కాంపౌండరు గానీ, ఒక్క అటెండరు గానీ లేని పరిస్థితి చింతపల్లి మండల హెడ్‌క్వార్టర్స్‌లో వుంది, దానిని గమనించి పరిస్థితి సరిచేయవలసిందిగా కోరుతున్నాను. 11.20 ఉ.

శ్రీ డి. చినమల్లయ్య:- కొత్తపల్లి నుంచి ఉస్మానాబాద్ పోయే రోడ్డు పరిస్థితులను గూర్చి నేను విధిలేక, టైము లేనందువల్ల పిటీషను రూపంలో మీకు యిస్తున్నాను. దీనిని మీరు కమిటీకి పంపించకుండా దయచేసి స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకుని టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది ఆర్. అండ్ బి. వారి రోడ్డు. ఈ రోడ్డు పనిప్తై కాంట్రాక్టరు 32 లక్షల రూపాయల బిల్లు తీసుకున్నాడు. బిల్లు తీసుకున్న తెల్లారే రోడ్డుపైన కంకరంతా లేచిపోయింది. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతోంది, ప్రాణాపాయం జరుగుతోంది. ఆరోడ్డున నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంట్రాక్టరు బిల్లు ఏలా తీసుకున్నాడో గానీ పని మాత్రం అధ్వాన్నంగా వుంది. ఇందులో ఆర్. అండ్ బి. అధికారులు కూడా కుమ్మక్కయ్యారనిపిస్తోంది. కనుక ఆ కంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టి వెంటనే చర్యలుతీసుకుని రోడ్డుపైన నడిచే పద్ధతిలో ఏర్పాటుచేయాలని కోరుతూ పిటీషను ఇస్తున్నాను.

(గౌరవ సభ్యులు అధ్యక్షుల వారికి పిటీషన్ పంపించారు)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట):- ఇది రెవిన్యూ శాఖకు సంబంధించింది. నా నియోజకవర్గంలో తలాక్ కట్టలో ఒక లొకాలిటీ వుంది. అందులో పోయిన 14 సంవత్సరాలనుంచీ వీకర్ సెక్షన్స్ యిళ్ళు కట్టుకోవడం జరిగింది. ఇప్పుడు అక్కడ అర్బన్ ల్యాండ్ సీలింగు అంటూ నోటీసులు జారీచేయడం జరిగింది. పేదవారు నిద్రలు లేకుండా వున్నారు. కనుక ఈ విషయాన్ని రెవిన్యూ మినిస్టరుగారు పరిశీలించవలసిందిగానూ, వారికి న్యాయం చేయవలసిందిగానూ కోరుతున్నాను. పిటిషను పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు పిటిషన్‌ను అధ్యక్షుల వారికి పంపించారు)

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, అంగన్‌వాడి వర్కర్స్‌కు సంబంధించింది. దానిని కూడా ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది. అందులో వర్క్ చేస్తున్న ఆయాలకు జీతాలు లేవు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ళ డిమాండ్స్ కొన్ని వున్నాయి. అంగన్‌వాడీ వర్కర్స్‌ను కూడా ప్రభుత్వోద్యోగులుగా ప్రకటించాలి, జీతం రూ. 600 నుంచి 1000 రూపాయలకు పెంచాలని. అలాగే అన్ని అలవెన్సులు ఇవ్వాలి. జీతాలు ప్రతినెలా చెల్లించాలి. దానిని ప్రైవేటీకరణ చేయకూడదు. అందుకోసం వారు ఈవేళ అసెంబ్లీ ముందు ధర్నా చేస్తున్నారు. తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ పిటిషను పంపిస్తున్నాను. మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలి.

(గౌరవ సభ్యులు పిటిషన్‌ను అధ్యక్షుల వారికి పంపించారు)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, 12.3.1994న ఒక బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ నోటీసు ముఖ్యమంత్రిగారి మీద ఇచ్చాము. అది ముఖ్యంగా ఈ శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ప్రొసీడింగ్స్ మార్చి 20, 1993 నాటివి చదువుతున్నాను. శ్రీ కె. విజయభాస్కరరెడ్డిగారు "అధ్యక్షా, దానిమీద మేము చర్యలు తీసుకున్నాం. 5, 6 రోజులు క్రితమే చర్యతీసుకున్నాం. మీరు ఇప్పుడు చెపుతున్నారు. అక్కడ లాడ్జిలకొరకు పర్మిషన్ యిచ్చారని వారం పది రోజులు క్రితమే మా దృష్టికి వచ్చింది. మేము దేవస్థానం వారికి తప్ప ప్రైవేటు వారెవరికీ పర్మిషను యివ్వకూడదని చెప్పడం జరిగంది. బోర్డువారు పర్మిషను యిస్తే, దానిని స్టే చేశాము. మండేనాడు మళ్ళీ ఆఫీసరును పిలిపించి వారితో కన్‌సల్ట్ చేసి పైన లాడ్జీలు పెట్టడానికి ప్రభుత్వం పర్మిషన్ యివ్వదని మనవిచేస్తున్నాను. కనుక దానిని గూర్చి ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దీనిని గూర్చి మీరు యింత శ్రద్ధ తీసుకున్నందుకు చాలా సంతోషం." అంటూ ఇక్కడ జీరో అవర్‌లో అన్నారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీసు యిచ్చారా? నోటీసు యిస్తే స్పీకర్‌గారి కన్‌సిడరేషన్‌లో వుంటుంది.

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- నోటీసు యివ్వడం జరిగింది· ఇక్కడ జీరో అవర్‌లో బి·జె·పి· సభ్యులు రాజేశ్వరరావు ఈ ప్రస్తావన తేవడం, తిరుమల కొండప్పైన ప్రైవేటు వ్యక్తులు లాడ్జిలు కడుతున్నారు, దానికి పర్మిషను యిచ్చారాని అడిగితే ముఖ్యమంత్రిగారు ఛాంబర్‌లో వుండి ఎంతో ఆందోళన చెందుతూ హుందాతనంతో సభ్యులను అభినందించారు· ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందనీ, పైన ప్రయివేటు కట్టడాలకు ఏమాత్రం అనుమతి ఇవ్వ మనీ, అది ఎవరైనాకానీ, మా శాసనసభ్యులు అయినా సరే యివ్వమని అన్నారు· కానీ తదుపరి అక్కడ కట్టడాలు కొనసాగుతూ వుంటే మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినా, హౌస్‌లో వుండికూడా కనీసం సమాధానం చెప్పకపోగా, ఎటువంటి చర్యతీసుకోకపోగా అనుమతి ఇచ్చారు· పైపెచ్చు మా దృష్టికి వచ్చింది ఏమిటి అంటే లాడ్జిలు అన్నాను గానీ హోటల్స్ అనలేదు, హోటల్ రూపంలో, చౌల్ట్రీల రూపంలో కడుతున్నారు, అందులో భక్తులకు కొన్ని రూములు కేటాయిస్తున్నారని చెప్పినట్లు తెలుస్తున్నది· ఇది కేవలం Very knowingly it was brought to his notice... He is aware because he is the person who takes final decision.... డెసిషన్ వారి చేతుల్లో ఉన్నప్పటికీ ఈ సభలో అనుమతి యివ్వమని చెప్పి తరువాత అనుమతి యిచ్చి కట్టడాలు కొనసాగుతూ వుంటే మేము బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ యిస్తే 12·3·1994 న మాకు అధ్యక్షుల వారు ఎందుకో ఈ విధంగా రూలింగ్ యిచ్చారు· నేను రూలింగ్‌ను ప్రశ్నించడం లేదు· కానీ రూలింగ్ యిచ్చిన తరువాత నేను రూల్స్ కోట్ చేశాను· తమ దృష్టికి తీసుకు వస్తున్నాను· Sir, I am quoting the ruling.... "I am directed to inform you that the breach of privilege motion given by you against the Chief Minister regarding non-implementation of assurance on private construction in Tirumala has been disallowed by the Hon'ble Speaker". అని పద్మనాభం అనే తమ ఆఫీసరు యిచ్చారు· We have every right. Even if the leave is not granted.... There are provisions in the rules to the effect that where 25 members are supporting the privilege motion, the permission is to be granted.... Sir, I am quoting rule 151 (2) on page 86....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకసారి డిస్ ఎలో చేసిన తరువాత మళ్లీ అది వచ్చే అవకాశం లేదు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- ఒకసారి పుస్తకాలు తెప్పించుకుని తమరు ఫాలోకండి· You are an educated person.... You will follow the rules.....

(Sri D.K. Samarasimha Reddy tried to interrupt)

Sir, I am on my legs.... I am not yielding.... After I make a submission Hon'ble Minister has to speak.... He does not get a precedence over me.... మీరు ఒకసారి చూడండి. మీరు లీవ్ ఇవ్వని పక్షంలో...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కోట్ చేశారు. దానికి సమరసింహారెడ్డిగారు చెప్తారు.

Sri K. Vidyadhara Rao:- When I am officiating as the Leader of the Opposition, I will get a precedence.... You go through the rules....

(Interruption)

If objection to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places, and if not less than twenty-five members rise accordingly the Speaker shall declare that leave is granted.... Sir, I have not completed.....

Mr. Deputy Speaker:- Sri Samarasimha Reddy will speak....

Sri K. Vidyadhara Rao:- 'Shall'.... The Speaker shall....

Sri D.K. Samarasimha Reddy:- Sir, 'if objection to leave being granted is taken...' The Speeaker has already taken a decision here. Where is the objection to leave being granted? Kindly read the rule.... In the pretext of rules you cannot allow everything to go on record.

Sri K. Vidyadhara Rao:- Sir, on page 213 of Parliamentary practices.....

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order....

Sri K. Vidyadhara Rao:- He has no business to interfere.... I am not yielding....

11.30 ఉ. Sri D.K. Samarasimha Reddy:- Sir, kindly read the Speakers Ruling. He has already taken a dcision. Where is the question of objection to ruling?

Sri K. Vidyadhara Rao:- Sir, I am quoting Kaul and Shakdar......

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order.

Sri K. Vidyadhara Rao:- Look here. Sir, he has no business to teach me. Let me finish first.....

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order....

Sri K. Vidyadhara Rao:- I am not yielding.

Sri D.K. Samarasimha Reddy:- Sir, he is a Deputy Leader. He should not create a precedent like that. Let the Leader come. He is only a Deputy Leader. Their's is a Leaderless Party.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను కంప్లీట్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు మీరు పూర్తిగా చెప్పారు. సమరసింహారెడ్డిగారికి నేను మైక్ ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, సభలో చెడు సాంప్రదాయం సృష్టించవద్దు అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడానికి ఎవరికైనా హక్కు వుంది. ఎవరు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు అనే విషయాలలోకి పోవడం లేదు నేను. ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన పిదప ఏ రూలు క్రింద, కొన్ని మెథడ్స్ గవర్న్ చేస్తాయి. ప్రివిలేజ్ మోషన్ డీల్ఎలా చేస్తూ Sir, the Speaker has already given a ruling. స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన పిదప స్పీకర్‌గారి రూలింగ్‌ను క్వశ్చన్ చేయమంటూనే మళ్లీ దాని విషయంలోపల మొత్తం మాట్లాడడానికి ఏరూల్సు అనుమతి ఇస్తాయని మిమ్ములను కోరుతున్నాను. వారు ఏరూలును కోడ్ చేస్తున్నారు. Sir, kindly see Rule 151 (ii) - "if objection to leave being granted is taken" - it means that if the Speaker decides to grant leave and if objection is being taken somebody, then the question of bringing in this ruling into application arises. Otherwise, this rule has no application at all. Sir, in the pretext of intrepretation of the ruling, he may not be allowed to speak on whatever he would like to say. It is contrary to the rules. Sir, I would like the Hon'ble Chair to give a ruling that 151 (ii) has no application at all here. The matter is closed once for all, with the ruling given by the Speaker. Nothing else could go to the record, except the ruling that has been given by the Speaker.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దురదృష్టం సమరసింహారెడ్డిగారు ఎక్కడో ప్రాక్టీస్ చేయాలి ఇక్కడ ప్రాక్టీస్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- Unfortunately, rules are becoming the first casuality, by you. So, I cannot expect you to understand the rules. I cannot expect you and the people behind you. What to do?

Mr. Deputy Speaker:- Rosaiahgaru....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మన ముందు ఉన్నటువంటి సమస్య చిన్న ఇష్యూ. ఒకరు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. ఇచ్చిన తరువాత స్పీకర్‌గారు దానిని ఎగ్జామిన్ చేసి రిజెక్టు చేయడం జరిగింది. రిజెక్టు చేసేముందు స్పీకర్‌గారు నోటీసు ఇచ్చిన వారి దగ్గర అపోజ్ చేస్తున్న వారి అభిప్రాయాలను తెలుసుకొని, వారు రూలింగ్ ఇచ్చే పద్ధతి ఉంటుంది. స్పీకర్‌గారు వారు అంతట వారే ఎగ్జామిన్ చేసి అనవసరం అనుకొంటే రిజక్టు చేస్తే అవకాశం వుంది. అలాగే స్పీకర్‌గారు వారు ఛాంబరులో కూర్చొన్నప్పుడు ఎస్ అనుకొంటే ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేసే అవకాశం వుంది. ఇది రూల్సుకు అనుగుణంగానే ఉంటుంది. మనకు ఉన్నటువంటి సాంప్రదాయాలు అనేకం వున్నాయి. స్పీకర్‌గారు నోటీసు ఇచ్చిన వారికి కమ్యునికేట్ చేసిన తరువాత మరల ఈ అంశం రైజ్ చేసి డిస్కస్ చేయడం సాంప్రదాయ విరుద్ధం, నిబంధనలకు వ్యతిరేకం. అసలు బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్, ఎస్యూరెన్స్ కమిటీలు ఉండగా - మన ఎస్యూరెన్స్ కమిటీ ఎందుకు ఉంది? ముఖ్యమంత్రిగానీ, మంత్రులు గాని ఎస్యూరెన్స్ అనేక సందర్భాలలో ఇస్తే ఆ ఎస్యూరెన్స్ అమలు జరిగిందా లేదా, ఏరకంగా అమలు చేయించాలి అనేకమైనటువంటి సమాచారం తీసుకుని చేసే దానికి మన శాసనసభ తరఫున ఎస్యూరెన్స్ కమిటీ వుంటుంది. కౌల్ అండ్ షెక్దర్ పేజి 237లో 3వ పేరాగ్రాఫ్‌లో Sir, I am reading 3rd paragraph in Page 237. It says.... "Non-implementation of an assurance given by a Minister on the floor of the House is neither a breach of privilege nor a contempt of the House for the proceses of implementation of a policy matter, is conditional, on a number of factors contributing to such policy. In the import licenses case, the Speaker inter alia ruled that there were various remedies available to it to call the Government to account and secure compliance with it's directions. But inadequate compliance of an assurance or delaying it's fulfilment will not constitute a breach of privilege. My first objection is..... స్పీకర్‌గార రూలింగ్ ఇచ్చినటువంటి అంశాన్ని గురించి చర్చించే వీలులేదు. చర్చించవలసిన అవసర లేదు. 25, 30 మంది రైజ్ చేసేది అనేది స్పీకర్‌గారి ఫైనాల్టీ లేకుండా ఆయన అల్ చేస్తున్నప్పుడు నేను కాదు అన్నా అవును అన్నా ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన తరువాత శ సభలో మరొక నలుగురు లేచి అబ్జెక్షన్ పెట్టినప్పుడు అక్కడ ఇక్కడా తేల్చకుండా ఇక్క

హౌస్ ఒపినియన్ కొనుక్కోవాలని 30 మంది కాని అంతా వస్తుంది తప్ప, స్పీకర్ క్యాట గారికల్‌గా, there is no breach of privilege. Hence, I am rejecting it అని ఇన్‌టిమేట్ చేసిన తరువాత దీనిమీన చర్చించవలసిన అవసరం లేదు· ఇక్కడ చర్చించ వలసిన అంశం కాదు· మనకు ఉన్నటువంటి కన్‌వెన్షన్స్ ప్రకారంగా కౌల్ అండ్ షెక్డరీను మనం దృష్టిలో పెట్టుకొని అనేక సందర్భాలలో ఆలోచన చేస్తూ ఉంటి చర్చలలో చూస్తూ ఉంటాము· కౌల్ అండ్ షెక్దర్ కూడా non-implementation of an assurance will not be considered as a breach of privilege.... క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది· కనుక ఏరకంగా చూసినా మెరిట్ చూస్తే ఇది ప్రివిలేజ్ కానే కాదు· After careful consideration, the Speaker has given his considered opinion in writing. He has communicated to the Member, stating....ఇది ప్రివిలేజ్ కాదు రిజెక్టు చేస్తున్నాను అన్నారు· దీనిని మరల చర్చకు అనుమతి ఇస్తే రికార్డులోకి వెళుతుంది· రేపటినుంచి స్పీకర్‌గారి ప్రతి రూలింగ్ మీద శాసనసభ అధిపతిగా ఉండి ఇంటర్‌వెన్షన్ రూలింగ్‌ను రైటింగులో ఇచ్చిన దానిని మనం కొత్త సాంప్రదాయంగా చర్చిస్తున్నాము మంచిది కాదు· అసలు రికార్డు లోకి పోకుండా ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వకుండా దీనిని ప్రిసిడెంట్‌గా భవిష్యత్తులో ఎవరూ కోట్ చేసే అవకాశం లేకుండా తమరు మిగతా అంశాలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇప్పుడు వచ్చిన ఇబ్బంది ఏమిటండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్‌గారు ప్రివిలేజ్ మోషన్‌ను డిజ్‌ఎలౌ చేసినారు·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు వినండి· వినకుండా కన్‌క్లూషన్‌కి రావడం ఏమాత్రం న్యాయంగా ఉండదు· ప్రజాస్వామ్యంగా ఉండదు·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్· ఒక విషయంలో స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత మరల చర్చ చేసి ఛైర్‌లో ఉన్నటువంటి డెప్యూటీ స్పీకర్‌గాని, ప్యానల్ ఛైర్మన్ గాని ఎవరన్నా ఇచ్చే అవకాశం ఉందా? ఒక ప్రత్యేక ఇస్యూలో స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత దాని మీద మరల చర్చకు తీసుకొని మరొక సభ్యునికి మరో రూలింగ్ ఇచ్చే అవకాశం ఉందా? Subject to ruling. స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరువాత అంశం తిరిగి చర్చించుకొని మరొక రూలింగ్ అడిగే హక్కు ఎవరికి లేదు· మరొకరు ఇచ్చేటటువంటి అవకాశం కూడా లేదు· ఇది నా సబ్‌మిషన్·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు స్పీకర్, డెప్యూటీ స్పీకర్, ప్యానల్ ఛైర్మన్ అని వ్యత్యాసం డ్రా చేశారు· This is the first time that I ever come across such a differentiation.

Sir, once a person occupies that Chair, he is deemed to be the Speaker of the House or atleast discharging his duties as a Speaker of the House. So, nobody can question whether it is a Panel Chairman or a Deputy Speaker or a Speaker is sitting in the Chair. Sir, at times the Speaker gives a ruling. But when Members raise due to answer the nature's call or a personal problem, or due to illness, he may not be present in the House. That does not mean a person sitting or officiating as Speaker of the House cannot reconsider if there is legality in it.

11.40 ఉ.

Sri K. Rosaiah:- Certainly not.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, if that is the opinion of the Legislative Affairs Minister, if the Speaker is in his Chamber, I request him to adjourn the House and postpone the affairs of the House till the Speaker comes.

Sri K. Rosaiah:- Sir, my submission....

Sri K. Vidyadhara Rao:- Sir, క్లియర్‌గా ఉంది చూడండి. I will read out both Kaul and Shakdhar and the business rules also. Then you can come to a conclusion. Sir, it is not an assurance, it is a statement made by the Chief Minister.

Sri K. Rosaiah:- Sir, one word....

Sri K. Vidyadhara Rao:- It is an action taken by the Chief Minister. It is a breach of privilege. He knows what he has made. నేను కౌల్ అండ్ షగ్దర్ చదివి వినిపిస్తాను.

Sri K. Rosaiah:- Please listen to me. నేను చెప్పినటువంటి మాటలకు ఇంటర్‌ప్రెటేషన్‌ను మీరు కొత్తగా చెప్పబోకండి. I never differentiated between the Speaker, Deputy Speaker and Panel Chairman at all. నేను చెప్పింది ఒకటి. ఒక పర్టిక్యులర్ ఇష్యూ మీద స్పీకర్ ఒక రూలింగ్ ఇచ్చి మాకు వ్రాతపూర్వకంగా కమ్యూనికేట్ చేసిన తరువాత మరల ఆ అంశంపైనే చర్చించే హక్కు ఈ సభకు లేదు, అవకాశం లేదు. 2. ఆ అంశం మీద మరొక రూలింగ్ ఇచ్చే అవకాశం స్పీకర్‌గారు కూర్చున్నా, డిప్యూటీ స్పీకర్ కూర్చున్నా, ఎవరు కూర్చున్నా లేదనేది తప్ప నేను డిఫరెన్షియేట్ చేయడం లేదు. ఇంకొకసారి మనవిచేస్తున్నాను. ఈ కొత్త సాంప్రదాయం మనం పెట్టి ఈ సభలో ఇచ్చిన ఎస్యూరెన్స్‌ను ఇంప్లిమెంట్ చేయలేదు కనుక ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అంటే రోజుకు 100 వస్తాయి, ఇది ఒకటి కాదు. వారు మొన్న ఒకటి చెప్పారు, నిన్న ఒకటి చెప్పారు. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజేనా? ఈ సభలో చేసే చర్చలలో వచ్చే

ఎస్యూరెన్స్‌లు ఏమైనా గవర్నమెంట్ వైపునుంచి ఉంటే అవి ఇంప్లిమెంటు కాకపోతే గవర్న మెంట్‌నుంచి ఎక్స్‌ప్లనేషను తీసుకునే దానికి లేకపోతే కారణాలు తెలుసుకొనడానికి ఎస్యూరెన్స్ కమిటీ అనేది ఉంది. You know well the functions of the Assurances Committee.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శ్రీ రోశయ్యగారు కౌల్ అండ్ షగ్దర్ కోట్ చేసారు. నాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఒక మాట చెబుతాను. The Breach of Privilege has been disallowed by the Hon'ble Speaker. I am not permitting anything. Nothing will go to the record, regarding this Privilege Motion. సెక్షన్ 304. జగపతి రావుగారూ మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- నో, నో.

(తెలుగుదేశం సభ్యులందరూ నో, నో అంటు లేచి నిలబడిరి)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకసారి స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత దానిని చర్చించే సాంప్రదాయం లేదు.

(ఇంటరప్షన్స్)

విద్యాధరరావుగారూ నేను ఏమీ భయపడటం లేదు. అది ఉన్న ప్రాక్టీసే. ఈ విధంగా మనం చర్చించుకుంటే ప్రతి ప్రివిలేజ్ మోషన్ మీద ప్రతిసారి చర్చ జరుగుతూనే ఉంటుంది. సమయం అంతా దానికే సరిపోతుంది, సబ్జక్టులు ఏమీ డిస్కస్ చేయనక్కర లేదు, డిమాండ్స్ గురించి మాట్లాడే పని కూడా లేదు మనకు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పిందంతా నేను విన్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను ఒక సిగ్నటరీని అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్‌గారు ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత నేను రూలింగ్ ఇవ్వవలసిన అవసరం లేదు. అందుచే నేను 304 తీసుకొంటున్నాను.

శ్రీ పి. జగపతిరావు:– అధ్యక్షా....

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మినిస్టర్లు చెప్పారని మీరు ఆ విధంగా చేయడం బాగుండలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రులు చెప్పారని నేను ఇవ్వడం లేదు. ఉన్న సాంప్రదాయం ప్రకారమే నేను చెప్పాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఒక సిగ్నటరీని. ఇప్పుడు మాట్లాడినటువంటి శాసనసభా వ్యవహారాల మంత్రిగారు కానీ శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు కాని ఇంకొకరు కాని వారికి ఉన్నంత న్యాయ శాస్త్ర పరిజ్ఞానం నాకు లేకపోవచ్చు. నాకున్నటువంటి పరిజ్ఞానం ప్రకారంగా నేను ఎందుకు సంతకం పెట్టానో చెబుతాను. ఈ ప్రశ్న వచ్చినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధినేత హౌసులోకి వచ్చి చాలా విస్పష్టంగా ప్రకటించిన తరువాత దానికి విరుద్ధంగా జరిగితే నా హక్కులకు భంగ కలిగినట్లుగా నేను భావిస్తున్నాను. రూలు 151 చూడండి. అనుమతినిచ్చుటకు అభ్యంతరం వచ్చినచో సభాపతి అనుమతినిచ్చుటకు అనుకూలురైన సభ్యులకు తమ స్థానాలలో లేచి నిలబడవలసిందని కోరవలెను. మరియు ఆ ప్రకారంగా 25 మందికి తక్కువ కాకుండా లేచి నిలిచినచో అనుమతి నిచ్చినట్లు సభాపతి ప్రకటించవలెను. 25 మందికన్నా తక్కువ సభ్యులు లేచి నిలబడితో సభ అనుమతి లేదని సభాపతి ఆయనకు తెలియచేయవలెను. ఇది ఉన్నటువంటి పరిస్థితి. శాసన సభ నిబంధనావళి ప్రకారంగా ఉన్నటువంటి పరిస్థితి ఇది. మన రాష్ట్ర ప్రభుత్వ అధినేత వచ్చి చాలా హుందాతనంగా ఇదే శాసనసభలో ప్రకటించారు. దానికి విరుద్ధంగా జరిగినప్పుడు ఈ శాసనసభ హక్కులకు భంగం కలిగిందా లేదా? నాకున్నటువంటి పరిజ్ఞానం ప్రకారంగా మా హక్కులకు భంగం కలిగిందని నేను మనవిచేస్తున్నాను. దీనిని మీరు అత్యంత సమర్థవంతంగా కౌల్ అండ్ షగ్దర్ ఉదహరించవచ్చు. వాస్తవాన్ని మీరు మభ్యపెట్టలేరు. దీనికి అవసరమైన సంఖ్యాబలం ఉంది. తమరు అనుమతించాలని, ఇది నా హక్కులకు భంగం కలిగిందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ప్రకటించిన తరువాత అక్కడ ప్రయివేటు వ్యక్తులు ఇళ్లు కట్టుకున్నారంటే ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి విలువ ఏమిటో, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాటకు విలువ ఏమిటో నాకు తెలియనటువంటి విషయం. అందువల్ల అనుమతించాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా.... సర్ ఐ యామ్ అన్ మై లెగ్స్.... అధ్యక్షా, తమ అనుమతితో రూల్సు ప్రకారం ఇది పద్ధతయ్యా అని చెప్పాము, ప్రిసిడెంట్స్ ప్రకారం ఇది పద్ధతయ్యా అని చెప్పాము. శ్రీ రోశయ్యగారు ప్రిసిడింట్స్ కోట్ చేశారు. అధ్యక్షా, మేము ఎరికీ కూడా – ఉపసభాపతిని కాని పేనల్ ఛైర్మన్‌ను కాని స్పీకరుకు తక్కువ అని వారు ఎట్టి పరిస్థితులలోను చెప్పలేదు. మీరు బాగా అర్థం చేసుకోండి. ఇప్పుడు మేము వారిని డిఫరెన్షియేట్ చేస్తూ వారికంటే తక్కువ వేరు అనే పద్ధతులలో చెప్పలేదు. ఆ ఛెయిర్‌లో కూర్చున్న ప్రతి ఒక్కరు స్పీకర్‌గా వారి విధులు

నిర్వర్తించవలసిందే. డిప్యూటీ స్పీకరుగా ఆ స్థానంలో ఉన్నప్పుడు స్పీకరుగా తమ విధులను తమరు నిర్వర్తిస్తున్నారు. స్పీకర్ పవర్సు విషయంలో - డైరెక్టుగా రూలింగ్స్ విషయంలో తమకు కౌల్ అండ్ షగ్దర్‌లో పేజీ 96 లోని కొన్ని వాక్యాలు చదివి వినిపిస్తాను. Sir, it is the right of the Speaker to interpret the Constitution and Rules.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, Sir.....

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am reading for his convenience. Sir, I am reading to enlighten him. Let him have the patience, to hear atleast what I am saying.

Sir, it is the right of the Speaker to intrepret the Constitution and the Rules, so far as matters relating to the House are concerned. No one including the Government can enter into any argumental controversy with the Speaker over such intrepretation. Sir, here the Speaker has taken into consideration the notice given by them. He has intrepreted the Constitution. He has intrepreted the Rules. Then he has given his ruling. After the Speaker has given his ruling, under what power these people have got, or anybody in this House has got power to question it. అనేది తమద్వారా నేను మనవి చేస్తున్నాను.

Even as per the Kaul nd Shakdar and the Parliamentary Practice also, nobody can enter into any augumental controversy with the Speaker over such intrepretation. His rulings constitute precedence by which subsequent Speakers, Members and Officers are guided. Sir, may I read sentence once again for the purpose of convenience of the Hon'ble Members. "His Rulings constitute precedence by which subsequent Speakers, Members and Officers are guided, as the precedences are collected and in course of time formulated the rules of procedure and conventions.

Sir, this is the method. Speaker's Ruling was already stated. That cannot be questions, except on a substantive motion. Sir, here there is nothing like that. There is no motion at all. They cannot question, they cannot raise that issue, once again on the floor of the House. If anybody raises it, nothing should go to the rec[illegible]d, అనేది తమద్వారా మనవిచేస్తున్నాను. యాడెడ్ టు దట్ ఇంకొక పేరాలో పేనల్ ఆఫ్ ఛైర్మన్ విషయంలో మనవిచేస్తాను. "Any Member of the Panel of Chairmen when presiding over the sitting of the House has same powers of the Speaker when so presiding.

The rulings of the Chairman are not subject to any criticism nor open to any conduct or appeal. In order that there is authoritative ruling the Chairman often observes major issues for decision by the Speaker. A reference tc Chairman's conduct while in the Chiair amount to contempt of the House" and therefore, it shows that in respects that he is the Presiding Officer of the House.

Sir, here is a case where time and again you have been repeatedly telling them that the Speaker has given a ruling on this.... Speaker has given a ruling on this. Then it is conclusive. Nobody has got a right to question it. Instead of that the Members go on repeating it and trying to raise the issue in some form or other, and not coming forward with any different motion altogether has contemplated under the rules - Sir, this should not be allowed to go on. It is contrary to rules, contrary to precedence and contrary to Parliamentary Practice.

11.50 ఉ. శ్రీ కె. విద్యాధరరావు:– రోశయ్యగారు అనలేదని అన్నారు. సవరణ చేశారు సంతోషం. నాకు ఆవిధంగా వినబడింది. కాబట్టి మీదృష్టిని అకర్షించాలని చూచాను. If objection to leave being granted is taken objection of leave being granted - మాకు తెలిసింది ఎప్పుడు? మీరు రిటెన్‌గా శాంక్షన్ తీసుకొని మాకు జవాబు పంపినప్పుడే దానిమీద We came to know that objection has been taken.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మీరు రెయిజ్ చేసినట్లయితే....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన ఒకటే కాదు లీగల్ పండిట్. ఆయన చెట్టు క్రింద ప్లీడరండి. మాకు అవకాశము ఇవ్వరా?

(Interruption)

Sri K. Vidyadhara Rao:- Are you allowing shouts like that? May I to be disturbed like this? If objection to leave being grantd is taken....

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సుబ్బారాయుడుగారు మీరు కూర్చోండి. సమరసింహారెడ్డిగారు మీరు కూడా కూర్చోండి దయచేసి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇప్పుడు ఇంకొకటి రోశయ్యగారు అన్నారు. సమరసింహారెడ్డిగారు ఇంటర్‌ప్రిట్ చేశారు. అది అస్యూరెన్స్ అని అన్నారు. నాట్ ఓన్లీ అస్యూరెన్స్,

మీరు ప్రొసీడింగ్స్ చూస్తే - The Chief Minister has categorically made a statement of the executive action taken. బోర్డు వాళ్ళు పర్మిషన్ ఇస్తే, దాన్ని స్టే చేశాము· ముందే నాడు మరల ఆఫీసర్లను పిలిచి, వారితో కనసల్ట్ చేసి, లాడ్జి పెట్టడానికి ప్రభుత్వము పర్మిషన్ ఇవ్వదని మనవిచేస్తున్నాను అని అన్నారు· It is a clear statement made by the Hon. Chief Minister knowing very well the situation. It is an executive order. యింకొకటి చూడండి· పేజీ 234 పేరా 3 - I am referring to Kaul and Shakdar Page 234 third para....

"In order to constitute a breach of privilege or contempt of the House, it is to be proved that the statement was not only wrong or misleading but it was made deliberately to mislead the House. A breach of privilege can arise only if a member makes a false statement or incorrect statement.

(స్పీకరుగారు అధ్యక్ష స్థానములో వున్నారు)

మిస్టర్ స్పీకర్:- రూలింగ్ ఇచ్చిన దానిమీద మరల ఇవ్వడం - ప్రతిసారి వార్తల్లో రిటెన్‌గా రిజెక్టయి - ప్రివిలేజి మోషన్ కాదని ఇచ్చిన తరువాత, దానిమీదనే డిస్కస్ చేయడం జరుగుతూ వుంది· సెకండరీ వెన్ ఐ సెడ్·····

(ఇంటరప్షన్స్)

మమ్మల్ను వినకుండా మాట్లాడితే నేను ఎలా చేయను· నేను దీనిలో మాట్లాడనేయడం లేదు· ఇది బాగా లేదు· దీన్ని ఎంతసేపులాగినా ఒకసారి రూలింగ్ అయిన తరువాత····

(ఇంటరప్షన్స్)

స్పీకరుగారికి రిగార్డ్ ఇవ్వాలికదా· మీ దానిమీదనే రూలింగ్ అనుకోండి· రూలింగ్ మీద రూలింగ్···

(ఇంటరప్షన్స్)

డెప్యూటీ స్పీకరుగానీ ఎవరయినా ఇస్తే····

(ఇంటరప్షన్స్)

మీరిచ్చిన ప్రివిలేజ్ మోషన్ చెప్పిన తరువాత 47 మినిట్స్····

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- డిప్యూటీ స్పీకర్‌గారు మేము చెప్పింది అంతా విని వెళ్ళి పోయారు. వారంతా విన్నారు. ఇప్పుడు తమరు వచ్చారు. మేము చెప్పింది మరల....

(ఇంటరప్షన్స్)

రాగానే ఏమన్నారంటే, అస్యూరెన్స్‌కు ప్రివిలేజి మోషన్‌కు తేడా తెలియకపోతే ఎలా అన్నారు. It is not an assurance. Please listen Sir. There are two different things. Assurance is something different from administrative action or an executive action. Hon. Chief Minister categorically announced in the House, the action taken by him. There is a subtle difference between an assurance and the action taken.

Mr. Speaker:- Breach of privilege against the Chief Minister is disallowed.... I hope the subject you brought to the notice is not allowed. This should not be raised again.

Sri K. Vidyadhara Rao:- It is why we are raising it. You have given a ruling....మా అనుమానాన్ని తీర్చండి. మా అనుమానము మీద వారు (డిప్యూటీ స్పీకర్) రూలింగ్ ఇవ్వకుండా, వెళ్ళారు. మీరు వచ్చారు. మమ్మలను చెప్పుకోనీయండి. You have rightly said, non-implementation of assurance from proper construction in Tirumala you have presumed it to be an assurance. I would like to draw the attention of the Chair. I would like to reproduce the statement. It is not an assurance. It is....అని మీరు ఇచ్చారు.

Mr. Speaker:- No, No it is an assurance on the floor of the House.

Sri K. Vidyadhara Rao:- No, Sir. It is an action taken by the Hon'ble Chief Minister which was taken in the House. హౌస్‌లో వారు ఏదయితే చర్యలు తీసుకున్నారో, దానికి భిన్నంగా జరిగింది. దీన్ని ముఖ్య మంత్రిగారి దృష్టికి తెచ్చినా హౌస్‌లో వున్న చర్యలు తీసుకోకుండా వుండే విధానము పాటిస్తూ వుంటే, ప్రయివేటు కట్టడాలు కొనసాగుతూనే వుంటాయి.

Mr. Speaker:- I hope, you will leave the thing here.

శ్రీ కె. విద్యాధరరావు:- కౌల్ అండ్ షక్దర్ ప్రొసీడింగ్స్ చదువుతాను. Sir, if you bear with me for one minute I would like to tell you why it becomes a breach of privilege of the House.

Mr. Speaker:- Not necessary. It will not come under breach of privilege.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి ఒకసారి విని రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ ఇచ్చాను కదా!

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఇచ్చారు. మాకు చెప్పుకునే అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు ఒకవేళ - మా అభిప్రాయం ఇది. తమరు ఒకవేళ పొరపాటు పడి వుంటారేమో, కన్సిడర్ చేయమని ప్లీడ్ చేయటానికి మీ దృష్టిని ఆకర్షించడానికి - Don't I have the privilege? మీరు దీనిమీద శ్రద్ధ తీసుకొన్నందుకు....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- You have already said it. I have already followed it. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్‌కి మీరు ఇక్కడ అస్యూరెన్స్ ఇచ్చిన దానికి సంబంధము లేకుండా, అస్యూరెన్స్ అనుకొంటున్నారు. ఇక్కడ జరిగినా కూడా, కన్సిడరేషన్ జరుగుతున్నదని మీరు నోటీసు ఇచ్చారు. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద రెజెక్ట్ చేయవద్దని మీరు అన్నారు. నేను ఫాలో అవుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు అభినందించారు. ఒకసారి చూడండి సార్ వినడానికి ఇబ్బంది ఏముంది? బోర్డు వారు పర్మిషన్ ఇస్తే దాన్ని స్టే చేశాము.

(ఇంటరప్షన్స్)

మండే మరల ఆఫీసర్లను పిలిచి, వారితో కన్సల్ట్ చేసి, పైన లాడ్జీలు కట్టడానికి ప్రభుత్వము పర్మిషన్ ఇవ్వదని మనవిచేస్తున్నాను, దీన్ని గురించి ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదు. దీనిపై ఇంత శ్రద్ధ తీసుకొన్నందుకు సంతోషిస్తున్నాను అని అన్నారు. మేము ముఖ్యమంత్రిగారిని అభినందించాము. ఆ అభినందనను మీరు గుర్తించడం లేదు. మేము వారి దృష్టికి తెచ్చినందుకు మమ్మలను ముఖ్యమంత్రిగారు అభినందించారు.

మిస్టర్ స్పీకర్:- అభినందించారు, సంతోషం. కానీ నేను డిస్ఎలో చేశాను అభినందన వుండనీ, ఏమైనా వుండనీ.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు సభ దృష్టికి తెచ్చినందుకు మమ్మల్ను అభినందించారు.

Mr. Speaker:- When I disallowed it. I request the Members to stop it and not to raise it again.

శ్రీ కె. రోశయ్య:- వారిప్పుడు మాట్లాడుతూ, ఏమన్నారంటే, మీరేమైనా పొరపాటు పడారేమో రీ కన్సిడర్ చేయండని అపీల్ చేస్తున్నానని అన్న వర్డ్ - There are two things Sir. First, he must withdraw that word. Speaker's ruling is final. స్పీకరుగారు ఆఫ్టర్ కేర్‌ఫుల్ కన్సిడరేషన్ ఇచ్చిన రూలింగ్‌నే తప్పు, పొరపాటు పడ్డారేమో అని ఒక సభ్యుడు స్పీకరుగారిని ఉద్దేశించి అనడం గౌరవప్రదం కాదు. మా ఇద్దరికే కాదు. సభలో వున్న అందరికీ కూడా. నిబంధనలకు విరుద్ధంగా జరిగే చర్చ అంతా అడ్డగోలు చర్చే అవుతుంది.

Sri K. Vidyadhara Rao:- Is it an allegation Sir?

Sri K. Rosaiah:- Yes.

Mr. Speaker:- You do not argue (Mr. Vidyadhara Rao) I should not allow anything. నేను మీరు చెప్పిన కౌల్ అండ్ షగ్దర్ విన్నాను. 304 గానీ ఏమీ రావు.

శ్రీ కె. రోశయ్య:- నియమనిబంధనలతో నిమిత్తం లేకుండా ఒక రూలు కూడా కోట్ చేయకుండా మీరు మాట్లాడిందంతా సబబైనది కాదు. స్పీకరుగారు రూలింగ్ ఇచ్చిన తరువాత....

(ఇంటరప్షన్స్)

12.00 మ. శ్రీ కె. విద్యాధరరావు:- ఆయనే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా....

Mr. Speaker:- It is not at all good. You are once in the Panel of Chairmen. మీరు ఎట్లా రెయిజ్ చేస్తారు. రూలింగ్ మీద కూడా మేము మాట్లాడి అంతా చేసుకుంటాము అంటే, మేము అన్నదే సాగాలంటే ఎట్లాగ? Sometimes you have to leave. When Speaker says, 'leave it', you have to leave it.

శ్రీ కె. రోశయ్య:- దీనిమీద ఫర్‌దర్ చర్చ జరగకూడదు. జరగడం పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాను. కోరాను, వారు కూర్చుంటారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నిబంధనలకు వ్యతిరేకం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- లేకుంటే నేను అడ్జరన్ చేసి పోతాను.

Sri K. Rosaiah:- Now, I am moving the motion. Give me permission to move the motion under rule 289, to put a stop to this type of discussion. It is not proper at all. Let us go to the other subject. I request the Speaker to pérmit the motion. If the Speaker feels it necessary, you take the opinion of the House and conduct the business. I am moving the motion under 289.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- నాట్ నెససరీ, వారు కూడా చెప్పారు. నాగేశ్వరరావుగారు మీరు ఒకసారి. వెన్ ఐ సెడ్ ఇట్.....

శ్రీ కె. విద్యాధరరావు:- మెజారిటీ ఉంది. అందరిని సస్పెండ్ చేయండి.

శ్రీ కె. రోశయ్య:- మెజారిటీ ఉండి కూడా సభా సాంప్రదాయాలు బాగుండాలనే గంట సేపటి నుంచి ఓపికగా కూర్చున్నాము. స్పీకర్‌గారి రూలింగ్‌నే క్వశ్చన్ చేస్తున్నారు. స్పీకర్‌గారి రూలింగ్ మీద గంటసేపటి నుంచి.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Not to go on this subject.

Sri K. Rosaiah:- Sir, I have moved the motion under 289.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- మోషన్‌ను కూడా మూవ్ చేయనివ్వకుండా మీరు ఒక్క మాట వినాలి. ఇప్పుడు కూడా ఆ సబ్జక్టు విడిచిపెట్టండి. దయచేసి విడిచిపెట్టండి. Then I have to take that.

Sri K. Rosaiah:- Sir, I have moved the motion. I want a ruling on the motion. I have moved a motion with your permission under 289.

మిస్టర్ స్పీకర్:- 289 రూల్ మూవ్ చేశాక నేను ఏమి చెయ్యాలి చెప్పండి.

(ఇంటరప్షన్స్)

కౌల్ అండ్ షక్ధర్ నేను చూశాను. నాగేశ్వరరావుగారు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- ఇబ్బంది పెట్టడం, సబ్జెక్టు విడిచిపెట్టం మేము చెప్పేదే సాగాలంటే బాగాలేదు.

Sri K. Vidyadhara Rao:- I seek a clarification Sir. ఎప్పుడయితే ప్రభుత్వానికి ఏద్కైనా ఇబ్బందికరమ్కైనటువంటి పరిస్థితి వస్తే మీకు మెజారిటీ ఉందని 289 మూవ్ చేస్తే తమరు అనుమతిస్తామని అంటే ఇంక మేము ఏమి చెప్పేది? ఈ హౌస్ ఎందుకు, ఈ ప్రజాస్వామ్యం ఎందుకు?

శ్రీ కె. రోశయ్య:- మాకు ఇబ్బందికరమ్కైన పరిస్థితిలేదు. ప్రజలందరు మన వైపు చూస్తున్నారు. శాసనసభ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నాము, ఇది పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

స్పీకర్‌గారి రూలింగ్ ఫ్లపుట్ చేసే దానికి ప్రయత్నం చేస్తున్నాము. సభా నిబంధనలకు గౌరవంలేదు సాంప్రదాయాలకు గౌరవంలేదు. అడ్డుకొనే దానికి ప్రయత్నం చేస్తున్నాము. కనుక సభను గౌరవప్రదంగా నడిపించే దానికి 289 మోషన్ మూవ్ చేస్తున్నాను. రూలింగ్ కాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ ద్వారా రోశయ్యగారిని....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇక మళ్ళా లేసుకొని.... Now, I will have to ask him. I hope, you will not rise again.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ రూలింగ్‌ను మేము వ్యతిరేకించే సమస్య లేదు. మేము ఒక్టే చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- ఎక్కడ? Not to talk anything on this.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దానికోసం, రోశయ్యగారు 289 మూవ్‌చేసి ఈ సభా సాంప్రదాయాలను....

మిస్టర్ స్పీకర్:- 60 నిముషాలు తీసుకొని కూడా మళ్ళా....

Sri P. Nageswara Rao:- He has got every right. కానీ ఆ రూరల్ మూవ్ చేసి డిస్కషన్‌లోకి వచ్చాము, అభిప్రాయం వద్దు అంటే....

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు అభిప్రాయం తీసుకుంటే కూర్చోవాలి కదా!

శ్రీ పి. నాగేశ్వరరావు:- కూర్చుంటాము. కౌల్ అండ్ షక్‌ధర్ ఒక్క నిముషం చదివి వినిపించడానికి అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్:- ఒక నిముషం కల్పిస్తే సబ్జక్టును అవనేయకుండా చేస్తారు.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు, దయచేసి వినండి. తమరు లేరు ఇందాకటి నుంచి. ఆ మధ్యలో వచ్చారు. ఒక అంశం మీద స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత the decision of the Speaker was communicated in writing, దానిప్పైన క్వశ్చన్ చేయడానికి వీలుందా? There must be an end to these things.

శ్రీ పి. నాగేశ్వరరావు:- లేదు.

Sri K. Rosaiah:-The decision of the Speaker was communicated in writing. దాని తరువాత చర్చ ఏమిటండి?

Mr. Speaker:- Now, I hope....

Sri K. Rosaiah:- There must be an end to these things.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను ధిక్కరించకుండా మాకు ఉన్న అభిప్రాయాన్ని....

మిస్టర్ స్పీకర్:- మీరు విన్నారు. వారిని మూవ్ చేయమనాలి, అంత దూరం పోతుంది. మీరు చెప్పినా కూడా వినడం లేదు.

Sri A. Dharma Rao:- The principle of resjudiciata should be followed, by the Legislature as well as Judiciary. When once a matter is decided and when once a ruling is given, it cannot be reopened.

Sri P. Nageswara Rao:- We will abide by your ruling sir. You have inherent powers.

Mr. Speaker:- Please take your seat.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీకు ఇన్‌హెరెంట్ పవర్స్ వున్నాయి. మీ రూలింగ్‌ను ఎబైడ్ చేస్తాము.

Mr. Speaker:- Please take your seat.

Sri A. Dharma Rao:- A ruling has already been given. The principle of resjudicata should be followed.

శ్రీ పి. నాగేశ్వరరావు:- త్వరగా 304కి పోవడానికి నేను ఒక మాట చెపుతాను. మీ రూలింగ్ తూ.చ తప్పకుండా పాటిస్తాము. రోశయ్యగారు మోషన్ మూవ్ చేయకుండా అందరికీ సహకరిస్తాము కౌల్ అండ్ షక్థర్ ఒక నిమిషం చదివి వినిపిస్తారు. మీ రిక్వెస్ట్ మేము కాదనడం లేదు. అంతదూరం వెళ్ళకండి ఒక నిముషములో రూలింగ్ చదివి కూర్చుంటారు.

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిముషములో కూర్చునే పద్ధతి ఎప్పుడయినా ఉందా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- నిజంగా కూర్చోకపోతే మేము బయటకు వెళ్ళిపోతాము. మీకు కోపరేట్ చేస్తాము. ప్లీస్ ఐ రిక్వెస్ట్.

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిముషములో మీరు పూర్తిచేసి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక్క నిముషములోనే చదువుతారు.

మిస్టర్ స్పీకర్:- ఐ కాన్ట్ హెల్ప్. నేను ఆ రూలింగ్ మీద పోను. చదివినా కూడా పనికిరాదని చెప్పి డిజిఎలొ చేయవలసి....

శ్రీ కె. విద్యాధరరావు:- ఇదేమి న్యాయం? చదవకుండానే పనికి రాదని, ముందే మీరు....

మిస్టర్ స్పీకర్:- నేను ఎలా ఎందుకు చేయను అంటే 289 మూవ్‌చేసి మీరు చదివింది విని అది పనికిరాదనే చెప్పాలి కదా నేను.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు దయచేసి ఒకసారి రికార్డు చూడండి. మీరు చదవకుండా ముందే మీరు ఇస్తారా? If justice is not done, at least it should seem to be done.

Mr. Speaker:- All right. Justice will be there. Genuine judgement would be there.

శ్రీ కె. విద్యాధరరావు:- జస్టిస్ జరగకపోయినా జస్టిస్ జరుగుతున్నట్లుగా, నడిపించే విధముగా అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటారు అంటారు, ఎట్లా కూర్చుంటారు, మీరు టైమ్ చూడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఒక్క నిముషములో చదువుతాను. మీరు మాకు కమ్యూనికేట్ చేశాకే, మీరు లేదు, ఇవ్వలేదనే సంగతి మాకు తెలిసింది. మీరు హౌస్‌లో ఎనౌన్స్ చేయలేదు. You have sent it to our rooms. "If objection to leave is granted is given..... అని చెప్పి క్లాజ్ ఉంది. 151(2)లో 25 మంది లేచి నిలుచుంటే అవకాశం వుంది. మరి బిజినెస్ రూల్స్‌కి అనుమతి మీరు ఇవ్వమనంటే మేము ఏమి చేయము? "If objection to leave is granted shall remain...

Mr. Speaker:- Is it in Kaul and Shakdar?

Sri K. Vidyadhara Rao:- Page 234.

Mr. Speaker:- I know it.

శ్రీ కె. విద్యాధరరావు:- కౌల్ అండ్ షక్ధర్ పేజీ 234 చూడండి. In order to be a breach of privilege, it has to be proved that the statement was not only wrong or misleading but it was a matter deliberately misleading the House. ఇప్పుడు ఒకసారి ఆలోచించండి. ఇక్కడ మేము తిరుమల హిల్స్ మీద ప్రైవేటు కట్టడాలు కడుతున్నారని సోదరసభ్యులు డాక్టర్ రాజేశ్వరరావుగారు లేపితే ముఖ్యమంత్రిగారు ఎంతో ఆందోళనతో, చాలా ఆవేశముతో ఆయన ఛాంబర్స్‌లోంచి వచ్చారు. He was very much deliberate; we can see that impression in his face. ఆయనకు ఎంతో బాధకలిగి 'నో' ఇటువంటిది ఇప్పుడు లేపుతున్నారా, వారము పది రోజుల క్రితమే మా దృష్టికి వచ్చింది. నేను స్టే చేశాను అని కేటగారికల్‌గా చెప్పారు. అంతటితో ఆగలేదు. సోమవారం నాడు అధికారులను పిలిపించి ఇటువంటి పర్మిషన్ ఇవ్వము అని కేటగారికల్‌గా చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారు, చూడండి.

Sri K. Vidyadhara Rao:- So, it becomes deliberate. It is not only misleading but deliberately to mislead the House. A breach of privilege can arise only when the Member or the

Minister makes a false statement. ఆయన ఒకే ప్రక్కన స్టే ఇచ్చామంటున్నారు సోమవారం నాడు అధికారులను పిలిచి పర్మిషన్ ఇవ్వనేయమని చెప్పి చెప్పారు. ఇప్పుడు కట్టడాలు జరుగుతున్నాయి. I- it not a false statement Sir? అందుకని దయచేసి పర్మిషన్ ఇవ్వాలని తమకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు మీ మాట మీరు నిలబెట్టుకోండి.

Mr. Speaker:- Nobody should question the direction or the ruling of the Speaker.

12.10 మ. శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రూలింగ్‌మీద రూలింగ్ ఏమిటి? యూ హావ్ ఆల్‌రెడీ రూల్డ్ ఇట్....

మిస్టర్ స్పీకర్.- రూలింగ్ మీద క్వశ్చన్ చేయకూడదు, నెక్స్ట్ సబ్జెక్ట్ తీసు కొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సభలో చీఫ్ మినిస్టరుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ తప్పని రోశయ్యగారు అంటారా?.....

మిస్టర్ స్పీకర్:- 304 తీసుకొంటున్నాను....

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఈ చర్చను ఇంతటితో ముగించాలని రెజల్యూషన్ మూవ్ చేయమనండి, మాకేమీ అభ్యంతరం లేదు, మేము వద్దనడం లేదు.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:- రూలింగ్ గురించి క్వశ్చన్ చేయకూడదు. నేను నాగేశ్వరరావుగారి నుంచి ఎస్యూరెన్స్ తీసుకొని అవకాశం ఇస్తే ఇట్లా చేస్తే ఎట్లా? ఎవరూ వినడం లేదు, నేను మీమాట, మీ మాట, మీ మాట వినాలి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారిని మోషన్ మూవ్‌చేయమనండి....

(శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు మొదలైన వారంతా నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:- మొదట మోషన్ మీరే వద్దన్నారు, ఇప్పుడు కావాలంటున్నారు, వాట్ కెన్ ఐ డు? ఐ కాంట్ హెల్ప్....

Sri K. Rosaiah:- Sir, please permit me to move a motion under Rule 289....

Sri K. Vidyadhara Rao:- We press for division.

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులు విద్యాధరరావు ఈ ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. He is not interested in conducting the Business in this House.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు మైక్ ఇవ్వండి. ఐ వాంట్ టు గో ఆన్ రికార్డ్. లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిస్టరుగారు రూల్ 289 క్రింద మోషన్ మూవ్‌చేసారు. చాలా అసభ్యకరంగా రిజల్యూషన్‌ను మూవ్‌చేశారు కాబట్టి నేను డివిజన్‌ను కోరుతున్నాను. We are pressing for division on that moiton....

శ్రీ పి. జగపతిరావు:- అధ్యక్షా, మైక్ ఎందుకు ఇస్తున్నారు.

Sri K. Vidyadhara Rao:- We are pressing for division. You decide on majority. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో స్టేట్‌మెంట్ చేసి దానిని నిలుపుకోలేక పారిపోయే విధంగా మీరు మోషన్‌ను మూవ్ చేస్తారా?....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఎన్నోసార్లు చెప్పాను, పారిపోవడం వారికి అలవాటు. వారి నాయకుడికి శాసనసభలో కాలుపెట్టడానికి ఆత్మస్థయిర్యం లేకుండా వీధిలో తిరుగుతున్నాడు. మీ నాయకుడు పారిపోయాడు, శాసనసభా ప్రాంగణంలోకి వచ్చి రొపనికి రాలేదు.....

Sri K. Vidyadhara Rao:- I have confidence that my colleagues in the House will not support this Motion. So we are pressing for division.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ, మీరు ఒక్క సెకండ్ అని టైం ఇప్పించి ఈ పని చేశారు.....

శ్రీ కె. విద్యాధరరావు:- ఉయ్ ప్రెస్ ఫర్ డివిజన్, డిలే చేయడం బాగాలేదు....

మిస్టర్ స్పీకర్:- డిలే ఉన్నా లేకున్నా అటు మంది ఎక్కువే ఉన్నారు, అటుకూడా ఇండిపెండెంట్స్ ఎక్కువే వున్నారు.....

శ్రీ కె. రోశయ్య:- మీ బిహేవియర్ బాగాలేదట, దీనికి హద్దు లేకుండా పోతోంది. ఇందాకనేమో స్పీకర్‌గారు పొరపాటుపడ్డారని అన్నారు, ఇప్పుడేమో బిహేవియర్ బాగాలేదట....

(అంతరాయం)

Mr. Speaker:- I do not allow all these things to come to the paper. Let us go to 304.

(ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి)

మీరు ఇంకొకరిని రానివ్వరుకదా?....

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, ముఖ్యమంత్రిగారు సభలో స్టేట్‌మెంట్ చేస్తారు కాని దానిని ఇంప్లిమెంట్ చేయరా? 'నేను సోమవారం నాడు అధికారులను పిలిపించి చెపుతాను, పర్మిషన్ ఇవ్వము' అని ఇట్లా చేస్తారా?....

మిస్టర్ స్పీకర్:- (శ్రీ కె. విద్యాధరరావుగారిని ఉద్దేశించి) నేను నాగేశ్వర రావుగారు అడిగితే, మీతో ఒక్క సెకండ్‌లో పూర్తిచేయించమని చెప్పి అవకాశం ఇస్తే మీరు ఇట్లా అన్‌డ్యూ ఎడ్వాంటేజ్ తీసుకొని రూల్‌ను బ్రేక్‌చేయడం బాగాలేదు....Nothingelse There are many other subjects.

Sri K. Vidyadhara Rao:- We would like the people to know.

శ్రీ కె. రోశయ్య:- ప్రజలు తీర్పు ఇస్తారు, ప్రతిరోజూ చెపుతున్నాం, తీర్పుకు అందరం తయారుగా ఉన్నాం, ప్రజల తీర్పును ఎవరూ అడ్డుపెట్టలేరు, నీ చెయ్యి అడ్డం పెట్టలేవు, మా చెయ్యి అడ్డం పెట్టలేము....

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీ నలుగురూ రూల్ ఫాలో కానీ వారు మందికేమి రూల్ చెపుతారండీ? చప్పుడుచేయక సీట్లో కూర్చోండి. When you do not follow the rule, resume your seats.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇందులో కొంతమంది క్షణ క్షణం అడ్డుతగులుతూ సభా కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నారు. తమరు స్పీకర్‌గా వారిపై చర్యతీసుకొని సభను నడపాలని ప్రార్థిస్తున్నాను.....

శ్రీ కె. విద్యాధరరావు:- డివిజన్ చేయండి....

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పనివ్వరుకదా? డివిజన్ కూడా చేస్తున్నాను....

శ్రీ పి. నాగేశ్వరారవు:- మోషన్ మూవ్‌చేయించి, డివిజన్ చేసి, మిగతా అంశాలు తీసుకొందాము.... రోశయ్యగారు మోషన్ మూవ్‌చేస్తున్నారు, మేము డివిజన్ కోరుతున్నాం, దేర్ ఎండ్స్ ది మేటర్.... దేర్ యీజ్ ఏ డెమొక్రటిక్ ప్రొసీజర్....

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రతిసారీ డెమొక్రటిక్ ప్రొసిజర్ ఫాలో అయితే బాగానే ఉండేది.

శ్రీ పి. నాగేశ్వరారవు:- ఇప్పుడు ఫాలో అవుతాం, డివిజన్ కోరుతున్నాం, మాకు మెజారిటీ లేదని తెలిసి కూడా డివిజన్ కోరుతున్నాం. ఓడిపోయినా ఫరవాలేదు....

శ్రీ కె. రోశయ్య:- ఓడిపోవడం కాదు, మీరు ఒక్కసారి గుర్తుతెచ్చుకోండి, మీ మాట ప్రకారం వారు (విద్యాధరరావుగారు) మాట్లాడడానికి స్పీకర్‌గారు అనుమతిచ్చారు, మీరు ఒక్క నిముషం అన్నారు, కాని ఎంతసేపు తీసుకొన్నారండీ?....

శ్రీ పి. నాగేశ్వరారవు:- సర్, అవసరానికి మించిన ఛాలెంజెస్ జరుగుతున్నాయి....

శ్రీ కె. రోశయ్య:- ఛాలెంజెస్ కాదు, మీకు సబ్మిట్ చేస్తున్నాను. మీరు ఒక్క నిమిషం అన్నారు, మేము ఏమీ మాట్లాడకుండా కూర్చున్నాం, కాని అది అమలు జరిగిందేమో చెప్పండి.....

పి. నాగేశ్వరరావు:- అందువల్ల మోషన్ మూవ్‌చేయడానికి మేము ఒప్పుకొన్నాం.

శ్రీ కె. రోశయ్య:- మీరు పిక్చర్‌లోనే లేరు కాబట్టి మీరు ఓడిపోవడం అని కాదు, మీ మాటను గౌరవించని వారివైపు మీరు ఎందుకు ఉంటారు? మేము అట్లా అనుకోం కూడా....

శ్రీ పి. నాగేశ్వరారవు:- 289 రాకూడదనే మేము కోరుకొన్నాం, కాని వచ్చిన తరువాత ఎవరి అభిప్రాయాలు వారు చెప్పాలికదా?....

Mr. Speaker:- I have already put this for voting.

శ్రీ పి. పెంచలయ్య:- అధ్యక్షా, మేము చెవులు ఇన్స్యూర్ చేసుకోవాలి. ఇటు, అటువైపు వాల్యూం కొంచెం తగ్గించకుంటే చెవులు పగిలిపోతాయి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ పొల్యూషన్ రెండు వైపులా వుంది....

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, కొంతమంది సీట్లలో లేనివారు వస్తున్నారు....

శ్రీ కె. రోశయ్య:- సర్, బెల్ కొట్టండి, ప్రొసీజర్ ప్రకారం తమరు బెల్ కొట్టాలి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- దివాకర్‌రెడ్డిగారు లేరు, ఇప్పుడు వచ్చారు....

శ్రీ కె. రోశయ్య:- రూల్స్ ప్రకారం తమరు బెల్ కొట్టాలి....

మిస్టర్ స్పీకర్:- బెల్ కొడదాం. కాని నాగేశ్వరరావుగారు దీనిని లీడ్‌చేసి పాడు చేశారు....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఏం చేశామండీ...

మిస్టర్ స్పీకర్:- మీరు కాదండీ....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాగేశ్వరరావుగారు మాత్రం ఏం చేశారు? మాట్లాడితే వారు రూల్ 289 అంటున్నారు, మేము కానివ్వండి అంటున్నాం....

మిస్టర్ స్పీకర్:- మీరు ఏదైనా చెపితే అది ఫాలో అయ్యేట్టుగా ఉండాలి.....

రాజగోపల్‌గారూ, ఏమిటిది ఇలా మాట్లాడే అలవాటు దౌర్భాగ్యం, ఏంచేస్తాం?....

12.20 మ. Mr. Speaker:- I have already put this one for vote.

Sri A. Dharma Rao:- Before that, as I had already been submitting, the principle of res-judicata has to be examined. It is for the Chair. When once a ruling has been given....

Sri K. Vidyadhara Rao:- Are they going back?

Sri A. Dharma Rao:- The principle of res-judicata has to be followed. That is what I have been requesting from the very beginning. I request the Hon'ble Speaker to consider that.

Sri K. Rosaiah:- I have moved not ones. I have moved the motion half a dozen times.

(Voting bell was rung)

Mr. Speaker:- The question is:

"That the motion under rule 289 'that the question be now put' is for the consideration of the House."

The motion was carried.

(Sri K. Vidyadhara Rao pressed for division) and the House then divided).

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- శ్రీ జీవన్‌రెడ్డి, శ్రీమతి గీతారెడ్డి వచ్చారు····

(కౌంటింగ్ జరుగుతుండగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి మరియు శ్రీమతి గీతారెడ్డి సభలోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్:- వి ఆర్ నాట్ కౌంటింగ్ దోజ్ టు ఓట్స్· యీ పద్ధతిగా మీరు చేసి శాసనసభను నడవనీయకుంటె ఎట్లా?····

Ayes - 70, Noes - 46, Neutrals - Nil. The motion was carried and 'question now put has been carried."

Next discussion on matter under Rule 304.

### రూలు-304 క్రింద సభా దృష్టికి తీసికొనివచ్చిన విషయము

### హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గురించి

శ్రీ వి· జగపతిరావు (కరీంనగర్):- యీ రోజు రాష్ట్రంలో చాలా గ్రామాలలో, మునిసిపాలిటీలలో, హైదరాబాదు సిటీలో చాలా దయనీయపరిస్థితి నెలకొన్నది అని చెప్పడానికి విచారిస్తున్నాను· ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అమలుజరుగుతున్నప్పటికీ చాలా వరకు పట్టణాలలో, ప్రజలు ఖాళీచేసే పరిస్థితులు ఏర్పడ్డాయని మనవిచేస్తున్నాను· కరీంనగర్ పట్టణంలో దాదాపు 4 రోజులకు ఒకసారి నీరు యిచ్చే పరిస్థితి ఏర్పడింది· కరీంనగర్ పట్టణం నుంచి చాలా మంది ఖాళీ చేసిపోవడం జరిగినటువంటి విషయం· ముఖ్యంగా రాష్ట్రంలో 27 వేల గ్రామాలలో త్రాగు నీటి సమస్య చాలా ఉధృతంగా వున్న విషయాన్ని నేను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· ముఖ్యంగా, నా నియోజకవర్గంలో వుండే కరీంనగర్ పట్టణంలో దాదాపు 4 సంవత్సరాలుగా త్రాగునీటి ఎద్దడి వల్ల చాలా క్లిష్ట పరిస్థితి ఏర్పడింది· గత రెండు మాసాలుగా కరీంనగర్ ఏరియా, పట్టణం నుంచి చాలా మంది వెళ్ళిపోయే పరిస్థితి వున్నది· గ్రామాలలో దయనీయ స్థితి, శోచనీయమైన స్థితి వున్నది· ధర్నాలు జరుగుతున్నాయి, హంగర్ స్ట్రయికులు జరుగుతున్నాయి· ప్రభుత్వంపైనా

నా పైనా కూడా ప్రజలు ఎంతో ఒత్తిడి చేస్తున్నారు. దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాను. మరొక లాంగ్‌టర్మ్ స్కీమ్ శాంక్షన్ చేశారు. అది ఇంతవరకూ ఇంప్లిమెంటేషన్ చేయడం లేదు. టెంపరరీగా, అడ్‌హాక్‌గా సమ్మర్‌కొరకు అయినాక త్రాగడానికి, వారిని ఆదుకోవడానికి ఏర్పాటుచేయాలి. కరీంనగర్‌లో ఖాళీచేసే పరిస్థితి ఏర్పడుతున్నదని మనవిచేస్తున్నాను. గ్రామాల్లో వుండే మంచినీటి సమస్య ఆలోచన చేసినప్పుడు దాదాపు 27,379 గ్రామాలలో 7860 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలుగా వున్న సంగతి తెలుసు. వాటికొరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో స్కీమ్‌లు టేకప్ చేయడం జరిగింది. ఒకసారి బడ్జెట్ వైపు చూస్తే సెవెంత్ ఫైవ్ ఇయర్ ప్లానులో పెట్టిన ఎక్స్‌పెండిచరు కంటె, ఎయిత్ ఫైవ్ ఇయర్ ప్లానులో దాదాపు రెండింతలు బడ్జెట్ ఇంక్రీజ్ చేయడం జరిగింది. ఎక్స్‌పెండిచరు చెప్పుతున్నాను - 1985-86 నుంచి 1989 నుంచి 1990 వరకు 268 కోట్లు ఖర్చు చేస్తే - గత నాలుగేళ్ళలో దాదాపు 500 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అయినా కూడా ఈ సమస్య చాలా క్లిష్టమైన సమస్యగా కొన్ని గ్రామాల్లో వున్నది. ఇదివరకు తయారుచేసిన పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ ఫేల్ కావడం కొత్తగా స్కీమ్స్ చేపట్టినా బడ్జెటు లేకపోవడం - చెడి పోయిన పంపుసెట్లు రిపేర్ చేయక పోవడం, కొత్తగా బోర్‌లు వేయకపోవడం వల్ల గ్రామాల్లో పరిస్థితి చాలా క్లిష్టంగా వున్నదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటె, గత సంవత్సరం 137 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. ఈ సంవత్సరం కూడా 137 కోట్లు మాత్రమే పెట్టినందుకు నేను తమ దృష్టికి తెస్తున్నాను. తప్పకుండా, ముఖ్యమంత్రిగారు కూడా విచారణ చేసి ఇంకో 100 కోట్లు అయినా 27 వేల గ్రామ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌లో ఇంక్రీజ్‌చేయాలని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, 112 మునిసిపాలిటీలలో దాదాపు 58 మునిసిపాలిటీలలో మాత్రమే 40 శాతం జనాభాకు నీరు అందించే పరిస్థితి వున్నది. మిగతా 54 మునిసిపాలిటీ లలో చాలా క్లిష్ట పరిస్థితి నెలకొనివున్నది. ఇంతవరకు యిక్కడ స్కీమ్స్ ఫెయిల్ అయినాయి. ఎన్ని బోర్లు వేసినాకూడా మునిసిపాలిటీల్లో చాలా ప్రజానీకానికి నీరు సప్లయి కావడం లేదు. వాటి విషయంలో కూడా బడ్జెట్ తక్కువ కేటాయింపులు జరిగాయి. నాలుగు కోట్లు పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుకు ఇవ్వడం చాలా శోచనీయంగా వున్నది. కనీసం 10 కోట్లు అయినా ఇవ్వాలి. లేనిచో, 112 మునిసిపాలిటీలలో పని జరిగే అవకాశం లేదు. ఎందుకోగాని ప్రభుత్వం దీని విషయంలో ఆలోచన చేస్తున్నదా లేదా? ఫైనాన్సు మినిస్టరుగారి దృష్టికి తెస్తున్నాను. 112 మునిసిపాలిటీలలో బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా వున్నాయి. దాని విషయంలో మరొక్కసారి పునరాలోచన చేయాలని ఈ సమ్మర్ మంత్స్‌లో అయినా, మూడు మాసాల విషయంలో ప్రత్యేకంగా బడ్జెట్ కనీసం 10 కోట్లు అయినా అదనంగా డ్రాట్‌ప్రోన్ ప్రోగ్రామ్ క్రింద ప్రొవైడ్ చేసింది కాకుండా కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. హైదరాబాదు మెట్రోపాలిటన్ సిటీలో కూడా దాదాపు 40 శాతం జనాభాకు మాత్రమే దినం తప్పించి దినం నీరు యిస్తున్నారు. అది కూడా, మొదట 50 కోట్లు యిస్తామని, హైదరాబాదు ఏరియాలో 10 కోట్లు కూడా యిచ్చే పరిస్థితి లేదు.

"హైదరాబాద్- సికిందరాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచి నీటి కొరతను గురించి."

హైదరాబాదు విషయంలో బడ్జెట్ ఇన్‌క్రీజ్ చేయాలని కోరుతున్నాను. కృష్ణా జలాల విషయం ఆలోచిస్తే, ఎందుకోగాని, యీ ప్రాజెక్టు – ఏదో దురదృష్టం మొదటినుంచి వస్తున్నది. 1991లో మొట్టమొదటగా హైదరాబాదు పట్టణానికి కృష్ణాజలాలు తీసుకురావడానికి ప్రతిపాదనలు చేశారు. 1971 నుంచి 1983 వరకు, 1985 నుంచి 1986 వరకు కూడా శ్రీశైలం ఆటోమిక్ పవర్ ప్లాంటు వస్తుందనే పూచీతో ఉండే ఆ ప్రాజెక్టు పోయింది. 1986లో మరొక్కసారి కృష్ణా జలాలను హైదరాబాదుకు తీసుకురావడానికి అని చెప్పి, ఎక్స్‌పర్ట్ కమిటీని తెలుగుదేశం పంపించింది. పబ్లిక్ ఒపీనియన్ యివి అన్నీ అయిన తరువాత, ఎలక్షన్స్ వచ్చే సమయానికి హైదరాబాదు సిటీకి స్కీమ్ శాంక్షన్ చేశారు కాని, ఫండ్స్ పెట్టకుండా, బడ్జెట్ కేటాయింపు చేయకుండా ఊరికే ఫౌండేషన్ స్టోన్స్ వేసిన కార్యక్రమం లాగానే కృష్ణా జలాల స్కీమ్ తెలుగుదేశం వారు పొలిటికల్‌గా శాంక్షన్ చేసింది తప్ప ఫైనాన్సు ప్రొవైడ్ చేయలేదు. మరొక్కసారి కృష్ణా విషయంగా ఆలోచిస్తే, మనం, కాంగ్రెస్ పార్టీ హయాంలో – ఒకటి ఎందుకోగాని, దీని విషయంగా ప్రత్యేక శ్రద్ధ చూపలేదు. 1989–90లో 20 లక్షలు కేటాయిస్తే 13 లక్షలు మాత్రమే ఖర్చుచేసారు.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

1989–90 సంవత్సరంలో రూ. 30 లక్షలు కెటాయిస్తే రూ 13 లక్షలే ఖర్చుచేశారు 12.30 మ.
1990–91లో 1991–92లో రూ. 30 లక్షల చొప్పున కేటాయించి, రూ. 13 లక్షల చొప్పున ఖర్చు చేశారు. 1992–93లో రూ. 10 కోట్లు కేటాయించి, రూ. 23 లక్షలు ఖర్చు చేశారు. 1993–94 సంవత్సరంలో రూ. 15 కోట్లు కేటాయించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. 1994–95 సంవత్సరంలో రూ. 20 కోట్లు ల్యాండ్ యాక్విజిషన్ క్రింద పెట్టారు. ఇది కాంట్రాడిక్టరీగా వుంది. ఇది ముఖ్యమంత్రి నోటీసుకు వచ్చినట్లు లేదు. ఆర్థిక మంత్రిగారి నోటీసులో కూడా వున్నట్లు లేదు. 8వ ప్రణాళికలో కృష్ణానదీ జలాల కొరకు రూ. 16 కోట్లు మాత్రమే కేటాయించారు. 1994–95 సంవత్సరంలో రూ. 20 కోట్లు, అదీ ల్యాండ్ యాక్విజిషన్ కొరకు పెట్టారు. గత ఐదు సంవత్సరాల చరిత్ర చూసినట్లయితే రూ. 10 కోట్లు కేటాయించడం, రూ. 23 లక్షలు ఖర్చుపెట్టడం, ఈ రకంగా జరుగుతోంది. ఈ రకంగా చేస్తే హైదరాబాదు నగరానికి వాటర్ సప్లయ్ స్కీమ్ వందల సంవత్సరాలు గడిచినా పూర్తి కాదు. ఇది వరల్డ్ బ్యాంక్‌కు పోత్ చేయండని అంటున్నారు. టోటల్ ఎస్టిమేట్స్ శాంక్షన్ కాలేదు. రెగ్యులేటర్ స్టార్ట్ చేయలేదు. 500 ఎకరాల ల్యాండ్ యాక్విజిషన్‌కు గాను 100 ఎకరాల ల్యాండ్ యాక్విజిషన్ కొరకు కూడా ప్రొసీడింగ్స్ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టు డిటెయిల్డ్ ఎస్టిమేషన్ వరల్డ్ బ్యాంక్‌కు పోయేది ఎప్పుడు? ప్రాజెక్టు రిపోర్టు అయ్యేది ఎప్పుడు? హైదరాబాదుకు నీటి ఎద్దడి తీరేది ఎప్పుడు? మొత్తం భారతదేశంలో సగటున సప్లయ్ చేసే నీటికంటే హైదరాబాదు సిటీలో తక్కువ నీరు సరఫరా అవుతోంది. ఇక్కడ 300 మంది లెజిస్లేటర్స్ యిళ్లు వున్నాయి.

బిజినెస్ పీపుల్, ట్రేడర్స్, మర్చంట్స్, ఇండస్ట్రియలిస్ట్స్, ఎంతోమంది వున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఫార్మ్ కాకముందు 12 లక్షల జనాభాకొరకు ప్లాన్ చేసిన వాటర్ సప్లయ్ స్కీమ్స్ యిప్పుడు 42 లక్షల జనాభాకు పనిచేస్తోంది. ఒక్క ఎం.ఎల్.ఏ. కానివ్వండి – సిటీ ఎం.ఎల్.ఏ.లను మినహాయించాలి – ఇతర ట్రేడర్స్ కానివ్వండి, హైదరాబాదుకు వాటర్ సప్లయ్ స్కీమ్స్ తయారుచేయండని పోరాటం చేయలేదు. నేను కోరేది ఏమంటే రూ. 740 కోట్ల ప్రాజెక్టుకొరకు సంవత్సరానికి రూ. 10 కోట్లు పెట్టి, అందులో రూ. 13 లక్షలు ఖర్చు చేయడం మంచి పద్ధతి కాదు. మొత్తం ఖర్చు చేయండి. చిత్తశుద్ధితో హైదరాబాదు వాటర్ సప్లయ్ స్కీమును అమలుచేయాలి. మద్రాసుకు నీరు తీసుకుపోవడానికి తెలుగుగంగ పైన వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. 169 కిలోమీటర్ల ఏరియా హైదరాబాదు మునిసిపాలిటీలో వుంటే, 40 కిలోమీటర్ల పెరిఫెరల్ ఏరియా వుంటే అందులో, 169 కిలోమీటర్ల పరిధిలోని 40 శాతం మందికి నీరు అందడం లేదు. రోజు మార్చి రోజు మనిషికి 10 లేక 20 గాలన్ల నీరు సరఫరా చేస్తున్నాము. హైదరాబాదు వాటర్ సప్లయ్ స్కీమ్ రాష్ట్రానికి, తెలుగు జాతికి అగౌరవం కలిగించేదిగా వుంది. కృష్ణా జలాలు ప్రక్కనే వున్నాయి. నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్స్ వున్నాయి. 100 లేక 150 కిలోమీటర్ల దూరంనుండి యిక్కడికి త్రాగు నీరు తీసుకురాలేకపోవడం నిజంగా శోచనీయం. 8వ ప్లాన్ బడ్జెట్‌లో ఏదైనా పొరపాటు జరిగితే దాన్ని రెక్టిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌ను యింక్రీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రొవైడ్ చేసిన బడ్జెట్‌ను చిత్తశుద్ధితో మొత్తం ఖర్చు చేయవలసిందిగా కోరుతున్నాను. 400 ఎకరాలు ల్యాండ్ ఎక్విజిషన్ చేయవలసివున్నా గత రెండు, మూడు సంవత్సరాలుగా 100 ఎకరాల ల్యాండ్ ఎక్విజిషన్ కూడా జరగలేదు. అందువల్ల స్కిమల్టేనియస్‌గా ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ కూడా జరగాలని కోరుతున్నాను. ఇంకా బెడ్ వర్క్స్ పనులు కూడా జరగలేదు. తెలుగుదేశం హయాంలో 7 సంవత్సరాల పాటు త్రొక్కి పెట్టారు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ అన్నారు, పబ్లిక్ ఒపీనియన్ అన్నారు, ఆల్ పార్టీ కన్‌సల్టేషన్ అన్నారు. పొలిటికల్‌గా శాంక్షన్ చేసి దానికి మీన్స్ ఆఫ్ ఫైనాన్స్ పెట్టకుండా, డబ్బు కేటాయించకుండా, రాజకీయ దురుద్దేశంతో, ఎలక్షన్ల ముందు శాక్షన్ అన్నారు తప్ప చిత్తశుద్ధితో పని చేయలేదు. మొట్టమొదటగా దీనిపైన బడ్జెట్ కేటాయింపు జరిగింది. ఇంకా ఎక్కువ కేటాయింపు జరగాలని, దీనిపైన యింకా ఎక్కువ శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. తెలుగుగంగ ద్వారా మద్రాసుకు వాటర్ యివ్వడానికి శ్రమపడుతున్నారు. మద్రాసులో దొరికిన నీరు కంటే తక్కువ, ఆంధ్రప్రదేశ్‌లో, హైదరాబాదులో ఈనాడు బిట్టర్‌గా ఫీడ్ చేస్తున్నాము. దినం విడిచి దినం 40 శాతం మాత్రమే నీరు దొరుకుతోంది. 169 కిలోమీటర్ల ఏరియాలో నీటి సరఫరాను సక్రమంగా జరిపే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వరల్డ్ బ్యాంక్ పేరు చెప్పి, వరల్డ్ బ్యాంక్ శాంక్షన్ కొరకు ఎన్నో సంవత్సరాలు వెయిట్ చేయవద్దని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం యిచ్చిన సమాచారం మేరకే 112 మునిసిపాలిటీలకు గాను 58 మునిసిపాలిటీలలో మాత్రమే వాటర్ సప్లయ్ స్కీమ్స్ వున్నట్లుగా

తెలుస్తోంది. కర్నూల్, కరీంనగర్, ఇంకా చాలా యితర పట్టణాలలో మంచినీటి కొరత ఏర్పడింది. ముఖ్యమంత్రిగారు ఈ విషయం గమనించారు. వారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. అందుకోసమే బడ్జెట్ కేటాయింపులు చూసినట్లయితే 1985–90 ఆర్థిక సంవత్సరాల్లో కేటాయించిన దానికంటే, 1991–95 ఆర్థిక సంవత్సరాలలో కేటాయింపులు రెండింతలు పెరిగాయి. రెండింతలు కేటాయింపులు చేసినా, సమస్య పెరిగింది కాబట్టి యింకా ఎక్కువ కేటాయింపులు చేయవలసిందిగా కోరుతున్నాను. వచ్చేది ఎండాకాలం, కరువు పరిస్థితులు పెరిగాయి. సీజనల్ కండిషన్స్ ఫెయిల్ అయినాయి, పాత స్కీములు ఫెయిల్ అయినాయి, వాటి మెయిన్‌టెనెన్స్ సరిగా లేదు. కాబట్టి 112 మునిసిపాలిటీలలో ప్రత్యేకంగా డ్రౌట్ కొరకు రూ. 20 నుండి రూ. 30 కోట్ల వరకు అదనంగా కేటాయించి రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. పార్షియల్‌గా రిలీజ్ చేసింది చాలడం లేదు. పబ్లిక్ హెల్త్ బడ్జెట్ కేటాయింపు చాలా తక్కువగా వుంది. ఇరిగేషన్, సేద్యపు నీటి కంటే త్రాగు నీటికి ఎక్కువ ప్రాధాన్యతను సివిలైజ్డ్ సొసైటీలో యివ్వవలసి వుంటుంది. సభ్య సమాజంలో త్రాగునీరు యివ్వడం కనీసావసరంగా గుర్తించాలనీ రూ. 100 కోట్ల నుండి రూ. 500 కోట్ల వరకు యిందుకొరకు కేటాయించిన తప్పులేదని, కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మా కరీంనగర్ పట్టణంలో క్లిష్ట పరిస్థితి వుంది. ముఖ్య మంత్రిగారికి తమద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. దయచేసి రూ. 2 కోట్లు అయినా యిమీడియట్‌గా రిలీజ్ చేయకపోతే, కరీంనగర్ పట్టణంలో సగం పట్టణం ఖాళీ చేయవలసి వస్తుంది. అక్కడ బావులు పాతవి, మోటర్లు పాతబడ్డాయి. పైప్‌లైన్ పగిలి పోయింది. రోజూ ధర్నాలు, హంగర్ స్ట్రయిక్‌లు జరుగుతున్నాయి. ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. కరీంనగర్ పట్టణంలోనే కాకుండా పారిశ్రామికవాడలైన రామగుండం, గోదావరి ఖని, కాగజ్‌నగర్, మంచిర్యాల, బెల్లంపల్లి మొదలగు పారిశ్రామిక పట్టణాల్లో మంచినీటికొరత వల్ల జనం ఖాళీ చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని ఐదు మునిసిపాలిటీలలో వాటర్ సప్లయ్ స్కీమ్స్ ఫెయిల్ అయినాయి. డ్రౌట్ వల్ల, డిఫెక్టివ్ స్కీమ్స్ వల్ల ఫెయిల్ అయినాయి. మీరు ఆదుకోకపోయినట్లయితే నా సభ్యత్వానికి రాజీనామా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మా జిల్లా సమస్యలే కాకుండా రాష్ట్రంలో, ముఖ్యంగా తెలంగాణాలో నీటి కొరత ఎక్కువగా వుంది. తెలంగాణాలో 8,700 సమస్యాత్మక గ్రామాలు వున్నాయి. వీటి విషయంలో సరియగు శ్రద్ధ చూపబడలేదు. ఈ మారుమూల గ్రామాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. 1985, 1990లో చేయబడిన కార్యక్రమాలతో బాటు 1992–93లో 15 స్కీములు 1993–94లో 5 స్కీములు చేపట్టారు. ఇంతవరకు, ఈ బడ్జెట్ కేటాయింపులు తక్కువ వున్నాయి. మరొకసారి వేడుకుంటున్నాను. పబ్లిక్ హెల్త్ బడ్జెట్‌ను యింక్రీజ్ చేయాలి. వాటర్ సప్లయ్ స్కీమ్స్ ప్రత్యేక శ్రద్ధతో అమలుచేయాలి. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

 రూలు-304 క్రింద సభ దృష్టికి తీసికొనివచ్చిన విషయం :
"హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొన్నియున్న మంచి నీటి కొరతను గురించి."

12.40 మ. శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- అధ్యక్షా, రాష్ట్రంలో మంచినీటి సమస్యచాలా తీవ్ర రూపం దాల్చిందనే విషయం తమకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ముఖ్యంగా గత రెండు, మూడు సంవత్సరాలుగా ప్రకృతి కూడా సహకరించనందువల్ల ప్రభుత్వానికి చాలా గడ్డు పరిస్థితి ఏర్పడిందనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గ్రామాల పరిస్థితి ఒక్కసారి తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నారు. ఈనాడు గ్రామాల్లో ఏర్పాటుచేస్తున్న రక్షిత మంచినీటి పథకాలు చాలా సమస్యలతో కూడుకొని, నిర్మాణం చేసిన మంచినీటి పథకాలు కూడా సక్రమంగా పనిచేయకుండా పోతున్నాయనే విషయం తెలుసుకోవలసిన అవసరం వుంది. ఈ పనులు అసంపూర్తిగా జరగడంవల్ల, పనులు పూర్తిగా జరగకుండా మధ్యలో ఆగడం వల్ల ప్రజలు రక్షిత మంచినీరు లభించక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఒకసారి గ్రామాలకు రక్షిత మంచినీటి పథకం మంజూరు చేసిన తరువాత, బోర్‌వెల్స్ వేస్తే వృథాపోతాయనే ఉద్దేశంతో ప్రభుత్వం బోర్‌వెల్స్ యివ్వడం లేదు. గ్రామాలలో రక్షిత మంచినీటి పథకం సరిగా పనిచేయకపోవడం వల్ల, బోర్‌వెల్స్ యివ్వకపోవడం వల్ల ప్రజలు త్రాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే విషయం తమద్వారా మనవిచేస్తున్నాను. పథకాలను చేపట్టిన కాంట్రాక్టర్లు సరిగా పని చేయకపోవడం వల్ల, అనుకున్న సమయానికి పని పూర్తి కాకపోవడం వల్ల, డబ్బు లేకపోవడం వల్ల గ్రామాల్లో పనులు మధ్యలోనే ఆగుతున్నాయి. చేసిన పనులు కూడా సక్రమంగా జరగకపోవడం వల్ల లీకేజ్ వల్ల నీరు సరిగా రాక, ఏ గ్రామాలకైతే నీరు అందించవలసివుందో అక్కడకు పోక, నీటి పథకాలను ఏర్పాటుచేశామని చెప్పడమే తప్ప వారికి అందుబాటులో వుండడం లేదు. ఆ విధంగా ఉపయోగకరంగా వుండక పోవడం విచారకరం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా సమయానికి ఎక్కడయినా ఈ పథకాలు కంప్లీట్ అయి వుంటే కూడా, అన్నీ సక్రమంగా ఉన్నా, కరెంటు కోత వల్ల మోటార్ల ద్వారా నీరు స్టాక్ చేసి, నీరు తోడి, గ్రామాలలో ఎక్కడ అందించాలో అక్కడ అందించే ఏర్పాటు లేక, ఈ పథకం బాగా వుండి కూడా చాలా చోట్ల గ్రామాలలో ఉపయోగం లేకుండా పోయింది. రక్షిత మంచినీటి పథకాలు ఉన్న చోట సబ్‌మెర్సిబుల్ పంప్స్ చెడిపోతే 15, 20 రోజులయినా రిపేర్స్ లేకుండా ఉంటే, ఆ గ్రామాలలో నీటి కొరత ఎంత ఉంటుందో, ఎంతగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో అన్నది ప్రభుత్వం గమనించాలి. ఈ సమస్య గ్రామాలలో చాలా చోట్ల ఉంది. కొన్ని సందర్భాలలో ఒక నెల రోజుల వరకూ కూడా రిపేర్స్ లేక మా గ్రామంలో గల రక్షిత మంచినీటి పథకం ఉండి కూడా ఎవరికీ ఉపయోగం లేకుండా పోతోందనే విషయాన్ని గమనించాలని మనవిచేస్తున్నాను. ఇందుకు గాను ఒక సమగ్రమైన పథకాన్ని ఆలోచించి, తయారుచేయాలని కోరుతున్నాను. ఎక్కడెక్కడ మంచినీటి పథకాలు నిర్మాణం చేశామో, నిర్మాణం అయి వుంటే, అవి సక్రమంగా పని చెయ్యాలి. అర్ధాంతరంగా ఆగిపోతే వాటిని వెంటనే చేపట్టి పూర్తి చెయ్యాలి. ప్రభుత్వం సమగ్రమైన ప్లాన్ తయారుచేసి, సిద్ధం చేసి, ఇటువంటి ఇబ్బందులను లేకుండా చెయ్యాలని కోరుతున్నాను. ఈ పథకాలు లేని గ్రామాలలో బోర్‌వెల్స్ వేశారు.

అయితే రెండు, మూడు సంవత్సరాల నుంచీ వర్షాలు లేక బోర్‌వెల్స్‌లో కూడా చాలావరకూ నీరులేకుండా పోయింది. ఎక్కడయినా హ్యాండ్ పంప్స్‌తో పనిచేస్తుంటే, అవి చెడిపోతే మెకానిక్స్ సమయానికి వెళ్లి, స్పేర్స్ తీసుకుపోయి, రిపేర్స్ చెయ్యక పోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏ విధంగా వాటిని సరిచెయ్యాలనేది ఆలోచించడం అవసరం. గ్రామాలలో మెకానిక్స్ సరిగ్గా పనిచెయ్యడం లేదు. బ్లాక్ స్థాయిలో ఉంటే ఎం.ఆర్.వో. కంట్రోలులో ఉంటాడా, ఎక్కడ ఎవరి స్థాయి క్రింద ఉంటాడన్నది లేదు. మెకానిక్స్ ఉంటే, స్పేర్స్ లేకపోవడం అనే ఇబ్బందులు వస్తున్నాయి. మెకానిక్స్ మీద సక్రమంగా కంట్రోల్ ఉండి, స్పేర్స్ ఎక్కువగా ఉండి, అవసరమైనచోట అందుబాటులో ఉండేలా చేస్తే తప్ప, నీరు ఉన్నచోట కూడా బోర్స్ ప్రజలకు నీరు అందివ్వలేని పరిస్థితి ఉంటుంది. కనుక మెకానిక్స్‌ను సక్రమంగా పనిచేయించేలా ఏర్పాటు చెయ్యాలి. స్పేర్ పార్ట్స్ సక్రమంగా ఉండే విధానం కనిపెట్టాలి. గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని తయారుచేసి ఇచ్చాము. ఒక పంప్ ఆపరేటర్ ఉండి, సక్రమంగా పనిచేసే విధంగా చూడాలి. ఆ విధంగా సక్రమంగా పనిచేసే పంప్ ఆపరేటర్‌ను గ్రామపంచాయతీలలో పెట్టుకునే పరిస్థితి లేదు. పెట్టుకున్నా కూడా అతి తక్కువ జీతం ఇస్తున్నారు కనుక సరిగ్గా వారు పనిచెయ్యడం లేదు. కాబట్టి ఈ పథకం సక్రమంగా లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో చాలా విపరీతంగా నీటి కొరత ఉంది. ఆ పట్టణంలో ఉండే బోర్‌వెల్స్ దాదాపు 80 శాతం ఎండిపోయాయి. ఈ సందర్భంలో కొన్ని హోటల్స్ నీరు లేక మూత వేయడం జరిగింది. పి.డబ్ల్యు.డి గెస్ట్ హవుస్ బోర్ కూడా ఎండిపోయింది. అక్కడ కూడా నీరు లేకుండా పోయింది. చాలా తీవ్రమైన సమస్య. ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చెయ్యాలంటే, కోయిల్ సాగర్‌ద్వారా నీరు ఇవ్వాలి. దానిని త్వరగా అమలు చెయ్యాలి. పాతకాలంలో భీమా ప్రాజెక్టు అనేవారం. దానిని నిర్మిస్తే తప్ప అవకాశం లేదు. లేకపోతే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచినీరు అందించే అవకాశమే లేదు. చాలా తీవ్రమైన సమస్య. దీనిని ఎదుర్కోవాలి. తప్పకుండా ప్రభుత్వం ముందుకు వచ్చి, దానికోసం ప్రయత్నం చేసే అవసరం ఉంది. ఈ రోజున అసెంబ్లీ నియోజకవర్గాల డెవలప్‌మెంట్ కోసం ఫండ్స్ మాకు ఇచ్చారు. అందులో చాలా గ్రామాలకు మేము డబ్బు ఇవ్వడం జరిగింది. మంచినీటి అవసరాల కోసం, డెవలప్‌మెంట్ కోసం ఇచ్చిన డబ్బు నుంచి ఇచ్చాము. దానికి మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే, రెండూకలిపి ఆయా గ్రామాలకు మంచినీటి పథకాలు అమలుచేసే అవకాశముంది. కానీ దురదృష్టవశాత్తు మేము ఇచ్చిన డబ్బుతోనే ఖర్చు చేశారు. అసంతృప్తిగా పథకాలు ఉన్నాయి. గ్రామాలలో ప్రజలకు త్రాగేనీటి కోసం ఇచ్చిన డబ్బు ఉపయోగం లేకుండా పోయింది. 50 శాతం ప్రభుత్వం రిలీజ్ చెయ్యవలసిన డబ్బు చేసినట్లయితే కొంతయినా కరువుకాలంలో, వేసవికాలంలో ప్రజలకు లాభం వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని ప్రభుత్వం గమనించి, ఈ డబ్బు విడుదల చెయ్యాలి. నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను.

 రూలు-304 క్రింద సభ దృష్టికి తీసుకొనివచ్చిన విషయం: హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గురించి.

12.50 మ. శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) :- అధ్యక్షా, రాష్ట్రంలో మంచినీటి సమస్య చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. శాసనసభలో ముఖ్యంగా హైదరాబాదులో మంచినీటి సమస్యతో పాటు రాష్ట్రంలోని 112 పురపాలక సంఘాలలో గల సమస్యపై కూడా 304 అంశం క్రింద చర్చ జరుగుతున్న సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ముందు ప్రధానంగా గల సమస్య ఈ మంచినీటి సమస్యగా పరిగణించి యుద్ధప్రాతిపదిక మీద చర్య తీసుకుంటే కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి పురపాలకసంఘాల పరిధిలో కానీ, కార్పొరేషన్ స్థాయిలో కానీ ప్రత్యేకంగా హైదరాబాదు నగరంలో మంచినీరు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపడితే కానీ పరిష్కారం చెయ్యలేమని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా హైదరాబాదు నగరంలో మంత్రి నరసింహారెడ్డిగారు ఇచ్చిన సమాచారం ప్రకారంగా అనేక సంవత్సరాలుగా మంచినీటి సమస్య గురించి పరిష్కారం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి అనేది తెలియచెయ్యాలి. హైదరాబాదుకు 120 మిలియన్ గ్యాలన్ల నీరు రోజుకు అవసరముండగా కేవలం హిమయత్‌సాగర్, మంజీరా, గండిపేట ద్వారా 73 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే వస్తోందన్నారు. హైదరాబాదు నగరంలో సుమారు 50 లక్షల జనాభా ఉన్న పరిస్థితిలో, శరవేగంతో పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపడినంత నీరు లభించడం లేదు. మంచినీటి సమస్య పరిష్కారంలో తెలుగుదేశం ప్రభుత్వం అనీ, కాంగ్రెస్ ప్రభుత్వమనీ కాకుండా, నగరానికి నీటి సమస్య తీర్చడం ప్రభుత్వ నైతిక బాధ్యతగా చర్చ జరగవలసిన అవసరం ఉంది. జగపతిరావుగారు మాట్లాడుతూ వనరుల కేటాయింపులో గత ప్రభుత్వం అందించిన వనరులకంటే ఈ ప్రభుత్వం ఎక్కువ చేసిందని పెద్దమొత్తాలను చెప్పారు. ఏదేమయినా హిమయత్‌సాగర్, గండిపేట, మంజీరా ప్రధానమైన రిజర్వాయర్ల నుంచి నగరానికి నీటి సరఫరా చేస్తున్నారన్నది తెలిసిందే. హిమయత్‌సాగర్, గండిపేట, మంజీరా రిజర్వాయర్లన్నీ ప్రాధాన్యత గలవి. మా నియోజకవర్గం చేవెళ్లలో గండిపేట రిజర్వాయర్ ఉంది. దీని నీటిమట్టం బాగా తగ్గింది. హిమాయత్‌సాగర్ గండిపేట, మంజీరా రిజర్వాయర్ల నుంచి మనకు 37 టి.ఎం.సి.ల నీరు అందుబాటులోకి ఉండే పరిస్థితి ఉంటే కేవలం ఇప్పుడు 9 టి.ఎం.సి. నీరు మాత్రమే ఈ ప్రధానమైన రిజర్వాయర్స్‌లో నీటిమట్టం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. హైదరాబాదు నగరానికి 37 టి.ఎం.సి.ల నీరు అందుబాటు కావలసిన పరిస్థితి ఉండగా 9 టి.ఎం.సి.ల నీరు అందుబాటులో ఉన్న పరిస్థితి ఉంటే ప్రభుత్వం నామ మాత్రంగా కేటాయింపులు చేస్తే హైదరాబాదు నగరానికి మంచినీటి సమస్య పరిష్కారం ఏవిధంగా చేయగలుగుతామో మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది. హైదరాబాదులో ఉన్న దుస్థితి చూస్తే పెరుగుతున్న జనాభాకు సరి సమానంగా నీటివసతి అందించే కార్యక్రమాలు, శాశ్వత మంచినీటి సమస్యకొరకు చేపట్టే చర్యలు ప్రభుత్వ నోట్‌లో ఏమాత్రం తెలియజేయలేదు. గతంలో 1988-89 సంవత్సరంలో కృష్ణాజలాలను హైదరాబాదు నగరానికి తీసుకురావడానికి రు. 570 కోట్లు బృహత్తర పథకాన్ని సూచన ప్రాయంగా రాష్ట్రప్రభుత్వం ఆరోజు మంజూరు చేసి అక్కంపల్లి వద్ద రు.5 కోట్లు ఖర్చుపెట్టి హైదరాబాదు నగరానికి శాశ్వత

"హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గురించి."

మంచినీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టడం జరిగింది. రాష్ట్రప్రభుత్వ ప్రణాళికా వనరులు కాని కేంద్రప్రభుత్వ ప్రణాళికా వనరులు కాని ప్రపంచ బ్యాంకుతో చర్చించి కాని యుద్ధప్రాతిపదికన కృష్ణా జలాలు హైదరాబాదు నగరానికి తీసుకొని రావలసిన అవసరం ఉంది. మంచినీటికొరకు నామమాత్రంగా చిత్తశుద్ధి లోపించే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్న పరిస్థితి వల్ల 37 టి.ఎం.సి.లు అందుబాటులో ఉన్న దానికి కేవలం 7 1/2 టి.ఎం.సి.ల వాటర్ మాత్రమే ప్రధానంగా సింగూరు, మంజీరా, హిమాయత్‌సాగర్, గండిపేట రిజర్వాయర్లలో ఉన్న పరిస్థితి. మరి ఏ విధంగా ఈ హైదరాబాదు నగరానికి మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడతారో సవివరంగా తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా మునిసిపాలిటీస్‌లో పరిస్థితి చూస్తుంటే సుమారుగా మంత్రిగారు తెలియజేసిన అంచనా ప్రకారం నామమాత్రంగానే ఉంది. మునిసిపాలిటీలలో కూడా తీవ్రమైన ఎద్దడి ఉంది. ఇప్పుడే జగపతిరావుగారు, నర్సిరెడ్డిగార్లు తెలియజేసినట్లుగా ఎక్కడ చూసినా, ఏ పత్రికలలో చూసినా రోజూ మంచినీటికొరకు కటకట. 18వేల గ్రామాలలో కష్టమైన పరిస్థితి ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో మంచినీటి సమస్యకు అదనపు వనరులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఈ సమస్య పరిష్కరించ వలసిన అవసరం ఉందని, 47 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో గొంతు ఎండిపోతున్న ప్రజానీకానికి కనీసం గొంతు తడిపే కార్యక్రమాలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామని ఈ సందర్భంలో చెప్పాలి.

మారుమూల గ్రామాలలో కూడా శీతల పానీయాలు, మద్యపానీయాలు మత్తు పానీయాలు అందచేస్తున్న ప్రభుత్వాలు త్రాగునీరు పరిష్కారం కోసం ఎండిపోతున్న గొంతులు తడిపే కార్యక్రమం చిత్తశుద్ధిగా చేయడం లేదు. డబ్బుకొరత పక్కకు నెట్టి మనకున్న వార్షిక బడ్జెటులో యుద్ధ ప్రాతిపదికగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం యాక్షన్ ప్లాన్ ఒక నిర్దుష్టమయిన శాస్త్రీయమైన అవగాహనతో కూడుకున్న యాక్షన్ ప్లాన్ తయారుచేసి పూర్తి వనరులు కేటాయించవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.

మంచినీటి సమస్య గురించి పురపాలక సంఘాలు ఇస్తున్న సమాచారం ప్రకారం నీటి సరఫరా చేయడంకోసం 112 మునిసిపాలిటీస్‌లో కేవలం 1993-94లో రు.8 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. కాని ఈ 112 మునిసిపాలిటీలకు ఆ యా మునిసిపాలిటీల కమీషనర్లు పంపించిన ప్రతిపాదనల ప్రకారం రు.185 కోట్లు రాష్ట్రప్రభుత్వం విడుదల చేస్తే కాని పరిష్కారం కాదని అన్ని జిల్లాల నుంచి మునిసిపల్ కమీషనర్స్ తమ నివేదికలో రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఈ సంవత్సరం కూడా 1993-94లో రు.19.40 కోట్లు మాత్రమే సూచనప్రాయంగా కేటాయించడమయినదని గౌరవ మంత్రిగారు తమ నివేదికలో తెలియజేయడం జరిగింది. రు.185 కోట్లకు మునిసిపల్ కమీషనర్స్ ప్రతిపాదనలు పంపిస్తే రు.28 కోట్లు ఇన్ ప్రిన్సిపల్ ఇవ్వడానికి ఒప్పుకుంది. ఈ డబ్బు కూడా విడుదల చేస్తారన్న నమ్మకం లేదు. ప్రత్యేక దృష్టితో మున్సిపల్

కమీషనర్లు పంపించిన ప్రతిపాదనలను ఇన్‌టోటో ఆమోదించవలసిందిగా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను· అదీకాకుండా రాష్ట్రంలో ఉన్న అనావృష్టి పరిస్థితుల్లో నూతనంగా బావులు కాని చెరువులు కాని ట్యాంకులు కాని జనరేటర్లు కాని మరమ్మత్తు చేసుకోవడం కోసం రు·11·46 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు· ఇప్పటికే రాష్ట్రంలో లారీలు, ట్యాంకులద్వారా నీటిసరఫరా చేసిన బకాయిలు రు·28 కోట్లు ఉన్నాయన్నది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గారు అందించిన సమాచారం, గతంలో వాళ్లిచ్చిన సమాచారం ఇది· ఇప్పటికే మునిసిపాలిటీలలో సుమారు రు·5, 10 లక్షలు కనీసంగా బకాయిలున్నాయి· రు· 10 కోట్లు మాత్రమే విడుదల చేస్తామంటే ఈ మూడు సంవత్సరాలనుంచీ మునిసిపాలిటీలు ట్యాంకులద్వారా నీరు సప్లయి చేసిన బకాయిలు చెల్లించడానికి ఇది సరి పోతుంది· కొన్ని గ్రామీణ ప్రాంతాలలో కొన్ని మునిసిపాలిటీలలో 300 అడుగుల లోతులో వేసినా బోర్స్‌లో నీరు రావడం లేదు· ఇలాంటి చోట్ల తప్పకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీళ్లు సప్లయిచేసే కార్యక్రమం చేపట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది· అలాంటి వారికి కనీస ప్రైస్ ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోతే ట్యాంక్స్‌ద్వారా నీరు సరఫరా ఏవిధంగా జరుగుతుందో గౌరవమంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను·

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల విషయాలు జగపతిరావుగారు చెప్పారు· ఒక్కమాటలో చెప్పాలంటే మంచినీటి సమస్య విషయంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన దానిమీద కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మంచినీటి సమస్య కోసం ఇచ్చే వనరులను కూడా సక్రమంగా, సమర్థవంతంగా సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే గ్రాంట్సును గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టవలసిన అవసరం ఉంది· గతంలో ఏ·ఆర్·డబ్ల్యు·ఎస్‌లో ఇచ్చిన అనేక పథకాలు అసంపూర్తిగా ఉన్నాయని ఇప్పుడు నర్సిరెడ్డిగారు తెలియజేశారు· సబ్‌మర్జ్ పంపులు పనిచేయడం లేదు· 300 ఫీట్లు వెళ్లినా కూడా మంచినీరు రాని పరిస్థితి ఉంది· రాజకీయం చేయడానికి మాట్లాడడం లేదు· అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చిన మంచినీటి సమస్యను మానవతా దృక్పథంతో, ఉదార స్వభావంతో, విశాల దృక్పథంతో ఈ రోజున్న వనరుల కొరతను ప్రక్కకు పెట్టి ఎక్కడ మంచినీటి సమస్య ఉంటే అక్కడ రిగ్స్ వేసి యుద్ధప్రాతి పదికన మంచినీటి సమస్య పరిష్కారం కొరకు చర్యలు చేపట్టవలసిందిగా గౌరవ మంత్రి నరసింహారెడ్డిగారిని కోరుతున్నాను·

ప్రత్యేకంగా హిమాయత్‌సాగర్, గండిపేట పరిధిలో ఉన్న హైదరాబాదు నగరానికి చుట్టుప్రక్కల ఉన్న మునిసిపాలిటీల విషయంలో ఒకమాట చెప్పాలి· 9 మునిసిపాలిటీలలో 12 లక్షల జనాభా ఉంది· హిమాయత్‌సాగర్, గండిపేట ప్రాంతంలో ముఖ్యంగా హిమాయత్‌సాగర్ పరిధిలో క్రింది ప్రాంతంగా ఉన్న రాజేంద్రనగర్ పురపాలకసంఘానికి వారం రోజుల క్రితం లీకేజ్ వాటర్ ఇచ్చారు· లీకేజ్ వాటరును నిలుపుదల చేసి రాజేంద్రనగర్ పురపాలకసంఘంలో 45 లక్షల జనాభాకు నీటిసరఫరా నిలిపివేయడం జరిగింది· అదేవిధంగా ఎల్·బి·నగర్, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి,

"హైదరాబాద్–సికిందరాబాద్ జంటనగరాలతో సహా పట్టణ
ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న
మంచినీటి కొరతను గురించి."

సెరిలింగం పల్లి మునిసిపాలిటీలలోకూడా హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న మునిసిపాలిటీలు హార్ట్ ఆఫ్ ది సిటీగా ఉన్నాయి కాబట్టి ఆ పురపాలక సంఘాల పరిధిలో ఉన్న 12 లక్షల ప్రజానీకానికి మంచినీటి సమస్య పరిష్కారం కోసం సింగూరు నుంచి వచ్చిన పైప్‌లైన్ల ద్వారా ఆ ప్రాంతంలో కూడా మంచినీరు అందించే కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నాను. ఈ రోజున్న పరిస్థితుల్లో మంచినీటి సమస్య విషయంలో నిర్దుష్టమయిన కార్యక్రమాన్ని శాసనసభలో చర్చిస్తున్న సందర్భంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి రాష్ట్రంలో ఉన్న 112 మునిసిపాలిటీలలో కార్పొరేషన్స్‌లో, ముఖ్యంగా హైదరాబాదు సిటీకి శాశ్వత మంచినీటి సమస్యకొరకు కృష్ణాజలాలు తేవడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ఆశిస్తూ తక్షణమే మంచినీటి సమస్యకొరకు రు.100 కోట్లు విడుదల చేయవలసిందిగా డిమాండుచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి(కార్వాన్) :– అధ్యక్షా, చాలా ధన్యవాదాలు నాకు అనుమతి నిచ్చి నందుకు, హైదరాబాదు సిటీ జంటనగరాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. శాశ్వతంగా నిర్మూలించడానికి ఎన్నో పథకాలు వేసినా కూడా తెలుగుదేశం పార్టీ 7 సంవత్సరాల కాలయాపనలో కృష్ణాజలాలా, గోదావరి జలాలా అని చివరకు ఎన్నికల సందర్భంలో కృష్ణాజలాలు తరలిస్తామని ఒక పథకం రూపొందించింది. కాంగ్రెసు పార్టీ ఈ కృష్ణాజలాలను తప్పకుండా అందిస్తామని ఆనాడు ఎన్నికల వాగ్దానంలో చెప్పి 4 సంవత్సరాలవుతున్నా ఆ వాగ్దానాన్ని పూర్తి చేయకపోవడం చాలా శోచనీయం. జంట నగరాల విషయంలో ఆనాడు టి.డి.పి. కాని ఈనాడు కాంగ్రెస్ పార్టీకి కాని చిత్తశుద్ధి లేదన్న మాట స్పష్టంగా అర్థం అవుతోంది. స్వతంత్రం వచ్చి 47 సంవత్సరాల కాలంలో జంటనగరాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కోసం ఏదయితే కృష్ణాజలాలను తీసుకురావాలని బచావత్ అవార్డులో కూడా నీళ్లు కేటాయించుకున్నా 16.5 టి.ఎం.సి.లను వాడుకోక పోవడం చాలా శోచనీయం. దీని గురించి ఒక విషయం అడగదలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 1991–92లో పూర్తిచేసి, 1993 నాటికి కృష్ణా జలాలు అందిస్తామని వాగ్దానాలు చేశారు. రూ.10 కోట్లు, రూ.15 కోట్లు, రూ.20 కోట్లు శ్రీ చెన్నారెడ్డిగారు కానివ్వండి. శ్రీ విజయభాస్కరరెడ్డిగారు కానివ్వండి ముఖ్యమంత్రులుగా వుండగా యిచ్చారు. ఈనాడు తెలుగుగంగ ప్రాజెక్టు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. కృష్ణా జలాలను తరలించే విషయంలో 1,030 కోట్ల రూపాయల పథకాన్ని రూపొందిస్తే, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వుండడం వల్ల ఆమోదం లభించింది. రూ.640 కోట్లతో క్లియరెన్సు వచ్చింది. అయినప్పటికీ, యిప్పటి వరకు, ఈ బడ్జెటులో కూడా ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయం. అమలుచేస్తారనే నమ్మకం నాకు కలగడం లేదు. ఏ రకంగా ప్రజలను వీరు మోసగిస్తున్నారో, ఏ రకంగా మభ్యపెడుతున్నారో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1951లో 1.1 లక్షల జనాభాకు 45 యం.జీ.డీ వాటర్ అవసరం ఉండేది. 1991 నాటికి 40 లక్షల జనాభాకు 140 మిలియన్ గాలన్ల నీరు అందిస్తామని చెప్పారు. 1994 నాటికి జనాభా దాదాపు 50 లక్షలకు పెరిగింది. ఈనాటి జనాభాకు 200 ఎం.జి.డి. వాటర్

1.00 మ.

కావలసి ఉన్నది. రెండురోజులకు ఒకసారి యిచ్చేనీరు 73 ఎంజిడి. మంత్రిగారు వ్రాత పూర్వకంగా యిచ్చిన సమాధానంలో కూడా 10 ఎం.జి.డి. నీరు అదనంగా యిస్తున్నట్లుగా చెప్పారు. 73 ఎం.జి.డి. నుండి 83 ఎం.జి.డి నీరు అందించడం పెద్ద గొప్ప అన్నట్లుగా చెబుతున్నారు. 200 ఎంజిడి నీరు ఎక్కడ, 80 ఎంజిడి నీరు ఎక్కడ? అంతేకాకుండా హైదరాబాదు నగరంలోని మురికివాడల్లో, ఓల్డ్‌సిటీలో పేదరికం, ఆర్థిక ఇబ్బందులవల్ల కూలీ నాలీ చేసుకునే ప్రజల్లో ఈ నీటి సమస్య మత సంఘర్షణలను సృష్టించే అవకాశం కూడా ఏర్పడుతోంది. నా నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ ప్రాంతంలో ఒక స్టాబింగ్ జరిగింది. నీరు పోయే ప్రాంతంలో ఆ దారిన నడవవద్దని హెచ్చరిక చేస్తున్నారు. అధ్యక్షా, మీద్వారా మరొక విషయం అడగదలచుకున్నాను. హైదరాబాదు సిటీలో 151 ట్యాంకర్స్ ద్వారా మాత్రమే నీరు పంపిస్తున్నారు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డు రెవ్యూలో కూడా 300 ట్యాంకర్స్ వాటర్ సప్లయ్ కావాలని కోరడం జరిగింది. కానీ యిప్పటివరకు ట్యాంకర్స్‌ను పెంచడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డ్ సమావేశంలో 73 ఎంజిడి వాటర్ సరిపోవడం లేదని, ఒక్కొక్క నియోజకవర్గానికి 50 బోర్‌వెల్స్ వేయవలసిందిగా కోరాము. పురపాలక శాఖామాత్యులు 10 బోర్‌వెల్స్ మాత్రమే ఇచ్చారు. అదనంగా మరొక 40 బోర్‌వెల్స్ మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము. కేవలం ఒక కోటి రూపాయలు సరిపోతాయి. తెలుగుగంగకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. హైదరాబాదు నగరంలో బోర్‌వెల్స్ త్రవ్వకంకోసం కోటి రూపాయలు కూడా మంజూరు చేయకపోవడం సిగ్గుచేటు.

అనావృష్టి విషయం చెబుతున్నాను. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, 112 మునిసి పాలిటీలలో 542 లక్షల రూపాయలను 1993, 1994లో ఖర్చుచేస్తామన్నారు. మొట్టమొదట ఒకవెయ్యి 40 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు చేస్తామన్నారు. అనావృష్టి, నీటి ఎద్దడులకు గురి అవుతున్న హైదరాబాదు సిటీలో బోర్‌వెల్స్ వేయడానికి కోటి రూపాయలు కూడా మంజూరు చేయకపోవడం శోచనీయం. బోర్‌వెల్స్ వేయడమే కాకుండా, నీటిసరఫరా ట్యాంకర్స్ పెంచడం కూడా అవసరం. హైదరాబాదు సిటీలో మంచినీటి సమస్య శాశ్వత నివారణకు కృష్ణానదీ జలాలను మొదటి దశలో 5 టి.యం.సి. అందించేందుకు ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చవలసిందిగా కోరుతున్నాను. ఈ వాగ్దానం నెరవేరాలంటే కనీసం రూ.100 కోట్లు శాంక్షన్ చేస్తే కానీ పనులు పూర్తి కావు. రూ.100 కోట్లు మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను. చాలా మునిసిపాలిటీలలో కరువు పరిస్థితులు నెలకొని వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, అనంతపురం జిల్లా నీరులేక గజగజలాడుతున్నాయి. మహబూబ్‌నగర్ టౌన్‌లో కూడా నీరు లేదు. అనంతపురం జిల్లాలో చుక్క నీరు లేదు. స్టోరేజ్ ట్యాంక్ కడతామని 1978లో చెన్నారెడ్డిగారు, చివరిరోజుల్లో విజయభాస్కరరెడ్డిగారు వాగ్దానాలు చేసినప్పటికీ, ఈనాటికి కూడా స్టోరేజ్ ట్యాంక్స్ నిర్మాణం పూర్తి కాలేదు. అనంతపురం జిల్లాలో గుక్కెడు త్రాగునీరు యివ్వలేని పరిస్థితికి దిగజారారు. రాయలసీమ, తెలంగాణా జిల్లాలు నీటి ఎద్దడికి గురి అయినా పట్టించుకోవడం లేదు. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీము క్రింద ప్రతి గ్రామంలో ట్యాంకర్ కడతామని

చెప్పారు. మునిసిపాలిటీల విషయంలో కూడా వీరు యిచ్చిన లెక్కల ప్రకారమే 55 మునిసిపాలిటీలకు పరిమితమైంది. స్వాతంత్ర్యం లభించిన 45 సంవత్సరాల తరువాత కూడా నీటి ఎద్దడిని నివారించలేకపోవడం, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్‌లను విజయవంతంగా పూర్తి చేయలేకపోవడం శోచనీయం. ఈనాడు రోజు రోజుకూ జనాభా పెరుగుతూ వుండగా, నీటిసరఫరా తగ్గుతూ వస్తోంది. బోర్‌వెల్స్ విషయంలో 120 అడుగుల వరకే వేయాలని అంటున్నారు. కానీ ఈనాడు 200, 300 అడుగుల లోతుకుపోతే గానీ నీరు పడడం లేదు. అందువల్ల హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స వారికి అనుమతి యివ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా సబ్‌మెర్జిడ్ బోర్స్‌ను బాగుచేయాలి. పాడైన బోర్‌వెల్స్ రిపెయిర్స్ చేసి నీరు అందించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*Sri Mohd. Virasat Rasool Khan:- Sir, the Government of 1.10
Andhra Pradesh has provided Rs. 20 crores for 94-95, 15 మ.
crores for 93-94 for bringing water from Krishna and the cost of the project is Rs.640 crores. Each year if they provide Rs.20 crores divided by Rs.640 crores it will take 32 years for the water to come from Krishna. No Government is interested in bringing water to the twin cities. Earlier it was T.D.P. Government. They have done nothing in providing water, whereas they have taken lot of interest for Telugu Ganga Project for providing water to Madras. We have lot of hopes in the Congress Government. They too did the samething for us. There was a scheme of artificial rains. Lot of publicity was given and a very good lunch was arranged to all the party leaders. It was stated in the papers that artificial rains would come. Fortunately or unfortunately the scheme has been shelved I do not know who has taken a decision in this regard. Earlier the earlier Chief Minister Dr. Chenna reddy was here he said of bringing. water from Godavari. That went on till 1990. New Chief Minister has come and they decided to bring water from Nagarjunasagar and Krishna. Fortunately or unfortunately now a new Chief Minister has come. I am thankful to the new Chief Minister as he has not changed the scheme of getting water to twin cities.

*An asterisk before the name indicates confirmation by the Members.

Now, each M.L.A. has been provided Rs.50 lakhs for the development of his constituency in the districts. The Government has assured us that each M.L.A. will be provided Rs.25 lakhs for a particular work and the matching grant will be given by the Government. Here, not a single pie has been given as matching grant. They announced many things but when the time comes for actual implementation the result is nil. The people in Ranga Reddy district, the twin cities people especially the old city people in several localities are facing great hardship for water and they are unserved areas. There are no water pipelines and there are no bore-wells in the unserved area. It is an important matter, Sir. There are several instances where young girls, they have to get up at 4.30 a.m. in the morning to fetch a pot of water. They have to either to the neighbour's houses or to some other place to collect water and rape cases also have taken place when they went to collect water. It is fact in many places. The water works people have requested them not to report to the police. People from Madras, Delhi, Calcutta and other places are coming here and settling. People from Andhra, Rayasameema and other places in Andhra Pradesh are coming settling in Hyderabad. There is a pressure here. Nothing has been done to provide drinking water in the twin cities. I don't know, why this sort of step-motherly treatment is given to the twin cities, Especially the old city is having acute drinking water problem. Lot of migration is taking place. People from Mahaboobnagar and a number of other places are migrating to the twin cities for want of work. After drought period is over and when rains come they should go back to their places. They are not going from the city. During the time of Nizam, Osmansagar was constructed for a population of five lakhs it was sufficient. Now the population is more than 60 lakhs. I don't know why the Government is sleeping. It is very unfortunate. We have to take some drastic steps otherwise our party will start agitation and not-allow the people to enter into

the twin cities. Majority of I.A.S. and I.P.S. officers have got big lawns. They are providing water to their gardens whereas people here are suffering for want of drinking water. Why this discrimination? Are we not human beings? The people of old city, are they not human beings? It is very very important matter. Sir, The water table of Ranga Reddy district has gone down. The Ranga Reddy District Collector asked the Commissioner of various municipalities like Rajendranagar that they should not drill not more than 150 ft. The water table has gone down. Once the bore-well has to be repaired it is taking 15 to 20 days. In the old city of Yakutpura, and other places we do not have a regular Executive Engineer. Only a Deputy Executive Engineer is posted there. I want to know from the Government as to why an Executive Engineer is not posted. There is sheer scarcity of water. I request the Government to sanction hundred bore-wells to each constituency. There were revolutions which took place in the history for thirst and hunger. Definitely in our twin cities a revolution will come. No lathis, no amount of bullets will be able to control when the revolution comes. It is therefore the duty of the Government to solve the problems of the people. especially this capital city of Andhra Pradesh. I request the Hon'ble Minister to take immediate steps in this regard. You kindly direct the Minister to send 150 tankers for the unserved areas. It is only March now. We have to see till June. There is another four months we have to see. The people of twin cities are worst affected for want of water. Kindly give instructions in this regard. Thank you.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఒక సూచన. అందరూ అర్బన్ డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడుతున్నారు కాబట్టి, ఈవేళ అర్బల్ డ్రింకింగ్ వాటర్ సబ్జెక్టు తీసుకొని, రూరల్ డ్రింకింగ్ వాటర్ గురించి రేపటికి వాయిదా వేస్తే బాగుంటుంది. అప్పుడే మనం జస్టిస్ చేసినవాళ్ళమవుతాం. రెండూ వేరు వేరు సబ్జెక్టులు కాబట్టి మిక్స్ అయితే జస్టిస్ చేయలేం. కాబట్టి దయచేసి రూరల్ వాటర్ గురించి రేపు టేకప్ చేద్దాం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నాకేమీ అభ్యంతరం లేదు. కాకపోతే 304లో రెండూ కలిపి ఒకటి క్రింద ఇచ్చారు. మాట్లాడవలసిన వాళ్ళు మాట్లాడిన తరువాత, అర్బన్ గురించి మంత్రి నరసింహారెడ్డిగారు ఈ రోజు సమాధానం చెబుతారు. రూరల్ వాటర్ గురించి నేను రేపు మాట్లాడతాను. రూరల్ వాటర్ గురించి ఇవ్వాళ మాట్లాడేవాళ్ళను మాట్లాడనీయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- టైమ్ లేదు కాబట్టి పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు దయచేసి అర్థం చేసుకొండి. కరువు పరిస్థితులు చాల తీవ్రంగా ఉన్నాయి. అర్బన్ వాటర్ స్కేర్‌సిటీ గురించి చాలమంది మాట్లాడేవారు ఉన్నారు. మనం ఈవేళ సాయంత్రం మళ్ళీ కూర్చోవాలి కాబట్టి రూరల్ విషయం రేపు టేకప్ చేద్దాం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆల్‌రైట్

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను....

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడిన వారంతా గ్రామీణ ప్రాంతాల పట్టణ ప్రాంతాల నీటిసమస్య గురించి మాట్లాడారు. రిప్లయ్ గురించి తరువాత ఆలోచించ వచ్చు. అసలు ఈ వేళ చర్చ పూర్తవుతుందా అన్నది సందేహమే. కాబట్టి అర్బన్ మరియు రూరల్ రెండింటిని విడివిడిగా విడదీయకుండా చర్చించుటకు అవకాశం ఇవ్వండి. ఇప్పటికే సగంమంది చర్చించారు.

శ్రీ కె విద్యాధరరావు:- (శ్రీ ఎం. ఓంకార్ నుద్దేశించి) ఆ విధంగా చేస్తే మనం దేనికి న్యాయం చేయులేము లెటజ్ కంప్లీట్ అర్బన్ టుడే. రేపు కావాలంటే ఓంకార్‌గారికి రూరల్ మీద చర్చించేదుకు ఫస్టు అవకాశం ఇద్దాం. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. కొన్ని సూచనలు మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తాను. నాకంటే ముందు మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు త్రాగునీటి సమస్య విషయంలో కృష్ణా జలాల గురించి మాట్లాడారు. దానిని రాజకీయం చేసుకోవడం మంచిపని కాదని సభాముఖంగా మనవి చేస్తున్నాను.

హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలతోబాటు, రంగారెడ్డి జిల్లాలో ఉన్న తొమ్మిది మున్సిపాల్టీలలో నెలకొనివున్న త్రాగునీటి సమస్య గురించి చాల సందర్భాలలో సభలో గాని, ప్రజానీక సంఘంలో గాని సుదీర్ఘంగా చర్చలు చేయడం జరిగింది. 1989వ సం.లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, జంటనగరాల్లో త్రాగునీటి సమస్యను ఎదుర్కోవడానికి గాని, దూరం చేయడానికి గాని త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం వల్లనే, కృష్ణాజలాలు తొందరగా తీసుకొని రావడానికి సాంకేతిక నిపుణులు ఆమోదం పొందడం గాని, లేదా కేంద్రం ఆమోదం తెలపడం గాని జరిగిందని నేను మనవి చేస్తున్నాను. వాస్తవానికి ఇంత చిత్తశుద్ధి గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వానికి

లేకపోవడంవల్ల, ఆయిదు సంవత్సరాలు మెదలకూండా కూర్చోవడం వల్లనే కాలయాపన జరిగిందనే మనవిచేస్తున్నాను. గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్రంలో వర్షాలు సరిగా కురవకపోవడం వల్ల జంటనగరాలతోబాటు, ఇతర జిల్లాల్లో కూడ నీటి ఎద్దడి ఏర్పడి, త్రాగడానికి నీళ్ళు లేక, సుదూర ప్రాంతాల నుండి నీళ్ళ తెచ్చుకోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితులలో మేము, ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారిని జంటనగరాలకు చెందిన శాసనసభ్యులే కాకుండా రాష్ట్రంలో వున్న మిగతా జిల్లాల శాసనసభ్యులు కూడా ఎన్నో సందర్భాలలో మాట్లాడిన తరువాత, గత సంవత్సరం వర్షాలు లేకపోయినా కూడా ప్రభుత్వం సమర్థవంతంగా కొంతవరకు అయినా ప్రజలకు యిబ్బందులు లేకుండా చేయాలని నీళ్ళు అందించడం జరిగింది. అయినా కూడా, దూరదృష్టితో యిబ్బందులకు ప్రజలు గురి కాకూడదని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. హైదరాబాదు సిటీకి ప్రత్యేకంగా రోజు విడిచి రోజు నీళ్ళు అందిస్తున్నప్పటికీ నాకు తెలిసినంతవరకూ చాలా ప్రాంతాలలో మొదటినుంచీ ఒక అభిప్రాయం ఉంది. హైదరాబాదులో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్సు రావడం వల్ల బాగా యిబ్బంది జరుగుతోందని. ఈ నీటి సమస్యను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వాన్ని నేను కొన్ని సందర్భాలలో కోరడం జరిగింది. కొంతకాలంపాటు అంటే, కృష్ణాజలాలు హైదరాబాదుకు తరలించేంతవరకూ ఈ మల్టీస్టోరీడ్ భవనాల నిర్మాణం ఆపాలని కోరుతున్నాను. ఎందుకంటే, ప్రధానంగా, చాలా ప్రాంతాలలో డబ్బున్న వాళ్ళు నీళ్ళు పై అంతస్థుకు తీసుకోవడానికి మోటార్లు పెట్టుకుని నీళ్ళు తోడుకుంటు న్నారు. అధికారులతో పోయి, ఈ విధంగా వాడుతున్న మోటార్లను ఆపిస్తే, అందరికీ నీళ్ళు అందిన సందర్భాలున్నాయి. అధికారులనడిగి, ఎం.ఎల్.ఏ.లను అడిగి తెలుసు కోవచ్చు. మోటార్లు పెట్టకుండా ఖచ్చితంగా తగు చట్టం తీసుకువచ్చి, మోటార్లను ఆపితే అందరకూ సమానంగా ప్రెషర్‌తో నీళ్ళు వచ్చే అవకాశం ఉంది. ఇక రెండవ సూచన ఏమిటంటే, ఎండాకాలంలో చాలా సందర్భాలలో పవర్ ఫెయిల్యూర్ వల్ల నీళ్ళు సమయానికి అందడం లేదు. పవర్ ఫెయిల్యూర్‌వల్ల ఓవర్‌హెడ్ ట్యాంకులు నింపుకోవడం జరగక, రెండు మూడు రోజులు నీళ్ళు అందని పరిస్థితి వస్తోంది. హైదరాబాదు సిటీలోనే కాకుండా విజయవాడ, విశాఖపట్నం వంటిచోట్ల ఇంకా ఓవర్‌హెడ్ ట్యాంకులద్వారా నీళ్ళు అందిస్తున్నచోట్ల పవర్ ఫెయిల్యూర్ కాకుండా జాగ్రత్త వహించాలి. తర్వాత, మేము గతంలో హైదరాబాదు నగరానికి సంబంధించిన ప్రణాళికా సమావేశాలలో హైదరాబాదు సిటీకి, యింకా నియోజకవర్గాల ఒక్కింటికి 50 బోర్‌వెల్సు చొప్పున డబ్బు కేటాయిస్తే, కొంతవరకూ ప్రజలకు నీటి ఎద్దడి తీర్చడానికి అవకాశం ఉంటుందని మేము చేసిన అభ్యర్థన మేరకు కొంతవరకూ బోర్‌వెల్సు శాంక్షను చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ, హైదరాబాదులో యిప్పటికే వున్న బోర్‌వెల్స్ గాని, గ్రామ ప్రాంతాలలో వేసిన బోర్‌వెల్సు గాని వాటిని సక్రమంగా పర్యవేక్షణ చేసి, సరిగ్గా రిపేర్లు చేయకపోవడం వల్ల, సరైన సమయంలో వాటిని పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారు. 1.20 మ.

అందువల్ల యికముందు బోర్‌వెల్సు విషయంలో పరీక్షచేసి, అండర్‌గ్రౌండు నీళ్ళు వున్నాయో, లేవో ఆలోచించి మరీ బోర్‌వెల్సు వేయాలని, అలా కాకపోతే వేసిన మరుసటి

సంవత్సరంలోనే అవి ఎండిపోతున్నాయని మనవిచేస్తున్నాను. ఏది ఏమైనా, త్వరపడాల్సిన అవసరం ఉంటె. మార్చి నెలాఖరుకు వచ్చేశాం. ఎండలు తీవ్రంగా వున్నాయి. చెడిపోయిన బోర్‌వెల్సు బాగుచేయాలి. ఆరు అంగుళాల బోర్లు వేయడానికి ఆదేశాలివ్వాలి. హైదరాబాదు సిటీతోబాటు చుట్టుప్రక్కల 9 మునిసిపాలిటీల విషయంలో కూడ ప్రత్యేక శ్రద్ధ వహించి, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మల్టీ స్టోరీడ్ బిల్డింగుస్‌లో కాని, కాలనీలలో గాని మోటార్లద్వారా నీళ్ళు తోడకుండా ఆదేశాలు అధికార్లకు యివ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేను చేసిన సూచనలకు దృష్టిలో వుంచుకుని హైదరాబాదులోను, చుట్టు ప్రక్కల కరువు ప్రాంతాలలోను, రంగారెడ్డి, మహబూబునగరు, నల్గొండ, అనంతపురం జిల్లాలలో తగు శ్రద్ధ వహించి యిప్పటినుంచే చర్యలు తీసుకుంటే తప్ప నీటి ఎద్దడి తప్పని పరిస్థితి వుందని మనవిచేస్తున్నాను. ప్రతిపక్షనాయకులు మాట్లాడి దురదృష్టవశాత్తూ త్రాగేనీటిని కూడా రాజకీయం చేస్తున్నారు. అది మంచిది కాదు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరంతరం పనిచేసి 4 సంవత్సరాలలో కృష్ణానదీ జలాలను హైదరాబాదుకు తీసుకురావడానికి టెక్నికల్ క్లియరెన్సు గాని, కేంద్రంనుంచి ఆమోదం కాని తెచ్చి, మొదటి సంవత్సరం 10 కోట్లు, రెండవ సంవత్సరం 15 కోట్లు కేటాయించడం జరిగింది. ఇకముందు కూడ సమస్యల పరిష్కారానికి ప్రజల కష్టాలు దూరం చేయడానికి అందరం సమానంగా బాధ్యత వహించాల్సిన అవసరం వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సమస్య ఏమిటంటే, హైదరాబాదు సమస్య గత 10 సంవత్సరాల నుంచి వింటున్నాం. రామారావుగారి ప్రభుత్వం కృష్ణానదీ జలాలు తీసుకురావడం గురించి ఒక పథకం తయారుచేసి, అవసరమైన కొన్ని చర్యలు తీసుకున్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 4 టి.ఎం.సి.ల నీళ్ళు హైదరాబాదు నగరానికి ప్రత్యేకించి గ్యారంటీ యిచ్చారు. దానికి సంబంధించిన గ్యారంటీ ఏదీ? కృష్ణాజలాలు వస్తున్నాయని గత 4 నాలుగు సంవత్సరాల నుంచి అన్నారు గాని చర్యలు ఏవీ కనబడవు. రాష్ట్రవ్యాపితంగా వున్న రూరల్ ఏరియాల ప్రజలకు ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. నా సూచన ఏమంటే, మీరు కనీసం యిప్పటికైనా చెప్పండి. ఎప్పటి నుంచి కృష్ణా జలాలు తెప్పించడానికి చర్యలు ప్రారంభిస్తారు? రామారావుగారు వాగ్దానాలతో సరిపోతోందని అన్నారు. మరి మీరు ఏమి చేశారు? ఒక్కొక్క ఎం.ఎల్.ఏ.కి 10 బోర్‌వెల్సు చొప్పున యిస్తామంటున్నారు. 10 ఏం. సరిపోతాయి? ఎన్ని రోజుల నుండి యిది చెబుతున్నారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- లిస్టు ఎవరిచ్చారో ఆ ప్రకారం వర్క్ స్టార్టు చేస్తున్నారు. వర్క్ స్టార్టు అయినా అవసరాన్ని బట్టి యింకా యిస్తాం. నియోజక వర్గానికి 10 సరిపోయాతా అని కాదు. కరువు నివారణ పండ్సు క్రింద మునిసిపల్ కార్పొరేషనుకు రెండు కోట్లు ప్రత్యేకంగా శాంక్షను చేశాం. ట్యాంకర్సు, బోర్‌వెల్సు క్రింద ఖర్చు చేస్తున్నాం. ఇంకా అవసరమైతే యివ్వడం జరుగుతుంది.

شری ابراہیم بن عبداللہ مسقطی :- پیسہ کارپوریشن کو دینا چاہیئے ۔

కార్పొరేషన్ కాదు. కార్పొరేషన్ ఏరియా. ప్రత్యేకంగా హైదరాబాదు కార్పొరేషన్ కొరకు మన వర్క్సుకు రు. 2 కోట్లు ఇచ్చాము. 1.30 మ.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– మంత్రిగారికి తెలియనిది కాదు. గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేవు. గ్రౌండ్‌వాటర్ లెవెల్ పడిపోయిన మాట వాస్తవం. ఇక్కడ చెరువులు లేవు. దానికోసం కృష్ణావాటరా లేక గోదావరి వాటరా అని చర్చలు చేసేంత దూరం పోయింది. పోయిన గవర్నమెంట్ కృష్ణావాటర్ అని నిర్ణయించారు. 4 సంవత్సరాల నుండి ఇది చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించినంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చర్చించి ఊరుకోవడం తప్ప ఏమీ చేయకపోతే ప్రభుత్వం ఇచ్చే వాగ్దానాల మీద ఎటువంటి విశ్వాసం ఉంటుంది? ఇప్పటికే నీరు లేక మనుషులు తల్లడిల్లుతున్నారు. వృధాగా పోయే వాటర్ అరికట్టే దిక్కులేదు. ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో పోయిన సంవత్సరం నీరులేకపోతే గందరగోళం చేస్తే బోర్ వేశారు. దాని ప్రక్కనే పైప్ లీక్ అవుతోంది. దానిని పట్టించుకొనే దిక్కులేదు. ఈ రకమయిన మెయిన్‌టెనెన్స్ నడుస్తోంది ఈ కార్పొరేషన్‌లో. ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌కు నీరు లేదు అంటే వెంటనే బాగు చేశాము అన్నారు. ఇప్పటికి ఈ సెషన్ ప్రారంభం అయినప్పటినుండీ పైప్ లీక్ అయి నీరు వృధాగా పోతోంది. అది బాగు చేసే దిక్కు లేదు. మాకు మంచినీరు రావడంలేదు. బోరు వాటర్ తప్ప పైపు నీరు రావడంలేదు. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే, శాశ్వత చర్యలు తీసుకోవాలి. తాత్కాలికంగా ఈ సమస్య పరిష్కారం కోసం 10 బోర్లు అనేది ఈనాటి మాట కాదు. ఒక్కొక్క ఎం.ఎల్.ఏ. మండలానికి 6 ఇవ్వమంటే సంవత్సరం క్రితం ఇచ్చాము. ఇంతవరకు చర్య తీసుకోలేదు. కాదు 10 అన్నారు. ఇప్పుడు ఏదో అంటున్నారు. హైదరాబాదులో జనసంఖ్య విస్తృతంగా పెరుగుతోంది. మురికివాడలలో ఈ సమస్య పరిష్కారం కోసం 10 అయినా కావాలి. కావాలంటే తరువాత పెంచండి. వెంటనే చర్య తీసుకోవాలి. చేసిన వాగ్దానం వెంటనే ఇంప్లిమెంట్ అయ్యేట్లుగా చూడాలి. ట్రక్కులమీద సప్లయిచేసే పద్ధతి ఆ రకంగా అవసరమయినచోట సప్లయి చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, సింగూరు, మంజీర మొత్తం కలిపి 36.69 టి.ఎం.సి. నీరు ఉండవలసి ఉంది. కానీ ఇప్పుడు మన పరిస్థితి బట్టి చూస్తే రిజర్వాయర్‌లో 8.75 టి.ఎం.సి. మాత్రమే ఉంది. ఇప్పుడు 20శాతం అదనంగా మనం రోజువారీ నీరు ఇవ్వవలసి ఉంది. 73 ఎం.జి.డి.లను 83 ఎం.జి.డి. లకు పెంచుతామని 1994–95 బడ్జెట్‌లో 6 కోట్లు కేటాయించారు. నేను ఇక్కడ మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. ఏమిటంటే సింగూరు ప్రాజెక్టుకు అరున్నర కోట్లు కేటాయించారు. 80 ఎం.జి.డి.లకు పెంచుతామంటున్నారు. ఏవిధంగా పెంచుతారు. ఎక్కడ నుండి వస్తుంది? పైన కర్నాటక ప్రభుత్వం నీరు వాడుకొంటోంది. ఇక్కడ డెడ్‌స్టోరేజ్ ఉంది. దీనిని పెంచడానికి మన మునిసిపల్ మినిస్టరు ఎక్కడనుండి నీరు తెస్తారు. 80 ఎం.జి.డి.లు పెంచుతామన్నారు కదా! ఇక్కడ బోర్లు వేసి...

 రూలు-304 క్రింద సభ దృష్టికి తీసుకొనివచ్చిన విషయం: హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గురించి."

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- మీరు పొరబాటు పడుతున్నారు. 73 ఎం.జి.డి. నుండి కొత్త పైప్‌లైన్ వేశాము. అందులో నుండి 10 ఎం.జి.డి. నీళ్లను ఇస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మంజీరా నుండి కొత్తపైప్ లైన్ వేశాము అంటున్నారు గానీ అక్కడ నీరు వుంటేగదా రావడానికి. నీరు లేనప్పుడు మీరు 3 లైన్లు వేసినా లాభం లేదు.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- వేసవికాలంలో నీరు అవసరం పెరుగుతుంది. కనుక ఇంకో 10 ఎం.జి.డి. ఇచ్చినా మా లెక్కల ప్రకారం ఆగస్టువరకూ ఇవ్వగలము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- డెడ్ స్టోర్‌లో ఉంది నీరు.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ఉన్నాకూడా పైపులతో తీస్తాము.

1.40 మ. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అడుగునుండి తీసినా ఒక్క టిఎంసి కూడా నీరు లేదు. మొత్తం స్టోరేజ్ లెక్క పెడితే 8.75 టి.ఎం.సి. ఉంది. మనకు సుమారు 36 టి.ఎం.సి. నీరు కావాలి. ఎక్కడ నుండి తెస్తారు. మీరు కృష్ణా నుండి నీరు తెస్తామని చెప్పి గత బడ్జెట్‌లో పెట్టారు. ప్రపంచ బ్యాంకు నుండి లోన్ తీసుకుంటాము అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి అనుమతి పొందారా? మీరు ఈనాడు వాగ్దానం చేస్తున్నారు గానీ నిలబెట్టుకోలేదు. మనం వలస పోవలసి వస్తుంది. మీరు సప్లయి చేసే పరిస్థితులలో లేరు. కాబట్టి కృష్ణా నదినుండి నీరు తీసుకొని పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంది. జనం విపరీతంగా పెరుగుతున్నారు. ఎన్నిబోర్లు వేసినా సప్లయి అయ్యే పరిస్థితి లేదు కనుక మంత్రిగారు వాగ్దానం చేస్తే దానిని నిలుపుకొనే విధంగా చేయవలసి ఉంటుంది. ఎలక్ట్రిసిటీ గతి ఏవిధంగా ఉంది? మీరు నీరు ఇవ్వరు అని ప్రజలకు తేలిపోయింది. కనుక నేను మంత్రిగారిని కోరేది సింగూరు ప్రాజెక్టుకు వెళ్లి చూడండి. నీరు ఉందో, లేదో, సిహెచ్. రాజేశ్వరరావు, నేను వెళ్లి చూసివచ్చాము. ఎన్నిపైపులు వేసినా ఉపయోగం లేదు. ఎన్ని లోన్లు తీసుకున్నా ఉపయోగకరం కాదు. దానికి పెద్ద చర్య తీసుకోవలసి ఉంది. డబ్బు విరివిగా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. 112 మునిసిపాలిటీలు ఉన్నాయి. మీరు 11.88 కోట్లు మాత్రమే కేటాయించారు. 1994-95 కు 19.65 కోట్లు మాత్రమే కేటాయించారు. 55 మునిసిపాలిటీలకు గత సంవత్సరం నీరు సప్లయి చేశారు. అదనంగా మునిసిపాలిటీలు ఉన్నాయి. ఈ డబ్బు సరిపోదు. మీరు ఏ విధంగా ఎడ్జస్టుచేస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. కాబట్టి ఈనాడు పట్టణాలలో, ముఖ్యంగా రాజధానిలో నీటి సరఫరాకై నిధులు అదనంగా కేటాయించవలసిన అవసరం ఉన్నది. కృష్ణానది నుంచి నీరు తీసుకువస్తేనే మన సమస్య పరిష్కారం అవుతుంది. లేకపోతే కాదని మీద్వారా తెలియజేసుకుంటూ మంత్రిగారు పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

Mr. Deputy Speaker:- All papers included in the agenda are deemed to have been laid.

1. G.O.Ms.No. 526, MA, dt. 25.8.93 and G.O.Ms.No. 624, MA, dt. 7.10.1993.

Copies of G.O.Ms.No. 526, M.A. dt. 25.8.1993 and G.O.Ms.No. 624, MA, dt. 7.10.1993, as required under Sec. 326(4) of the A.P. Municipalities Act, 1965.

2. G.O.Ms.No. 120, 121, 122, & 123, I&C, (P&SM) Dept., dt. 20.3.1993.

Copies of G.O.Ms.Nos. 120, 121, 122 and 123, Industries and Commerce (P & SM) Dept., dt. 20.3.1993, as required under Section 3 of the A.P. Relief Undertakings (Special Provisions) Act, 1971.

Mr. Deputy Speaker:- Now the House is adjourned to meet again at 4.00 P.M. today.

(Then the House adjourned to meet again at 4.00 P.M.)

(సభ తిరిగి సాయంత్రం గం.4 06 ని.లకు సమావేశమైనది.)
(గౌరవసభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

## 1994-95 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXV - సహకారం
అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం
అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం. XXXIV - అడవులు
అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం. XXXIII - మత్స్యాగారములుపై చర్చ.

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):- అధ్యక్షా, పౌర సరఫరాల శాఖ బడ్జెట్ డిమాండ్ చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు, రాఘవరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, కనకసుందరరావు, ఓంకార్, సుబ్బారాయుడుగార్లు కొన్ని విషయాలను ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ ముఖ్యోద్దేశ్యం బడుగువర్గాలకు, వ్యవసాయ కార్మికులకు, వృత్తిపనివారికి మొదలైన సంఘటిత కార్మికులకు, ఆర్థికంగా వెనకబడినవారికి

4-10 సా. సబ్సిడీ భరిస్తూ లభింపజేసి రెండుపూటలా ఆహారాన్ని అందించాము. దారిద్ర్యనిర్మూలన సాధించాము దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి జీవన ప్రమాణాలను పెంపు చేయడం కోసం ఈ కార్యక్రమం తీసుకోబడిందన్న సంగతి తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పుడున్న ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు 1982లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఈ సబ్సిడీ బియ్యం పథకాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. అప్పుడు రు. 1.90 పై.లకు కిలో బియ్యం ఇవ్వడం జరిగింది. దాని తరువాత ఆంధ్రప్రదేశ్‌లో 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని కిలో రు. 2.00 చొప్పున ఇవ్వడం జరిగింది. 1983–84లో రు. 78 కోట్ల 40 లక్షలు సబ్సిడీ అయ్యింది. ఆ విధంగా కిలోకి 43 పైసలు సబ్సిడీ పడింది. అది అయిన తరువాత 1990లో అక్టోబర్ నెలలో రు. 1.90 పైసలకు కిలోబియ్యం చేయడం జరిగింది. 1992 జనవరినాడు రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యంతో రు. 3.50 పైసలకి కిలో బియ్యం ఇవ్వడం జరిగింది. నేను మనవిచేసేదేమంటే, 1983–84లో సుమారు రు. 78 కోట్ల 69 లక్షలు సబ్సిడీ అవుతూ ఉంటే, 1989లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు రు. 317.41 లక్షల సబ్సిడీ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ ఎఫ్.సి.ఐ. ఇష్యూ ప్రైస్ పెంచినప్పుడు సుమారు 1994–95లో రు. 683.25 లక్షలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది కిలోకి రు. 1.25 పైసలు ఎఫ్.సి.ఐ. ఇష్యూ రేట్ పెరిగినా ముఖ్యమంత్రిగారు పేద ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశ్యంతో చేశారు. కేంద్రప్రభుత్వం వారు రేటు పెంచినా వారి సబ్సిడీప్పై రేటు పెంచుకుంటే మరి దానిని కూడా సబ్సిడీ రూపముగా ఇవ్వాలన్న ఉద్దేశ్యముతో 683 కోట్ల 25 లక్షల రూపాయలు భరించడానికి ప్రభుత్వం ఒప్పుకొన్న సంగతి మీ దృష్టికి తెస్తున్నాను. నేను మనవిచేసేది ఏమంటే 1983–84లో 78 కోట్ల 69 లక్షల రూపాయలు అవుతుండేది. కిలోకి 43 పైసలు సబ్సిడీ అయినది. 1989–90లో 317 కోట్ల 41 లక్షలు అయినది. ఒక కార్డుపైన ఒక కిలోపైన 1.48 పైసలు సబ్సిడీ అయినది. ఈరోజు 1993–94లో సుమారు ఆరు వందల ఎనభై మూడు కోట్ల ఇరవై అయిదు లక్షల రూపాయల సబ్సిడీ అయితే ఒక కిలోకి సుమారు మూడు రూపాయల పది పైసలు (3.10) సబ్సిడీ ప్రభుత్వం తరఫున భరించడం జరుగుతోంది. ఈ సంవత్సరం పెట్టుబడి గత సంవత్సరం కంటే బీద ప్రజానీకంపై సబ్సిడీ ఎక్కువ చేసిన సంగతి నేను ఈ సందర్భంగా మీద్వారా సభదృష్టికి తెస్తున్నాను.

ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేనంతగా బియ్యం సేకరణ జరిగింది. 1993–94లో సుమారు 30 లక్షల టన్నుల ప్రొక్యూర్‌మెంటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికి 26 లక్షల 23 వేల టన్నుల బియ్యం సేకరణ జరిగినదని మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఇదే గత సంవత్సరం ఈ రోజుకు సేకరించినది అయిదు లక్షల ఇరవై నాలుగు టన్నులు ఎక్కువగా ఉందని చెపుతున్నాను. రాష్ట్రంలో ప్రజలకు బియ్యం అవసరం తీర్చడానికి రైస్ మిల్లర్స్ ఎవరైతే ఉన్నారో వారికి ఇచ్చే లెవీ ఇస్తున్నారో దాంట్లో సగభాగము మనరాష్ట్రములో అమ్ముకోవడానికి సగభాగము వేరే రాష్ట్రములకు సరఫరా చేయడానికి కూడా పర్మిట్ ఇవ్వడం జరుగుతోంది. మన రాష్ట్రంలో సుమారు 38వేల 232 ఫేర్ ప్రైస్ షాప్స్ ఉన్నాయి. అందులో 5,845 షెడ్యూల్ కులములవారికి, 984 షెడ్యూల్డ్ తెగలవారికి 8878 వెనుకబడిన తరగతులవారికి, 578 వికలాంగులకు

823 గిరిజన కార్పొరేషన్ద్వారా ఇవ్వడం జరిగింది. సహకార సంస్థలద్వారా ఈ పౌర సరఫరాల శాఖ వస్తువులు అమ్మడం జరుగుతోంది. 2872 సహకార సంస్థలు ఉన్నాయి. 4048 మహిళలకు, 14,504 ఇతరులకు ఇవ్వడం జరిగింది. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు వచ్చే చౌకధరల దుకాణాలను మహిళలకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ ఉద్దేశ్యం తోనే మహిళలకు ఇవ్వడం జరుగుతోంది. సుమారు 2504 షాప్స్ ఇవ్వడం జరిగింది. ప్రతినెల నిత్యావసర వస్తువుల పంపిణీ ఈ విధంగా జరుగుతోంది.

బియ్యం ఒక లక్ష తొంభైవేల టన్నులు, పదిహేను వేల టన్నుల గోధుమలు, పంచదార ఇరవై ఆరువేల అయిదు వందల నలభై అయిదు టన్నులు. కిరోసిన్ 66,301 కిలో లీటర్లు ఇవ్వడం జరుగుతోంది. కేంద్రప్రభుత్వం ద్వారా 1993-94లో ఈ పామోలిన్ ఆయిల్ 5,500 టన్నులు మనము కేటాయించడం జరిగింది. ఈ నూనె హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడలో అర్బన్ ఏరియాలలో సరఫరా చేయడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈ నూనెను గ్రామాలకు ఎందుకు పంపించడం లేదు అని అడిగారు. గ్రామాలలో వేరుశెనగ నూనె ధర ఈ రోజు 32 రూపాయలు ఉంది. ఇది 22.50 పైసలు ఉంది కావున గ్రామాలలో రైస్‌బ్రేన్ ఇడిబుల్ ఆయిల్ ఏదైతే ఉందో అది ఇంకా తక్కువ ధరకు దొరుకుతుందని ఆ నూనె తీసుకోవడం జరుగుతోంది. దాని గురించి ఈ నూనెను గ్రామాలకు పంపించడం లేదు అని మనవిచేస్తున్నాను. సెప్టెంబరు, అక్టోబరు నెలలో కందిపప్పు, బియ్యం మొదలైన వాటి ధరలు పెరిగినప్పుడు వారితో చర్చలు జరిపి రు.4.75 పైసలకు కిలో గా, కొన్ని కొన్ని పట్టణ ప్రాంతాలలో అమ్మించడం జరిగింది. ఆ విధంగా మార్కెట్‌లో పెరిగిన ధరలను కంట్రోల్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

సెప్టెంబరు, అక్టోబరు నెలలలో మంచినూనె ధర 41 రూపాయలు ఉంటే దానిని మేము ఆయిల్ మిల్లర్స్‌తో మాట్లాడితే రు.34.10 పైసలకు ఇప్పించడం జరిగింది. అదే విధంగా ధరలు కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేశామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఉల్లిపాయలు ధర కిలో రు.12, 13కి పెరిగినప్పుడు అక్కడి ఈ కమీషన్ ఏజంట్లను పిలిపించి వారితో మాట్లాడి రు.3.50 పైసలకు పట్టణ ప్రాంతాలకు సరఫరా చేయడం జరిగింది. దీనివల్ల ధరలు అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేశాము.

ముఖ్యంగా నేను మనవిచేసేది ఏమంటే వినియోగదారుల చట్టం క్రింద రాష్ట్ర కమీషన్, జిల్లా ఫోరంలను ఏర్పాటుచేయడం జరిగింది. వాటికి స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వడం జరిగింది. ఎనభై లక్షల రెండువేల రూపాయలు ఈ కోర్టులకు ఖర్చుపెట్టి పూర్తి స్వయంప్రతిపత్తిని కల్పించి సిబ్బందిని ఏర్పాటుచేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. కిరోసిన్‌లో కల్తీని నిరోధించడానికి ఆయిల్ కంపెనీవారితో మాట్లాడి మనరాష్ట్రానికి వచ్చే కిరోసిన్‌ని బ్లూడయిడ్ చేసి సరఫరా చేస్తున్నామని దీనివల్ల కల్తీ తగ్గిందని మీ దృష్టికి తెస్తున్నాను.

చిన్న చిన్న వ్యాపారస్థులకు బండ్లపై ఇడ్లీ, దోస, మిర్చి మొదలైన తిను బండారములు కిరోసిన్ స్టౌ పెట్టుకొని చేసుకొనే వారికి 30 లీటర్ల కిరోసిన్ కంట్రోల్ రేటుకి ఇవ్వడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా గౌరవసభ్యులు

మాట్లాడుతూ ధాన్యం బయట రాష్ట్రాలకు సరఫరా చేయడానికి ఉన్న ఆంక్షలను రద్దు చేయాలని చెప్పడం జరిగింది. మనరాష్ట్రములో ఏ ధాన్యం పండుతోందో ఆ ధాన్యమును బయట రాష్ట్రాలకు పంపించినట్లయితే మధ్య దళారులు మన రాష్ట్రంలోని ధాన్యాన్ని కొని బయట రాష్ట్రాలకు తీసుకువెళితే రైతులకు అన్యాయం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి అది రద్దు చేయకుండా కొనసాగిస్తామని మీ దృష్టికి తెస్తున్నాను. నేను మనవిచేసేది ఏమంటే విజిలెన్స్ సెల్ ఉంది. దీనిద్వారా కల్తీ పెట్రోల్ కానీ, డీజిల్ కానీ, కిరోసిన్ కానీ బ్లాక్‌మార్కెట్ చేసేవారిని పట్టుకొని విజిలెన్స్‌ద్వారా చర్యలు తీసుకోన్నాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ రోజు పౌర సరఫరాల శాఖను కట్టుదిట్టము చేసి రేషన్ కార్డుపై దొరికే వస్తువులు గ్రామప్రాంతాలలో సక్రమంగా అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగు తోంది. నేను ప్రతిపాదించిన డిమాండ్లను గౌరవసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలనీ, కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేయాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.20 సా. అటవీశాఖామంత్రి (శ్రీ పి. జగన్మోహన్‌రావు):- అధ్యక్షా, ఈ డిమాండ్‌పైన మొత్తం అయిదు డిమాండ్లపైన సుమారు 11 మంది సభ్యులు మాట్లాడారు. అందులో రఘుమారెడ్డిగారు, యాదగిరిరెడ్డిగారు మరి కనకసుందరరావు ఏదో చెపుతూ ఆగిపోయారు. శ్రీ ఓంకార్ గారు మాత్రమే ఈ ఫారెస్టు గురించి మాట్లాడారు. మిగతావారు మాట్లాడలేదు. చాలా బాధగా ఉంది. మనకు ఎంతో అవసరమైన అడవులపై సరైన చర్చ జరగలేదని భావిస్తున్నాను. రఘుమారెడ్డిగారు అగ్రికల్చర్ బి.ఎస్.సి. గ్రాడ్యుయేట్, ఆయన కొన్ని విషయాలు చెప్పారు. నిరాధారమైన నిందారోపణలు చేయడం జరిగింది చివరలో దాని విషయం మాట్లాడతాను. ప్రస్తుతం మనరాష్ట్రంలో 23 శాతం ఫారెస్టు ఉంది. 33 ఉండాలి. కానీ వాతావరణం సమతుల్యంగా వుండాలి అంటే 40 శాతం వుండాలని శ్రీ రఘుమారెడ్డిగారన్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 63.775 చదరపు మీటర్ల మేరకు ఈ అడవులు వున్నాయి. అయితే వీటివల్ల మనకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చాలా వున్నాయి. కలప, వంటచెరకు, జిగురు, వెదురు, బీడీ ఆకులు వంటివి ప్రత్యక్ష ప్రయోజనాలు కలిగిస్తాయి. ఆక్సిజన్ రీసైకిలింగ్, హైడ్రాలాజికల్ సైకిల్ రెగ్యులేషన్ వంటివి పరోక్ష ప్రయోజనాలు, ఇవన్నీ కూడా అడవులు 23 శాతం వున్నా మెయిన్‌టేన్ చేయవచ్చు. డీ గ్రేడ్ ఫారెస్టును, యింకా ప్లాన్ చేయవలసిన వాటి విషయంలో ఈనాడు శ్రీ విజయభాస్కరరెడ్డిగారి చొరవవల్ల 353 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు రుణాలు పొందాము. ఈ విషయంపై అందరూ అభినందిస్తారు అనుకున్నాను. వాస్తవం చెప్పాలంటే ఒకలక్షా, 75వేల హెక్టార్స్‌లో ఈడిగ్రేడ్ ఫారెస్టు మనం రీజనరేట్ చేస్తున్నాము. దానితోబాటు సుమారు 8 లక్షల పేద కుటుంబీకులు తద్వారా లబ్ధి పొందు తున్నారు. ఈ విషయానికి కూడా సభ్యులు అభినందిస్తారనుకున్నాను. కానీ ఒక్కరు కూడా అలా చేయలేదు. ఒక లక్షా, 75 వేల హెక్టార్ల ఫారెస్టు ల్యాండ్స్ రీజనరేషన్ ఫారం స్కీం తీసుకుంటున్నాము. మొత్తం 3 లక్షల 50 వేల హెక్టార్లలో ఈ ప్రోగ్రాం 6 సంవత్సరాల కాలంలో తీసుకున్నాము. ఇందులో ముఖ్యంగా సంతోషపడవలసిన జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ విషయంలో దీని ఆవశ్యకత ఎందుకు వచ్చిందంటే మా ఫీల్డులోవున్న

ఫారెస్ట్ రేంజర్ దగ్గర నుంచి వాచర్ వరకూ చూస్తే 8 వేల మంది స్టాఫ్ ఉన్నారు ఈ 64 వేల స్క్వేర్ కిలోమీటర్స్ ఫారెస్టులో ఒక్కొక్క ఆఫీసరుకు కూడా మనం కొంత ఏరియాను కేటాయించడం జరిగింది. అలా చూస్తే ఒక్కొక్కరికి 2 వేల కిలోమీటర్ల ఏరియా వస్తోంది. దీనిని ఒక్కరే సంరక్షించడం అంటే అసాధ్యమైనదే. కాబట్టి యిందుకు ప్రజలు కూడా సహకరించాలి. ఈ జాయింట్ ఫారెస్టు స్కీములు కొన్ని రాష్ట్రాలలో విజయవంతం అయినాయి. ముఖ్యంగా వెస్ట్ బెంగాల్‌లో మొట్టమొదటగా ఒక డిస్ట్రిక్ట్ ఫారెస్టు ఆఫీసరు చేపట్టి విజయవంతం చేశారు. దేశం మొత్తంలోనే మనరాష్ట్రంలో కూడా యింత పెద్ద కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందుకు నేను గర్వపడుతున్నాను. ఇంతవరకూ ఫారెస్టు డిపార్ట్‌మెంట్ 10 సర్కిల్స్‌లో 24 ప్రాంతాలలో వనసంరక్షణ సమితులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించబడుతున్నాయి. ఈ వి.యస్.యస్.ల ద్వారా అడవుల సంరక్షణ నెమ్మది నెమ్మదిగా అన్ని అటవీ ప్రాంతాలకూ ప్రాకుతుందనే నమ్మకం మాకు వుంది. అడవులు సంరక్షణ కూడా జరుగుతుంది. ఇంతవరకూ మార్చి 31 వరకూ వన సంరక్షణ సమితికి 11 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము. దీని విషయంలో గైడ్‌లైన్స్ 11.11.1993న ఇ.అండ్ యఫ్ ఫారెస్ట్, రెండు ఎం యస్ నెం.224 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ చేశాము. అలాగే 1994-95 సంవత్సరంలో సుమారు 7 ,645 లక్షల రూపాయల రాబడి రాగలదని ఆశిస్తున్నాము. అటవీ సంరక్షణ చాలా గురుతర బాధ్యత. అడవులు ఉత్పత్తుల కోసం, భూమి వినియోగం కోసం కూడా ఒత్తిడికి గురి అవుతున్నాయి. వాటిని రక్షించాలంటే చాలా సమర్థవంతమైన సంరక్షణ చర్యలు అవసరం. అందుకోసం హైదరాబాదులో రెండు విజిలెన్స్ పార్టీలు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ పెట్టాము. అలాగే 11 వైర్ లెస్ సెట్స్ పెట్టాము. వరంగల్ సర్కిల్‌లో మొబైల్ వాహనాలు పెట్టాము. దీనికి వాహనాలు, వైర్‌లెస్ సెట్స్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే 35 మొబైల్ పార్టీలు, వాహనాలు, వైర్‌లెస్ సెట్స్ యివ్వడం జరిగింది. 1992-93లో 40,414 ఫారెస్ట్ అఫెన్సెస్‌కు కనుగొనడం జరిగింది. అంటే ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నామో దానికి యిదే తార్కాణం. వాటివల్ల 365.31 లక్షలు యింతవరకూ వసూలు చేశాము. 411 వెహికల్స్ ఉన్నాయి. దొంగ కలప రవాణా చేసే వాహనాలకు పట్టుకోవడం జరిగింది. సమర్థవంతంగా పని చేయడానికి ఆఫీసర్లకు శిక్షణ యివ్వడం జరుగుతోంది. ఆ విషయంలో ఖమ్మంజిల్లా ఎల్లందులో ఆంధ్రప్రదేశ్ అటవీ వైజ్ఞానిక పాఠశాలలో ఫారెస్టు ఆఫీసర్స్‌కు సర్వీసులో వున్నవారికి, ఫారెస్టు గార్డులకూ ఒక సంవత్సరమూ, 6 నెలలు చొప్పున వరసగా శిక్షణ యిస్తున్నారు. 90 ఫారెస్టర్స్‌కు ఒక బ్యాచ్‌క్రింద విడుదల అవుతారు. 120 మంది గార్డులు సంవత్సరానికి రెండు బ్యాచ్‌లు విడుదల అవుతారు. ఇక ఈ శాఖద్వారా బీడీ ఆకుల సేకరణ, కలప, వంట చెరకు, వెదురు, సేకరింపబడతాయి. ఇవన్నీ కూడా ప్రజా సంక్షేమార్థం, ఉపయోగార్థం సేకరించబడుతున్నాయి. ఈ బీడీ ఆకుల సేకరణ స్కీము 50 నుంచి 60 రోజుల వరకూ ఉంటుంది. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఇది తెలంగాణాలో ఒక వరప్రదం. ఈ 50, నుంచి 60 రోజుల వరకూ సేకరణ అన్నది ముఖ్యంగా కొండజాతివారి, గిరిజనులకు, అగ్రికల్చరిస్టులకు స్లాక్ సీజనులో చాలా ఉపయోగపడుతుంది. 55 కోట్ల రూపాయలు వస్తే, 40 కోట్ల రూపాయలు కార్పొరేషన్స్ ద్వారా తిరిగి వారికి యివ్వబడడం జరుగుతోంది. ఇది పెద్ద ఎత్తున మేము పే చేస్తున్న

4.30 సా. స్కీము. దీనికున్న ప్రాధాన్యత గూర్చి చెప్పనవసరం లేదు. అలాగే కలప, వంటచెరకు, వెదురు శాఖాపరంగా సేకరిస్తున్నారు. ముఖ్యంగా వెదురు విషయంలోఈ 23 లక్షల పని దినాలను వాటిద్వారా వచ్చే ఆదాయం పేదవారికి అందించడం జరుగుతోంది. యింతవరకూ 1993 డిసెంబరులో ౩౦ లక్షల వెదురుకర్రలు ఇచ్చాం. ఇది 50 శాతం సబ్సిడీతో నడుపబడుతున్నది. దీనిలో ఇచ్చిన సుమారు 3 కోట్ల రూపాయలు సబ్సిడీ ఎవరికీ కనపడదు ప్రభుత్వమునకు రావలసిన లాభాన్ని వదలుకుని పేదలకు యిస్తున్నాము. వాళ్ళు వెదురు కొని బట్టలు, తట్టలు అమ్ముకొని తమ జీవనయాత్ర సాగిస్తూ, సంపాదించుకుంటున్నారు. కాబట్టి యిది శాఖాపరంగా వారికి సంక్షేమ కార్యక్రమమే. అలాగే ఫైర్ వుడ్ ఫ్యూయల్ దేవస్థానాలకు హాస్టల్‌వారికి దీనిద్వారా అందజేస్తున్నారు. అలాగే వెదురు బొందులు టొబాకో రైతులకోసం అందజేస్తున్నాం. అది కూడా తక్కువ ధరకు యివ్వడం జరుగుతోంది. సంఘం ధరల సూచికను బట్టి ధరలను నిర్ణయం చేస్తుంది. ఈ సంవత్సరం విజయభాస్కరరెడ్డిగారు చాలా పెద్ద మనసుతో ఈ వెదురు విషయంలో యిచ్చిన ప్రైస్ దీనికి కూడా క్లబ్‌చేయకుండా తక్కువగా యివ్వడం జరిగింది. 50శాతం సబ్సిడీ లభించింది. అలాగే ఎ.పి.ఎఫ్.డి.సి. ఉపాధి కల్పన స్కీమ్స్‌కు మేము అందజేస్తున్నాము. 10 వేల ఎకరాలతో కాఫీ తోటలు పెంచడం జరుగుతోంది. ఇది అతి పెద్ద ప్లాంటేషన్ స్కీమ్. మొత్తం ఇండియాలోని ఆంధ్రప్రదేశ్‌లో ఈ పెంపకం ఎక్కువగా జరుగుతోంది. అలాగే 45వేల ఎకరాలతో జీడిమామిడి తోటలు, 10 వేల ఎకరాలలో కలప, నీలగిరి తోటలు, 25వేల ఎకరాలలోనూ విస్తరింపబడి వుంది. ఈ కాఫీతోటల వల్ల సుమారు సంవత్సరానికి 2.17 లక్షల లాభం కలుగుతుంది. ముఖ్యంగా అక్కడ ఉన్న గిరిజనులకు తదితరులకూ ఉపాధి కల్పించబడుతుంది. కనుక వీటివల్ల చాలా లాభాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు విషయంలో డామ్స్ సిల్టింగ్ బాగా తగ్గుతుంది. మనకు కావలసిన 400 మెట్రిక్ టన్నుల నుంచి 700 మెట్రిక్ టన్నుల కాఫీగింజల ఉత్పత్తి జరుగుతూ ఉంది. 75 లక్షల రూపాయల నుంచి 250 లక్షల రూపాయల వరకు సంవత్సర ఆదాయం లభిస్తున్నది. నీలగిరి వెదురు విషయంలో 5 లక్షల పని దినాలు కల్పించడం జరుగుతోంది. జీడిమామిడి తోటల విషయంలో రెండుసార్లు చక్కని నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి అవార్డులు, ఒకసారి ట్రైం ఎక్సెలెన్స్ అవార్డు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్, న్యూ ఢిల్లీ వారు ఇవ్వడం జరిగింది. రెండుసార్లు చక్కని ప్రశంసాపత్రాలు మనకు లభించాయి. సాయిల్ విషయంలో, విండ్ బ్రేకింగ్ కోసం అన్నిటినీ డెవలప్ చేశాము. 2.57 లక్షల పని దినాల ప్రయోజనాలను కల్పించడం జరిగింది. జీడిమామిడి తోటల వల్ల ఎ.పి.ఎఫ్.డి.సి. మూడో వంతు భూభాగం ఆంధ్రప్రదేశ్‌లో ఫారెస్టు క్రింద కవర్ చేసి పెంచాలని ఆలోచన పెట్టుకుని పని చేస్తోందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను. ప్రకృతి, వన్యప్రాణి సంరక్షణలో మన దేశానికి తలమానికం. India is the group leader for Tiger Farm. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్స్‌కోసం అభయారణ్యంగా డిక్లేర్ చెయ్యడం జరిగింది. 3568.00 స్క్వేర్ కిలోమీటర్ల ఏరియాలో ఈ శాంక్చ్యురీ స్ప్రెడ్ అయింది. బహుశా మన దేశంలోనే ఎక్కడా ఇంత పెద్దది లేదు. అట్లాగే ప్రపంచంలో కూడా ఇదేనని చెప్పడానికి ఎంతో సంతోషపడుతున్నాను. ఈనాడు కొన్ని ప్రయత్నాలను మేము చేస్తున్నాము. ఈ రోజున అటవీ ప్రాముఖ్యతను, చెట్ల ప్రాముఖ్యతను గుర్తించి 1 శాతం ఫండ్స్‌ను ఇతర డిపార్ట్‌మెంట్స్ నుంచి అడిగే ప్రయత్నం చేస్తున్నాము. ఇరిగేషన్, ఆర్.అండ్.బి. ఎడ్యుకేషన్

మెడికల్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖలను అడిగే ప్రయత్నం చేస్తున్నాము. వారి ఖాళీ స్థలాలు, ట్యాంక్‌ఫోర్స్, కెనాల్ బండ్స్ మీద ప్లాంటేషన్ చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నాము. టేకు కలప లభ్యంకాక అడవి ప్రాంతాలను నాశనం చేస్తున్నారు. ప్రదేశాల నుంచి కూడా, ప్రత్యేకంగా టేకును దిగుమతి చేసుకునే అభిప్రాయం ఉంది. జూబ్లీ ఫారెస్టు బ్లాక్ - ఇంతకు ముందు చిరాన్‌ప్యాలెస్ అనేవారు. దానిని ఈ రోజే ముఖ్యమంత్రిగారు నేషనల్ పార్క్‌గా డిక్లేర్ చేశారు. ఇది మన దేశంలోని రెండవ అతి పెద్ద నేషనల్ పార్క్. మొదటిది భోపాల్‌లో ఉంది. This is a big plant in such a big city, that too an expanding city like Hyderabad. ఇది చాలా గర్వకారణం. ప్రసిద్ధి చెందినవి కొన్ని మా డిపార్ట్‌మెంట్‌లో కూడా ఉన్నాయి. హిమం మర్రిమాను ఉంది. అనంతపూర్‌లో ఉంది. మహా మర్రివృక్షం. దీని విషయంలో ఈ శాఖ శ్రద్ధ వహిస్తున్నది. 80 సంవత్సరాల తరువాత మన రాష్ట్రంలో లంక మల్లేశ్వరం. కడప జిల్లాలో...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకోమంటారు కదా?

డా. పి. జగన్మోహన్‌రావు:- అవును, సభ్యులకు తెలిసి కూడా ఈ విధంగా ఇచ్చారు. అశోకగజపతిరాజుగారు చాలా విషయాలు ప్రస్తావించారు. వారికి లిఖిత పూర్వకంగా సమాధానం పంపుతాను. మీరు సమయం ఇవ్వడం లేదు. లేకపోతే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- చిరాన్‌పేలస్‌ను నేషనల్ పార్క్‌గా చేసినట్లు ఉంది. We have heard a national park. Just now the Minister informed this House that he was happy to say that Chiram Palace has been declared as a national park. This is the smallest national park in the whole world, Sir.

Dr. P. Jaganmohan Rao:- It is a unique park.

Sri P. Ashoka Gajapathi Raju:- In any national park of any country there is wild life. We are wondering if the Minister can kindly enlighten us what the wild life of this particular park is......

డా. పి. జగన్మోహన్‌రావు:- గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. గిండీ పార్క్ నేషనల్ పార్క్ మద్రాసులో ఉంది. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాలని వారికి చెబుతున్నాను. చాలా విషయాలను అవకాశముంటే చెప్పాలని అనుకున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేషనల్ పార్క్ అన్నారు. కొన్ని రోజుల తరువాత డబ్బు లేక నేచురల్ పార్క్ క్రింద పోతుంది. జరిగేది అదే. రాజుగారు అర్థం చేసుకోవడం లేదు.

డా. పి. జగన్మోహనరావు:- కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని ఈ డిమాండ్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

4.40 సా. పశుసంవర్ధకశాఖామంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు చిన్నారెడ్డిగారు కనకసుందరరావుగారు, రాఘవరెడ్డిగారు, సుబ్బారాయుడుగారు ఓంకార్‌గారు ఇంకా ఇతరులు మాట్లాడారు. వారిని అభినందిస్తూ, ధన్యవాదాలు తెలుపు తున్నాను వారు చాలా విలువైన సలహాలిచ్చారు. వాటన్నిటిని రాబోయే రోజులలో తప్పకుండా పరిశీలించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి, పునరుద్ధరించ డానికి సకల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నాలుగు సంవత్సరాలలో నూతనంగా 234 వెటర్నరీ హాస్పటల్స్ పెట్టాము. ఈ సంవత్సరం మరొక 200 హాస్పటల్స్‌ను ఓపెన్ చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. రు. 1 కోటి 25 లక్షలతో డీవార్మింగ్ చెయ్యడం ద్వారా గత సంవత్సరం అదనంగా రు. 8 కోట్ల 44 లక్షల విలువ గల ప్రొడక్షన్‌ను తేవడం జరిగింది. మెడిసిన్‌కు చాలా తక్కువగా డబ్బు ఉందన్నారు. అదనంగా ఈ సంవత్సరం రు. 6 కోట్లు ఈ మందుల కోసం పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ రోజుగల వేకన్సీలను ఫిలప్ చెయ్యడానికి గాను వెటర్నరీ ఇన్స్టిట్యూషన్స్‌ని స్ట్రెంగ్తెన్ చెయ్యడం కోసం 188 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ 560 మంది అటెండర్స్ పోస్టులు క్రియేట్ చెయ్యడం జరిగింది. రోజు రోజుకు దిగజారుతున్న షీప్స్ సంఖ్య, ఆ వృత్తిమీద ఆధారపడిన వారిని ఆదుకోవడానికి ఫెడరేషన్ చేసుకుని, సహకార సంఘాలు వస్తున్నాయి. జిల్లాలలో యూనియన్స్ తయారవు తున్నాయి. ఈ సంవత్సరం 10 లక్షల రూపాయలు టోకెన్ గ్రాంటుగా బడ్జెటులో పెట్టాము. ఫాడర్‌కు చాలా ఇబ్బందిగా ఉంది. దానికి రివాల్వింగ్ ఫండ్ ప్రతి జిల్లాకు రు. లక్ష కేటాయించాము. ఇప్పుడున్న హాస్పటల్స్‌లో డాక్టర్స్ లేరు. ఉన్నవారు సరిగ్గా అటెండ్ కావడం లేదు. ఇబ్బందులున్నాయి. ఈ రాష్ట్రంలో ఉండే 4600 హాస్పటల్స్‌కు అడ్వయిజరీ కమిటీలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేశాము. అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా ఉండడానికి చాలా అధికారాలిచ్చి, డీ సెంట్రలైజ్ చెయ్యడం జరిగింది. ఎన్.సి. డి.సి. ద్వారా ఈనాడు రాష్ట్రంలో గొర్రెల సంఖ్య పెంచడానికి ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాము. ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేశారు. వెటర్నరీ యూనివర్సిటీ గురించి చెప్పారు. దాని విషయం తీవ్రంగా ఆలోచిస్తున్నాము. పారుడు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంకోసం రాబోయే నాలుగు సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని తీసుకోడానికి ఈ సంవత్సరం నుంచే రు.20 కోట్లతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. వారం, పది రోజులలో ప్రాజెక్టు లాంచ్ చెయ్యబోతున్నాము. డాక్టర్లు కానీ కాంపౌండర్స్ కానీ బాగా పని చెయ్యడానికి ఇన్సెన్టివ్ అవార్డ్సు నిచ్చేందుకు నిర్ణయించాము. ఇంకా ఈ అడ్మినిస్ట్రేషన్ బాగా ఎఫెక్టివ్‌గా ఉండడానికి అసిస్టెంట్ డైరెక్టర్లకు 25 వాహనాలు కూడా ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే వెటర్నరీ డాక్టర్లు ఎం.డి.ఓ.లుగా ఉన్నారో అక్కడ వారికి ఎం.డి.ఓ. బాధ్యతలనుంచి తప్పించడానికి కలెక్టర్లకు ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఇక వారు ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ గురించి ప్రస్తావించారు. ఇదివరకు 16 లక్షలు ఉంటే ఈ సంవత్సరం 25 లక్షలు ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ చేయడానికి కూడా చర్య

